WWW.ninadam.co.in
# నినాదం
తెలుగు దినపత్రిక
సోమవారం, జూన్ 23, 2025
సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 278 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

## ఆపరేషన్ మిడ్‌నైట్ హమ్మర్

### 125 యుద్ధవిమానాలతో మెరుపుదాడి చేశాం

**ఆపరేషన్ వివరాలను జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టేట్ జనరల్ చైర్మన్ డాన్ క్రైన్**




**అమెరికా:** పశ్చిమాసియాలోని ఇరాన్‌ను హెచ్చరిస్తూ వచ్చిన అమెరికా యుద్ధరంగంలోకి దిగిన విషయం తెలిసిందే. ఇజ్రాయేల్‌కు మద్దతుగా నిలుస్తూ.. ఇరాన్‌పై శనివారం అమెరికా సైన్యం బాంబుల వర్షం కురిపించింది. 'ఆపరేషన్ మిడ్‌నైట్ హమ్మర్' కోడ్ పేరుతో జరిగిన ఈ దాడులతో ఇరాన్ ఉలిక్కిపడింది. ఈ కోడ్ ఆపరేషన్ వివరాలను జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టేట్ 2లో..

## అమెరికా మొదలు పెట్టింది..
# మేం ముగింపు ఇస్తాం

ఇప్పటి వరకు జరిగిన కార్యకలాపాలు కేవలం హెచ్చరిక మాత్రమే:ఇరాన్



ఇరాన్ లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్ అణు కేంద్రాలపై భారీ దాడులకు పాల్పడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. ఈ దాడులకు ప్రతీకారంగా ఇరాన్ పశ్చిమాసియాలోని అమెరికా పౌరులు, సైనిక సిబ్బందిని లక్ష్యంగా చేసుకుంటున్నది. ఈ విషయాన్ని ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. ఈ దాడులను అమెరికా అధ్యక్షుడు ప్రారంభించారని, తాము అంతం చేస్తామని ఇరాన్ హెచ్చరించింది.

వివరాలు 2లో..

## క్షిపణులతో విరుచుకుపడ్డ ఇరాన్

**ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పోరు ఉధృతంగా సాగుతోంది. రెండు దేశాల నడుమ దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.**



వివరాలు 2లో..

## మీ నిర్ణయం సాహసోపేతమైనది

- మొదట బలప్రయోగం జరిగితే.. ఆ తర్వాత శాంతి అదే ఉద్భవిస్తుంది
- ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

అమెరికా తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం చరిత్రను మారుస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన పాలనను, దాని వద్ద ఉన్న ఆయుధాలను అంతం చేసేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరించిన తీరు చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. ఇరాన్‌లోని మూడు అణు స్థావరాలపై అమెరికా దాడి చేసిన నేపథ్యంలో నెతన్యాహ్యు స్పందించారు.




## నాన్ టాక్స్ రెవెన్యూపై
# దృష్టి సారించండి

- సచివాలయంలో ఇన్ ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ సమావేశంలో చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**హైదరాబాద్, (నినాదం):** నాన్ టాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు సీరియస్ గా దృష్టి సారించాలని ఇన్ ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. నాన్ టాక్స్ రెవెన్యూ తో పాటుగా కేంద్ర నిధులను కూడా సాధించుకోవలని చెప్పారు. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా 33,600 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని ఆయన చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు ఇస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా, మరికొన్ని శాఖలకు అతి తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్ ని అన్ని శాఖల, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచాలి. డిపార్ట్మెంట్ల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటిని ఒకే స్థాయిలోకి తీసుకురావాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. బడ్జెట్ కృటాయింపులను అన్ని శాఖలు, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచబడాలి. అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పెండింగ్ లో ఉన్న మేజర్ ప్రాజెక్టులను ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాల ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రం అవసరాలను, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులను ఖర్చు చేయాలి. డిపార్ట్స్ ఖర్చులను కూడా రేషనలైజేషన్ వివరాలు 2లో..



## కాళేశ్వరంపై మోదీ చెప్పిందే
# బీజేపీ విధానం

- కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని ప్రధానే మాట్లాడారు
- కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి సర్కారే రక్షణ కవచం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లు నాణేనికి బొమ్మా బొరుసు లాంటివి
- సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలేమైనయ్?
- కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్
- కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీజేపీపై విష ప్రచారం జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కాళేశ్వరం విషయంలో మా స్టాండ్ వెరీ క్లియర్. ప్రధానమంత్రి మోదీ చెప్పిన మాటలే బీజేపీ విధానం. 12 ఏళ్లు ప్రధానిగా నీతివంతమైన పాలన అందిస్తున్న మోదీగారే కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని చెప్పారు. అదే మా బీజేపీ స్టాండ్. ఆ ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్. ఇందులో మరోదానికి తావులేదు''అని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని, దీనిపై సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.2 లక్ష కోట్ల అంచనాలు పెంచిన కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందన్నారు. కాళేశ్వరంతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కాళేశ్వరంపై బీజేపీ స్టాండ్ మారిందని, బీఆర్ఎస్ తో కుమ్మక్కైందని కొంత మంది విష ప్రచారం చేస్తున్నారు. వివరాలు 12లో

పంచాయతీ కార్యదర్శులను
## క్రమబద్ధీకరించండి
మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ



2

***హైదరాబాద్, (నినాదం): గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యల గురించి మంత్రి సీతక్కకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా***

## ఇన్‌ఫార్మర్ నెపంతో...
- ఇద్దరిని హతమార్చిన మావోలు
- సరిహద్దు గ్రామాల్లో భయాందోళన



2

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- **ఆదాయాన్ని అందించే పంటలను సాగు చేయాలి**
- **అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం**
- **ఐటీపరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**కరీంనగర్, (నినాదం):** కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకుంటా మని, క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేయాలని సంబంధిత అధికారులను ఐటీపరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్లతో కలిసి కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూరాబోయే మూడున్నరేళ్లలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఈ విషయంలో రాజకీయాలకు తావు లేదని, పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇళ్లను కేటాయిస్తామన్నారు. అక్రమాలకు తావు లేకుండా ఇందిరమ్మ కమిటీల ద్వారా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని, మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వరి మాత్రమే కాకుండా ఆదాయాన్ని అందించే ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తోందని,అందుకు అనుగుణంగానే కలెక్టర్లు క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య వివరాలు 12లో

## సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు
కేసు రిజిస్టర్ కావడంతో పోలీసుల చర్యలపై సర్వత్రా ఉత్కంఠ



2

నక్సల్స్‌ను వర్షాకాలంలోనూ
## నిద్రపోనీయం

- చర్చలు అవసరం లేదు... ఆయుధాలు వదిలి జనజీవన ప్రవంతిలోకి రండి
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హెచ్చరిక



2

**రాయపూర్, (నినాదం):**
వర్షాకాలం సీజన్‌లోనూ నక్సల్స్‌ను విశ్రాంతి తీసుకోనీయమని, నక్సల్స్ ఏరివేత ఆపరేషన్ ఆ సీజన్‌లోనూ కొనసాగుతుందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హెచ్చరించారు. నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు అమిత్‌షా ఆదివారంనాడు శంకుస్థాపన చేశారు. గత ఏడాది జనవరి నుంచి రాష్ట్రంలోని వేర్వేరు



## రాబోయే మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు
# కట్టించి తీరుతాం

రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**భూభారతి కింద వచ్చిన న్యాయమైన దరఖాస్తులన్నింటిని పరిష్కరించి రైతులకు స్వాతంత్రం కల్పిస్తాం**

**నల్లగొండ ప్రతినిధి జూన్22(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతన నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూభారతి అమలులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా వివరాలు 2లో

## ఫోన్లు ట్యాప్ చేసిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది

- ***ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన వారు జైలుకు వెళ్లడం ఖాయం***
- ***స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఇంకా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు***
- ***పిసీసీ చీఫ్ మహేష్ కుమార్***

వివరాలు 2లో



## పట్టభద్రులు జీవితంలోనూ రాణించాలి



***సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ***

**కృష్ణాజిల్లా(గుడివాడ), (నినాదం):** కళాశాలలో జరిగే పరీక్షల్లో ఉత్తీర్ణులైన పట్టభద్రులు జీవితంలో ఎదురయ్యే పరీక్షల్లో కూడా ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ సూచించారు. ఆదివారం గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల 24వ గ్రాడ్యుయేషన్ డేలో ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు ఆయనకు గౌరవంగా స్వాగతం పలికారు. విద్యార్థులకు గ్రాడ్యుయేట్ 2లో



## ఇదేం రాజకీయం ?

**ఇదెక్కడి రాక్షస ఆనందం? - ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**అమరావతి (నినాదం):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి సమీపంలోని రెంటపాళ్ల పర్యటన వెళ్లే క్రమంలో ఆయన కారు కింద వృద్ధుడు సింగయ్య పడిన దృశ్యాల తాలుకు వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం అమరావతిలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్ల సమావేశంలో స్పందించారు. వైఎస్ జగన్ రెడ్డి వాహనం కింద పడి సింగయ్య నలిగిపోయిన దృశ్యాలు భయానకంగా ఉన్నాయన్నారు. ఈ ఘటన ఒళ్లు గగుర్పొడిచేలా ఉందని తెలిపారు. వివరాలు 2లో

### పంచాయతీ కార్యదర్శులను

# క్రమబద్ధీకరించండి

2019లో నాటి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించింది. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచా యతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి. నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయింది. పారిశుద్ధ్యం పడకేసింది. వీధి దీపాల నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయి. చివరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్టీఏ టాక్స్ కట్టలేక అధికారులకు తాళాలు అప్పగిస్తున్న దుస్థితి వచ్చింది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినప్పటికీ, పంచాయతీ అధికారులు అప్పులు తెచ్చి మరీ నిర్వహణ కొనసాగించే ప్రయత్నం చేసారు. ఒకవైపు రోజురోజుకీ అప్పులు పెరగటం, మరోవైపు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం వల్ల పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం మరింత పెరిగింది. దీంతో వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తే నిధులు విడుదల మరింత కష్టతరం అవుతుందని బాధపడుతున్నారు. ఇదే విధంగా మాజీ సర్పంచులు సైతం చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఆందోళన చెందుతున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

# ఇన్‌ఫార్మర్ నెపంతో...

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆపరేషన్ కగార్ పేరుతో వరస ఎన్‌కౌంటర్‌లలో మావోయిస్టు అగ్రనేతలు హతం అవుతున్న క్రమంలో మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పూనుకుంటున్నారు. ఇటీవల జరిగిన వరుస ఎన్‌కౌంటర్‌లలో ఇన్‌ఫార్మర్‌లు ఇచ్చిన సమాచారంతోనే మావోయిస్టు పార్టీ అగ్రనేతలు మృతి చెందినట్లు ఆ పార్టీ అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బీజాపూర్ జిల్లాలో ఇద్దరిని ఇన్‌ఫార్మర్‌లు అనే నెపంతో మావోయిస్టులు హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లా పామేడు పోలీసుస్టేషన్ పరిధిలోని యాంపురం, సంద్రం బోరు గ్రామాల్లో శనివారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుకుంది. ఇన్‌ఫార్మర్ పేరుతో హతమార్చిన వారిలో ఒకరు మాజీ మావోయిస్టు ఉన్నట్లు తెలిసింది. గతంలో సైతం ములుగు జిల్లా సరిహద్దుల్లో ఇద్దరిని హతమార్చారు. దీంతో సరిహద్దు గ్రామాల్లో భయం మొదలైంది. అటవీ గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

# ఆపరేషన్ మిడ్‌నైట్ హమ్మర్

జనరల్ చైర్మన్ డాన్ కైన్ ఆదివారం శ్వేత సౌధంలో వెల్లడించారు. ఇరాన్‌పై 125 యుద్ధ విమానాలతో 25 నిమిషాల్లో మెరుపుదాడి చేశామని ఆయన చెప్పారు. ఈ ఆపరేషన్ ఇరాన్‌లోని అణు కేంద్రాలే లక్ష్యంగా సాగినట్టు కైన్ తెలిపారు. 'శుక్రవారం అర్ధ రాత్రి నుంచి శనివారం ఉదయం వరకూ ఇరాన్‌పై దాడులు చేశాం. 125 యుద్ధ విమానాలతో 25 నిమిషాల పాటు మెరుపు దాడి కొనసాగించాం. అణు స్థావరాలైన ఫోర్డో, నతంజులపై 13 వేల కిలోలకు పైగా భారీగా పేలుడు పదార్థాలతో విరుచుకుపడ్డాం. ఇసాఫహన్ అణు కేంద్రంపై తొమహక్ క్షిపణులను ప్రయోగించాం. వీటిలో ఏడు బీ-2 స్పిరిట్ బాంబర్స్‌ది కీలక పాత్ర. ఇరాన్‌లోని బంకర్లను ధ్వంసం చేయడం కోసం 14 బంకర్ బస్టర్ బాంబ్స్ ఉపయోగించాం. యుద్ధ వ్యూహంలో భాగంగా ఇరాన్ సైన్యం దృష్టి మరల్చడం కోసం కొన్ని విమానాలను పశ్చిమ ప్రాంతం, పసిఫిక్ మహాసముద్రం మీదుగా నడిపాం' అని కైన్ వివరించారు. అమెరికా ఎంట్రీతో ఇజ్రాయేల్ బలం పెరిగినా.. ఇరాన్ మాత్రం తగ్గేదేలే అంటోంది. అమెరికా మొదలు పెట్టింది..మేముముగిస్తాంఅంటూ ఆ దేశ నాయకులు అంటున్నారు.

# పట్టభద్రులు జీవితంలోనూ రాణించాలి

పట్టాలను ఎన్వీ రమణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అనేక సమస్యల మధ్య జీవితంలోకి ప్రవేశిస్తున్న పట్టభద్రుడు ఈ వ్యత్యాసాలను గుర్తించాలని ఎన్వీ రమణ అన్నారు. చదువుకోవడం ద్వారా మాత్రమే జ్ఞానం రాదని.. సామాజిక స్పృహ ఉంటేనే పరిపూర్ణులు అవుతారని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్న పుట్టిన ప్రాంతాన్ని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరువకూడదని సూచించారు. భారత్‌లో రెండు దేశాలు ఉన్నాయని.. ఒకటి సుసంపన్నమైన పట్టణాలు.. రెండోది సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నా గ్రామాలని వెల్లడించారు. ఈ రెండింటి మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉందని చెప్పారు. నేడు ప్రపంచం యుద్ధంతో వణికి పోతుందని...ప్రతి ఒక్కరూ శాంతిని మాత్రమే కోరుకోవాలని ఎన్వీ రమణ పేర్కొన్నారు.

# నక్సల్స్‌ను వర్షాకాలంలోనూ నిద్రపోనీయం

ఎన్‌కౌంటర్లలో 400 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయని అమిత్‌షా ఈ సందర్భంగా చెప్పారు. ప్రతిసారి రుతుపవనాల సీజన్‌లో సహజంగా నక్సల్స్ రెస్ట్ తీసుకుంటూ ఉంటారని, కానీ ఈసారి ఆ సీజన్‌లోనూ వారిని నిద్ర పోనీయమని, 31/3 (2026 నాటికి నక్సల్స్ నిర్మూలన) లక్ష్యం సాధించే దిశగా మరింత ముందుకు దూసుకు వెళ్తామని చెప్పారు. నక్సల్స్ లొంగిపోవాలని, లొంగుబాటు పాలసీని అందిపుచ్చుకుని ప్రయోజనాలు పొందాలని పిలుపునిచ్చారు.

**చర్చలు అవసరం లేదు ....**

'చర్యల అవసరం లేదు. కేవలం ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవడమే. ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని వారిని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్రం ప్రకటించిన హామీలన్నీ ఖచ్చితంగా అమలయ్యేలా చూస్తాం. అంతకంటే ఎక్కువగా కూడా వారికి సాయం చేసేందుకు ప్రయత్నిస్తాం' అని అమిత్‌షా నక్సల్‌కు సూచించారు.

### నాన్ టాక్స్ రెవెన్యూపై

# దృష్టి సారించండి

చేసుకుని ప్రయారిటీల అధారంగా ముందుకు వెళ్లాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాకలు, డిపార్ట్ మెంట్లపై సీరియస్ గా దృష్టి సారించాలి. అవసరాల మేరకు ఖర్చును చేయాలని సూచించాను. స్టేట్ రియలిస్టిక్ గా, లాజికల్ గా ఖర్చులను చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రెవెన్యూను పెంచడం, నాన్ టాక్స్ రెవెన్యూపై అధికారులంతా సీరియస్ గా దృష్టి సారించాలన్నారు. పబ్లిక్ ఇంట్రస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజా ప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పని చేయాలని అన్నారు. రేషనలైజేషన్ మేరకు పనులను పూర్తి చేయాలి. స్పిల్ ఓవర్ వర్క్స్ కూడా ప్యారిటీల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే.. రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందకు వెళుతుం దని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్ని శాఖల ఉన్న

### రాబోయే మూడున్నరేళ్లలో రాష్ట్రంలో


# 20 లక్షల ఇండ్లు కట్టించి తీరుతాం

నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 8 లక్షల, 60,000 దరఖాస్తులు వచ్చాయని, ఆగస్టు 15 నాటికి వీటిలో న్యాయమైన వాటిని పరిష్కరించి రైతులకు స్వతంత్రాన్ని కల్పించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. 400-600 చదరపు అడుగులో ఇల్లు నిర్మించుకోవాలి.గతంలో చేపట్టి మొండిగోడలు దర్శనమిస్తున్న ఇళ్లకు పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. భూభారతి చట్టం భూములున్న ఆసాములకు చుట్టమయింది. భూభారతిపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల అరవై వేల దరఖాస్తులు వచ్చాయి.రాబోయే వారం రోజుల్లో వీటన్నిటిని కంప్యూటరైజ్ చేసి న్యాయమైన సమస్యలన్నింటిని ఆగస్టు 15లోగా పరిష్కరిస్తాము. భూభారతి ద్వారా పూర్తి ప్రక్షాళన చేసి రైతులకు న్యాయం చేస్తాం. నకిరేకల్ శాసనసభ్యులు కోరిన విధంగా వారం రోజుల్లో రామన్న పెట్ , నకిరేకల్ తహసిల్దార్ కార్యాలయాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తాం. రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో భూభారతి తెచ్చిన ఘనత ప్రభుత్వానిదిఅధికార యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలిప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉండాలి.

భువనగిరి పార్లమెం ట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూగత 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కట్టలేదఅను నిత్యం తమ ప్రభుత్వం ప్రజల్లో ఉంటూ ప్రజా పాలనకు అర్థం చెబుతున్నది జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ పిలుపునిచ్చిన గరీబీ హఠావో కు రాష్ట్ర ప్రభుత్వం కృషి చే స్తున్నది. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,మందుల సామేలు, శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు..కార్యక్రమంలోయాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, మండలాల అధికారులు,ప్రజాప్రతి నిధులు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఫోన్లు ట్యాప్ చేసిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ లో భాగం పంచుకున్న ప్రతి ఒక్కరు జైలుకు వెళ్లడం ఖాయమని పిసీసీ చీఫ్ మహేష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పిసీసీ చీఫ్ స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఇంకా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యనించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో కోట్లు నీళ్ళల్లో పోశారని, దాంతో పాటు నాసిరకం పనులు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనల విషయంలో కీలకమైన బనక చర్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. నాయ కులు, పారిశ్రామిక వేత్తలు, జడ్జీలు, సినీ తారలు, బడా నాయకుల ఫోన్లు 650 ట్యాప్ చేసిన నీచమై న చరిత్ర బీ ఆర్ ఎస్ పార్టీది అన్నారు. ప్రభుత్వాన్ని సిట్ ను ట్యాప్ అయిన 650 మంది వాళ్ళ పేర్లు బహిర్గతం చేయాలి అని కోరారు. ట్యాప్ అయిన వాళ్ళు



అంతా స్వచ్ఛందంగా విచారణకు హాజరు కావాలి అని అన్నారు. కేసీఆర్ కేటీఆర్ ప్రమేయం తోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు భావిస్తున్నాం అన్నారు. దేశ చరిత్ర లోనే అతి పెద్ద నేరం ఫోన్ ట్యాపింగ్ అని అందులో భాగం పంచుకున్న ప్రతీ ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని పిసీసీ చీఫ్ బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ జ్యోస్యం చెప్పారు.

**సిట్ విచారణపై నమ్మకం లేదన్న బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి**

**- ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ ఆలీ**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణ పై నమ్మకం లేదన్న బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ ఆలీ డిమాండ్ చేశారు. సిట్ విచారణ పై నమ్మకం లేదన్న బండి సంజయ్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఇలాంటి వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు. సిట్ పై అభ్యంతరాలు ఉంటే ముందుగా సహకరించాలి అని కోరారు.

# ధాన్యం టెండర్ల స్కాంపై మౌనం ఎందుకు..?

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ : ధాన్యం టెండర్లలో 1100 కోట్ల కుంభకోణం జరిగిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీలో కేటీఆర్, హరీష్ రావు మాట్లాడిన ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కోర్టులో బీఆర్ఎస్ ఈ వ్యవహారంపై పిటిషన్ దాఖలు చేసిందని తెలిపారు. అయితే విచారణ సందర్భంగా ప్రభుత్వం కౌంటర్ దాఖలు 16 సార్లు వాయిదా కోరడంలో అంతర్యం ఏంటని నిలదీశారు. అన్ని ఆధారాలతోవిజిలెన్స్ కమిషన్‌కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ధాన్యం టెండర్లలో కేవలం నలుగురు బిడ్డలు మాత్రమే పాల్గొన్నారు. మద్దతు ధరకు మించి మిల్లర్ల వద్ద రూ. 2230లకు క్వింటాల్ చొప్పున 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. ఇందులో 1100 కోట్ల కుంభకోణానికి తెరలేపారని చెప్పారు. దీనిపై 270 మంది బ్యాంకు ఖాతాలు సేకరించి నగదు బదిలీ అయినట్టు ఆధారాలతో బీఆర్ఎస్ బట్టబయలు చేసిందన్నారు. ఈ స్కామ్ లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హస్తం ఉన్నదని ఆరోపించారు. అక్రమాల ద్వారా సమకూరిన 1100 కోట్లలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు 10 కోట్ల చొప్పున అందజేశారని, ఇందులో కొంత మొత్తాన్ని ఢిల్లీకి మూటలు పంపారని విమర్శించారు.. మిగిలిన మొత్తాన్ని సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ పంచుకున్నారని ధ్వజమెత్తారు. ఈ



కుంభకోణంపై బీజేపీ మంత్రులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. వారికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ, ఈడి విచారణ కోరాలని డిమాండ్ చేశారు. లేదంటే రెండు పార్టీలు ఒకటే అనే విషయం ఒప్పుకోవాలన్నారు. ధాన్యం కుంభకో

# వైఎస్సార్ కృష్ణాని దోచుకెళ్లాడు..

## చంద్రబాబు గోదావరిని దోచుకుంటున్నాడు : ఎమ్మెల్యే

సూర్యాపేట : బనకచర్ల ప్రాజెక్టుకు వత్తాసు పలికిన రేవంత్ రెడ్డి, బండి సంజయ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు రూపంలో మరోసారి తెలంగాణ జలదోపిడికి గురవుతుంది. గతంలో రాజశేఖర్ రెడ్డి కృష్ణాని దోచుకపోతే.. నేడు చంద్రబాబు గోదావరిని దోచుకుంటున్నాడు. కాంగ్రెస్, తెలుగుదేశం రెండూ తెలంగాణకు ద్రోహం చేసిన పార్టీలే. ఆ రెండిటి కలయికలో పుట్టిన హైబ్రిడ్ కలుపు మొక్క రేవంత్ రెడ్డి. అటువంటి వ్యక్తి మనకు ముఖ్యమంత్రి ఉండడం మన దురదృష్టకరం అని మండిపడ్డారు. ఉన్న తెలంగాణను ఉడగొట్టి ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్ పార్టీ. ఆనాడు వందలాది మందిని బలిగోన్నది కూడా కాంగ్రెస్ పార్టీనే. కేసీఆర్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే క్రమంలో ఆనాడు అడ్డుపడ్డది చంద్రబాబు. తెలంగాణలో వలసలు, కరువు కాటకాలు, ఆకలి చావులకు కారణమైంది టిడిపి, కాంగ్రెస్ పార్టీలే. తెలంగాణ ప్రజలు మళ్లీ కరవు కోరలో పడేలా రేవంత్ పాలన కొనసాగుతోందని జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. నదులు ఎక్కడ ఉన్నాయో తెలియని రేవంత్.. ఇక్కడ దేనినైనా అమ్మడానికి వెనకాడట్లేదు. తన స్వార్థం కోసం ఎంతటి దుర్మార్గానికైనా దిగజారుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి. కృష్ణ ఎప్పుడో కృష్ణార్పణం.. ఆంధ్రార్పణం అయింది.. 350 టీఎంసీల ప్రాజెక్టును కట్టి రాజశేఖర్ రెడ్డి దుర్మార్గంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతుంటే ఆనాటి కాంగ్రెస్, టిడిపి నాయకులు నోరు మెదపలేదు. ఈనాడు గోదావరిని కూడా దోచుకుపోతుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి కూడా నోరు మెదపరిని దుస్థితి. మన నీళ్లు మనం వాడుకోవడానికి చంద్రబాబు అనుమతి అవసరమా..? రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడం కోసం తెలంగాణ మొత్తం దోచుకుపోయినా స్పందించడా..? ఈ దారుణాన్ని బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ సహించడు.. కేసీఆర్ మరో ఉద్యమం చేస్తే తప్ప తెలంగాణ జల దోపిడిని ఆపలేం అని జగదీశ్ రెడ్డి చెప్పారు. ఏడాదిన్నర పాలనలో ఒక్కరోజు కేసీఆర్ పెట్టిన సభతోనే కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైంది. తెలంగాణ హక్కుల్ని ఆంధ్రకు అమ్ముతుంటే కేసీఆర్ చూస్తూ కూర్చోడు. హక్కుల సాధనలో తెలంగాణ ప్రజల తిరుగుబాటును చరిత్ర ఏనాడో చూసింది. గొప్ప గొప్ప నియంతలే మట్టి కరిచారు. కుక్కమూతి పిందెలు తెలంగాణ చైతన్యం ముందట నిలబడలేవు. రేవంత్ బాసుల మెడలు వంచే కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు. మోడీ, చంద్రబాబు, రేవంత్‌ల కుట్రలను తిప్పి కొట్టి తెలంగాణ హక్కులను కాపాడటంలో బీఆర్ఎస్ ముందుంటది. కేసీఆర్ ఉండగా తెలంగాణ ప్రజలకు నష్టం కలగనివ్వడు.. ప్రజలందరినీ ఐక్యం చేసి రాష్ట్ర సాధన ఉద్యమాన్ని తలపించేలా మరో ఉద్యమం తప్పదు అని మాజీ మంత్రి హెచ్చరించారు. కృష్ణా, గోదావరి నదుల్లో మనకున్న వాటాను కేసీఆర్ తప్పకుండా కాపాడుతాడు.. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ మరో పోరాటానికి సిద్ధమైతది. అభివృద్ధిలో అన్ని ప్రతిపక్షాలను కలుపుకొని పోతే తప్ప పాలించడం మీ వల్లకాదు. ప్రాంతీయేతరుడు ద్రోహం చేస్తే ప్రాంతం అవతలికి ప్రారద్రోలదాం.. ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ఇక్కడనే పాతిపెడదామన్న కాళోజీ మాటలను తెలంగాణ నిజం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడడానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఉన్నారు. రేవంత్ నాటకాన్ని.. చంద్రబాబు ద్రోహాన్ని బయట పెట్టి తెలంగాణ హక్కుల్ని కాపాడుకుంటామని ఆయన స్పష్టం చేశారు. బండి సంజయ్, రేవంత్ రెడ్డి వీళ్లంతా తెలంగాణ ద్రోహులే.. వీళ్లలో ఏ ఒక్కడికి తెలంగాణ ప్రజల పట్ల, అభివృద్ధి పట్ల సోయి లేదు. ఈ దేశంలో జాతీయ పార్టీలు



ఎప్పుడూ తెలంగాణకు న్యాయం చేయలేదు. ఆ తర్వాత వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇంకా పెద్ద ద్రోహం చేసింది. తెలంగాణ హక్కుల్ని, అస్తిత్వాన్ని కాపాడింది కేవలం బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ మాత్రమే. బిజెపికి ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే మనకిచ్చిన రిటర్న్ గిఫ్టు బనకచర్ల రూపంలో చంద్రబాబుకు గోదారి నీళ్లను దోచిపెట్టడం. బిజెపి, కాంగ్రెస్ వాళ్ళకు పదవుల సోయి తప్ప తెలంగాణ ప్రజల పట్ల సోయున్న వాళ్ళెవరూ లేరు. కేసీఆర్‌ని జైల్లో పెట్టేందుకు కాంగ్రెస్, బిజెపి ఒకల్ని మించి మరోకరు పోటీ పడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్‌ని జైల్లో పెట్టడం ఎవరి తరం కాదు. 11 ఏళ్ల నుంచి ఈడీ, ఐటీ, ఏసీబీ, సిఐడిలు కేసీఆర్ పై డేగ కళ్ళు వేసుకొని చూసినయి. అందరి కుట్రలను తిప్పికొట్టి తెలంగాణను దేశంలోనే నెంబర్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్‌ది. ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారిపైనా మూడున్నర వేలకు పైగా కేసులు పెట్టింద్రు. ఎవరెన్ని కుట్రలతో కేసులు పెట్టినా భయపడేది లేదు. కేసీఆర్ నాయకత్వంలో ప్రజలందరి చైతన్యంతో మరో ఉద్యమం తప్పదు అని జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.



# క్షిపణులతో విరుచుకుపడ్డ ఇరాన్

**ఇరాన్:** ఇంతలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా రంగంలోకి దిగడం ఈ ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోసింది. ప్రస్తుతం ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణుల తో విరుచుకుపడుతోంది. ఇరాన్‌లోని అణుకేంద్రాలపై అమెరికా ప్రత్యక్ష దాడులు చేసిన కొన్ని గంటలకే టెహ్రాన్ ఈ విధంగా స్పందించింది. ఇరాన్ దాడులను ఇజ్రాయెల్ సైనిక దళాలు కూడా ధ్రువీకరించాయి. ఇరాన్ క్షిపణులు తమ దేశంపైకి దూసుకొస్తున్నాయని పేర్కొన్నాయి. ఆ క్షిపణులను అడ్డుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నామని వెల్లడించాయి. ఇరాన్ దాడులతో ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్, జెరూసలెం తోపాటు పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ తన ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. క్షిపణులు దూసుకొస్తున్నందున పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించింది. స్థానిక అధికారుల సూచనలను పాటించాలని, తదుపరి ఆదేశం వరకు అక్కడే ఉండాలని పేర్కొంది.

**అమెరికా మొదలు పెట్టింది.. మేం ముగింపు ఇస్తాం**

ఇరాన్ గగనతల నిబంధనలను ఉల్లంఘించి అమెరికా అతిపెద్ద నేరం చేసిందని, ఇకపై అక్కడి వారికి పశ్చిమాసియాలో స్థానం లేదని తెలిపింది. పశ్చిమాసియాలో ఉన్న యూఎస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని పేర్కొంటూ వాటికి సంబంధించిన గ్రాఫిక్స్‌ను మీడియా ఛానెల్ ప్రసారం చేసింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో సహకారంపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటానని ప్రకటించిన రెండు రోజుల్లోనే ట్రంప్ ఇరాన్‌పై దాడులు చేశారు. అమెరికా భారీ బాంబులు ఫోర్డోపై వేసిందని, ఇరాన్ గగనతలం బయట నుంచే ఈ దాడులు చేశామని బాంబు దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఇజ్రాయెల్, అమెరికా చరిత్రలో ఇది చాలా ముఖ్యమైన పరిణామమని తెలిపారు. తమ దాడులతో ఇరాన్ యుద్ధానికి ముగింపు పలకాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు ఇరాన్‌పై దాడులకు ప్రతిగా తాము ఎర్ర సముద్రంలోని అమెరికా నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని హౌతీలు ట్రంప్‌ను హెచ్చరించారు. దాంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

**మీ నిర్ణయం సాహసోపేతమైనది**

ఈ మేరకు ఆయ ఓ వీడియో విడుదల చ ఏశారు. 'అధ్యక్షుడు ట్రంప్‌నకు అభినందనలు. మీ అద్భుతమైన, ధర్మబద్ధమైన శక్తితో ఇరాన్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ మీ నిర్ణయం సాహసోపేతమైనది. ఇది చరిత్రను మార్చేస్తుంది. ఆపరేషన్ రైజింగ్ లయన్‌లో ఇజ్రాయెల్ తన శక్తియుక్తులను ప్రదర్శించింది. అయితే, గత రాత్రి ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా చేసిన దాడులు నిజంగా అద్వితీయమైనవి. భూమిపై మరే దేశం చేయలేని రీతిలో దాడులు చేసింది.' అని నెతన్యాహు అన్నారు. ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన పాలనను, దాని వద్ద ఉన్న ఆయుధాలను అంతం చేసేందుకు ట్రంప్ వ్యవహరించిన తీరు చరిత్రలో నమోదవుతుందని ఇజ్రాయెల్ ప్రధాని చెప్పారు. ట్రంప్, నేను తరచూ బలమైన శక్తి ద్వారానే శాంతి స్థాపన జరుగుతుందని చెబుతుంటాం. మొదట బలప్రయోగం జరిగితే, ఆ తర్వాత శాంతి అదే ఉద్భవిస్తుందని వెల్లడించారు. ఇరాన్‌పై దాడుల్లో యూఎస్ చాలా శక్తితో వ్యవహరించిందన్నారు. ఇజ్రాయెల్ ప్రజల తరపున ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపారు. దేవుడు అమెరికాను, ఇజ్రాయెల్‌ను దీవించాలని ఆకాంక్షించారు. ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్ అణుకేంద్రాలపై అమెరికా బీ-2 స్పిరిట్ బాంబర్లతో దాడులు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఫోర్డో అణు రియాక్టర్ పూర్తిగా ధ్వంసమైందని అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. కాగా, ఇరాన్‌పై అమెరికా దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ముందు జాగ్రత్తగా తన గగణతలాన్ని మూసివేసింది. అదేవిధంగా స్కూళ్లు, కార్యాలయాలకు సెలవు ప్రకటించింది. అత్యవసర విభాగాలు మాత్రమే పనిచేస్తాయని వెల్లడించింది.

# ఇదేం రాజకీయం ?

కారు కింద ఒక వ్యక్తి పడ్డారన్న సోయి సైతం లేకుండా కాన్వాయ్ కొనసాగడం ఏంటి ? అంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. వంద మందికి పర్మిషన్ ఇస్తే వేల మంది ముందు సైడ్ బోర్డు మీద నిలబడి వైఎస్ జగన్ చేతులూపడం ఏమిటంటూ మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు తీసే హక్కు మీకు ఎవరిచ్చారంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. బెట్టింగ్‌లో ఓడిపోయి సూసైడ్ చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి ఇద్దరిని బలి ఇస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం? అంటూ వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. మీ ఉనికి కోసం జనాలను టైర్ల కింద తొక్కుకుంటూ పోతారా? అంటూ వైఎస్ జగన్‌ను ఆమె నిలదీశారు. ప్రజల ప్రాణాల మీద శవ రాజకీయాలు చేస్తారా? అంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా? అన్నారు. ఇది పూర్తిగా వైఎస్ జగన్ బాధ్యతరాహిత్యానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి కారణమైన జగన్‌తోపాటు వంద మందికి అనుమతి ఇచ్చి వేల మందితో వచ్చినా దగ్గరుండి మరి చోద్యం చూసిన కూటమి ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాల్సి ఉందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పర్మిషన్‌కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారని సందేహం వ్యక్తం చేశారు. వారు ఎందుకు ప్రేక్షక పాత్ర వహించారని ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఎందుకు నిద్రపుచ్చారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడితే.. ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? అంటూ ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌస్ అరెస్టులు చేస్తారన్నారన్నారు. అలాగే తమ పార్టీ చేసే దీక్షలను భగ్నం చేస్తారని.. ఆ క్రమంలో ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారని వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు వైఎస్ జగన్ ఏం సమాధానం ఇస్తారన్నారు. ఈ అంశంపై కూటమి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది.. ఏం చర్యలు తీసుకొంటున్నారంటూ వారికి వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు.

# సజ్జల రామకృష్ణారెడ్డి పై క్రిమినల్ కేసు

**అమరావతి (నినాదం):** వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో రాజధాని దళిత జేఏసీ నేత కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. జర్నలిస్ట్ కృష్ణంరాజు రాజధాని మహిళలపై చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు రాజధాని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారు సంకరజాతి వారని సజ్జల చేసిన వ్యాఖ్యలపై శిరీష ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టుని సజ్జల రామకృష్ణారెడ్డి ఆశ్రయించారు. అయితే సజ్జలకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు వీలు లేదని హైకోర్టులో శిరీష తరపున న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ ఇంప్లీడ్ పిటీషన్ వేశారు. ఈ రోజు ఉదయం కేసు రిజిస్టర్ కావడంతో పోలీసుల చర్యలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



## HFS | Hiranandani Financial Services
## హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరానందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. (022)-25763623. CIN No.: U65999MH2017PTC291060

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(అనుబంధం-4-ఎ, (రూల్ 8(6) మరియు 9(1) నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టగా వాటిని హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధికృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికముగా స్వాధీనము చేసుకోబడిందని, అది హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కు దిగువ తెలిపిన విధంగా బకాయి ఉన్న మొత్తాన్ని రుణగ్రహీతల నుండి వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై విక్రయించబడును. రిజర్వు ధర మరియు ఆస్తి వివరములు క్రింద తెలుపబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు / రుణ ఖాతా నెంబర్ / రావలసిన బకాయి మొత్తం | తనఖా పెట్టిన ఆస్తి వివరణ | వేలము తేది & సమయం / బయానా దాఖలుకు ఆఖరి తేది / ఆస్తి తనిఖీ తేది & సమయం | రిజర్వు ధర / ఆస్తి యొక్క బయానా / పెంపుదల విలువ |
|---|---|---|---|---|
| 1. | 1. అమరేందర్ రెడ్డి కిరాణం మరియు జనరల్ స్టోర్ (రుణగ్రహీత) 2. అమరేందర్ రెడ్డి గణపురం (సహ-రుణగ్రహీత) 3. గణపురం శిల్ప (సహ-రుణగ్రహీత) | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చంపాపేట, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్, (గతంలో బడంగ్‌పేట నగర పంచాయతి) క్రింద బాలాపూర్ రెవెన్యూ మండలం (గతంలో సరూర్‌నగర్ రెవెన్యూ మండలం) మామిడిపల్లి గ్రామం వద్ద 532 చ.అ.ల. ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా కలిగి 64.20 చ.మీ.లకు సమానమైన 76.8 చ.గ.ల. విస్తీర్ణం నివాసిత స్వతంత్ర ఇం.నం. 10-13 (కొత్త) పాత నం. 10-12/1, (పాత) (పిటిఐఎన్ నం. 1177013456) యొక్క యావదాస్తి. | ఇ-వేలము తేది : 25 జూలై, 2025 (మ.03.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య) | రిజర్వు ధర : రూ.23,67,775/- (రూపాయలు ఇరవై మూడు లక్షల అరవై మూడు వేల ఏడు వందల డెబ్బై ఐదు మాత్రమే) |
| | 4375066101007155 & 4375066101021394 | | కెవైసితో పాటు బయానా దాఖలుకు ఆఖరి తేది : 24 జూలై, 2025 | ధరావత్తు సొమ్ము : రూ.2,36,777/- (రూపాయలు రెండు లక్షల ముప్పై ఆరు వేల ఏడు వందల డెబ్బై ఏడు మాత్రమే) |
| | తేది : 20.06.2025 నాటికి రూ.21,75,782/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల ఎనభై రెండు మాత్రమే) మరియు వర్తించు తదుపరి వడ్డీ అదనము. | | ఆస్తుల తనిఖీ తేది & సమయం : 23 జూలై, 2025న ఉ.11.00 గం.ల నుండి మ.2.00 గం.ల మధ్య | పెంపుదల విలువ : రూ.10,000/- (రూపాయలు పది వేలము మాత్రమే) |

అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ : (www.hfs.in) కు ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.
ప్రదేశం : రంగారెడ్డి, తెలంగాణ
తేది : 23.06.2025
సం/-
అధీకృత అధికారి హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

#### ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ పద్ధతి లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది.
2. ఆస్తి /అస్సెట్స్ వివరాలు (ఇ-వేలం అమ్మకపు నోటీసులో తెలిపిన విధంగా పరిధి, కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా విస్మరణకు జవాబుదారీ కాదు. వాస్తవమైనది ప్రస్తుతం ఉన్న & కొలతలు భిన్నంగా ఉండవచ్చు.
3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం విక్రయ నోటీసు అనేది సాధారణ ప్రజానీకమునకు తమ బిడ్లను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యం వహించదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్స్ యొక్క కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/ల సమర్పణకు ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి /ఆస్తులు మరియు క్లెయిమ్లు /బకాయిల యొక్క టైటిల్ & ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు/ తగిన శ్రద్ధ వహించాలని సూచించారు.
4. వేలం/ బిడ్డింగ్ https://sarfaesi.auctiontieer.net వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానము" ద్వారా మాత్రమే నిర్వహించబడును. లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, అహ్మదాబాద్ ద్వారా ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసిన ఆక్షన్ టైగర్ మొబైల్ యాప్ ద్వారా సమన్వయం చేసుకోవచ్చును.
5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/ సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు.
6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంలో ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాగోరు బిడ్డర్లు సర్వీస్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఆక్షన్ టైగర్, అహ్మదాబాద్ వారిని సంప్రదించవచ్చును (సంప్రదింపులు నం.9265562818, 9265562821) & శ్రీరాం ప్రసాద్ శర్మ, మొబైల్ నెం.800-002-3297. ఇమెయిల్ : ramprasad@auctiontiger.net,
7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనదానికి ఉద్దేశించిన బిడ్డర్లు ముందుగా https://sarfaesi.auctiontiger.net లో తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు వినియోగదారు ఐడీ మరియు పాస్‌వర్డ్ పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఔత్సాహిక బిడ్డర్లను కోరడమైనది.
8. ఇ-వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి ఉన్న బిడ్డర్లు 24.07.2025న లేదా ఆలోగా "హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/ NEFT/RTGS ద్వారా 10% రిజర్వ్ ధర (పైన పేర్కొన్న విధంగా) వాపసు చేయదగిన బయానాను డిపాజిట్ చేయాలి.
9. బిడ్ ఫారమును https://sarfaesi.auctiontiger.net లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో పాటుగా బిడ్ ఫారమును పొందాలనుకునే బిడ్డర్లు హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ప్రాంతీయ కార్యాలయం, సిగ్మా టవర్, హీరానందని బిజినెస్ పార్కు, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి- 400076కి తేది 24.07.2025న మ.03:00 గం.లలోగా, సీల్డ్ కవర్‌లో బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా సమర్పించాలి. సీల్డ్ కవర్‌పై పైన పేర్కొన్న విధంగా "Bid for participating in E-Auction Sale- in the Loan Account No.4375066101007155 & 4375066101021394" అని వ్రాయవలెను.
10. బయానాతో బిడ్ల సమర్పణ చివరి తేది ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను నిర్ధారించెదరు. (సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద రిజర్వ్ ధర కంటే ఎక్కువగా తమ బిడ్లను కోట్ చేసి, పేర్కొన్న బయానాను చెల్లించిన వారు) సర్వీస్ ప్రొవైడర్స్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేది మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ / వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఆ బిడ్డర్లను మాత్రమే అనుమతించడానికి వీలు కల్పిస్తుంది.
11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కటి "10" నిమిషాల అపరిమిత పొడిగింపుతో ఉంటుంది, అనగా చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు అపరిమితంగా పొడిగించబడుతుంది.
12. ఒకసారి వేసిన బిడ్లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డరుకు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి.
13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారికి ఇ-మెయిల్ ద్వారా నిర్ధారించుకోవాలి మరియు సర్వీస్ ప్రొవైడర్ ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడును.
14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన 24 గంటలోగా అతని పేరున ఖరారైన వెంటనే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయవలెను. మరియు హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున DD/ Pay order/NEFT/RTGS ద్వారా విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను చెల్లించవలెను.
15. విజయవంతమైన బిడ్డర్/ వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని తిరిగి అమ్మబడును.
16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం మేరకు బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా తదుపరి సమయాన్ని మంజూరు చేయవచ్చును.
17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్‌గా చెల్లించాలి (విక్రయం ద్వారా వచ్చిన మొత్తంలో) మరియు టిడిఎస్ సర్టిఫికేటును అధీకృత అధికారికి సమర్పించాలి మరియు మొత్తం అమ్మకపు ధర (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గింపు తర్వాత) జమ చేయాలి, బయానా సర్దుబాటు చేయబడుతుంది. అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి అంగీకరించినట్లు భావించినచో, ఇతర పొడిగించిన సమయం లోపు డిపాజిట్ చేయవలెను. లేనిచో బయానా జప్తు చేయబడుతుంది.
18. మునిసిపల్/ పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) సేల్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడును.
19. మొత్తం కొనుగోలు ధర/ బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత మరియు అన్ని పన్నులు/ ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువులను సమర్పించిన తరువాత మాత్రమే విజయవంతమైన బిడ్డరుకు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా సేల్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది.
20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుషంగిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం విక్రయ ప్రక్రియను వాయిదా వేయవచ్చు/ రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం షెడ్యూల్ చేయబడిన విక్రయ తేదీ నుండి 15 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడును.
22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించుటకు వీలులేదు.
23. బిడ్లను సమర్పించిన అన్ని బిడ్డర్లు, ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండవలెను.
24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ఎం. కమలాకర్-9849232952 & మిస్ అరవ లావణ్య కుమారి- 9581614676కు సంప్రదించండి.
25. పైన తెలిపిన తేదీ/ ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుట గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/ తనఖాదారు/ హామీదారులకు ఈ ప్రచురణ కూడా 30 (ముప్పై) రోజుల నోటీసుగా వర్తించును.

ప్రత్యేక నిబంధన/ హెచ్చరిక : చివరి నిమిషాలు /సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు /బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని ఏర్పాటు చేసుకోవలసిందిగాకోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

ప్రదేశం రంగారెడ్డి, తెలంగాణ
తేది : 23.06.2025
సం/-
అధీకృత అధికారి, హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

# మౌలిక వసతుల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదు

• పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. ఈనెల 25న చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే రోడ్డు ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్న సందర్భంగా పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల సమస్య త్వరలోనే తీరనుందని, ప్రజా సౌకర్యార్థం, ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అభివృద్ధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, నాగిరెడ్డి, మహిపాల్, ప్రసాద్, సందీప్ రెడ్డి, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంగీతం ఓ శక్తివంతమైన విశ్వ భాష

- కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్




సంగీతం ఓ శక్తివంతమైన విశ్వ భాష అని, సుస్వర సంగీతానికి సరిహద్దులు లేవని, కులమతవర్గ వర్ణ జాతి విభేదాలకు అతీతంగా మానవ జాతిని ఏకం చేసే మహత్తర సామర్థ్యం సంగీతానికి ఉందని ప్రముఖ రచయిత, విశ్రాంత ప్రధానాచార్యులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కళాకారుల ఖిల్లా కరీంనగర్ పట్టణంలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సంగీత దినోత్సవ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పంచభూతాలను మంత్రముగ్ధుల్ని చేసే సంగీతం మానవ జాతికి లభించిన దివ్య భవ్య ఉపకరణం అని, సుస్వర సంగీతానికి చలించని వారుండరని అన్నారు. మనకు సుస్వర కళలో ప్రావీణ్యం పొందడం, ఆ కళను ప్రచారం చేయడం, కళాకారులను ప్రోత్సహించడం లాంటి విధిగా చేయాలని పౌర సమాజాన్ని కోరారు. మహిళాభ్యున్నతికై ఎన్నో సేవలందిస్తున్న తమ ఆముష్మిక జీవితాలను సంగీత సరస్వతికి అంకితం చేస్తూ అద్వితీయ సేవలు చేస్తున్నారని అన్నారు. ఎం మహేందర్ వందన సమర్పణ చేసిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ సంగీత కళాకారులు కె. బి. శర్మ, శాస్త్రీయ నాట్య శిక్షకులు వడిపెల్లి రంగాచార్యులు, గాయకులు కడార్ల సుదర్శన్, తబలా వాయిద్య నిపుణులు కొండపర్తి పోతులూరి చారిలను క్లబ్ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కె బి శర్మ మాట్లాడుతూ మన సంస్కృతి, వారసత్వ సంపదలను కాపాడుకోవాలని, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్య కేంద్రాలు క్రీడా మైదానాలు !




**(23 జూన్ "అంతర్జాతీయ ఓలంపిక్ దినోత్సవం" సందర్భంగా)**

క్రీడలు ఆనంద వేదికలు. క్రీడలు సమైక్యతను పోషించే సాధనాలు. ఆరోగ్యకర శరీరానికి చవకైన, అధిక ప్రభావం కలిగిన క్రీడలు ఉపకరిస్తాయి. శారీరక స్తబ్ధత ఒక నిశ్శబ్ద ప్రపంచ విపత్తుగా మారుతూ, రేపటి ప్రజారోగ్యాన్ని పాతరేయచూస్తున్నది, రోగాల ముప్పు ముందు నిలబెడుతున్నది. క్రీడా విభాగం నినాదం "దృఢమైన శరీరంలో పదునైన మెద డు" అని మనకు తెలుసు. శారీరక దృఢత్వం ఉంటేనే మెద డు చురుకుగా పని చేస్తుంది. లాభాపేక్షలేని, ప్రభుత్వేతర అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థగా "అంతర్జాతీయ ఓలంపిక్ సంస్థ (ఐఓసి)" ప్రపంచ మానవాళిని ఏకం చేయడానికి క్రీడా స్థలాలను కేంద్రంగా చేసుకుంది. తను సేకరించిన 90 శాతానికి పైగా నిధులను క్రీడలకే ఖర్చు చేస్తున్న ఐఓసి సగటున ప్రతి రోజు దాదాపు 4.7 మిలియన్ డాలర్లను ప్రపంచవ్యాప్తంగా వెచ్చిస్తున్నది.

**అందరూ కలిసి వేగంగా, ఎక్కువగా, శక్తివంతంగా :**
ఐదు కలిసి ఉన్న రింగులు ఓలంపిక్ సంస్థను సూచిస్తాయి. నీలం, పసుపు, నలుపు, ఆకు పచ్చ, ఎరుపు రంగుల రింగులు మానవ సహిత ఐదు ఖండాలను సూచిస్తున్నాయి. ఓలంపిక్ జెండా పై ఉన్న ఐదు రింగులతో పాటు "ఫాస్టర్, హైయ్యర్, స్ట్రాంగర్ – ఐక్యతతో" అనే నినాదం ఉంటుంది. 1913లో "బారెన్ పెరీ డి కుబెర్టీన్" అను ఫ్యారిస్ దేశస్థుడు రూపొందించింది. అంతర్జాతీయ ఓలంపిక్ కమిటీని తెలిసారి స్థాపించడా జరిగింది. ఐఓసి వ్యవస్థాపక దినంగా 23 జూన్ 1948 నుంచి ప్రతి ఏట "అంతర్జాత ఓలంపిక్ దినోత్సవం (ఇంటర్నేషనల్ ఓలంపిక్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. అన్ని వర్గాల ప్రజలను క్రీడల పట్ల ఆకర్షిస్తూ వారి ఆరోగ్యానికి పునాదులు ఆటలు ఉపకరిస్తున్నాయి. శ్రేష్టత, స్నేహశీలత, గౌరవం అనే పునాదుల మీద ఓలంపిక్ జెండా రెపరెపలాడుతున్నది. అంతర్జాతీయ ఓలంపిక్ దినం వేదికగా క్రీడాకారులు, క్రీడాభిమానులు కలిసి మైదానంలో ఆడుతూ, ఆనంద సాగరంలో మునుగుతూ, సరదాగా "ఓలంపిక్ పరుగు" లేదా "ఓలంపిక్ రన్"ను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతోంది. నేడు దాదాపు 150కి పైగా "జాతీయ ఓలంపిక్ కమిటీ (ఎన్ఓసి) "లు చురుకుగా పని చేస్తూ "శారీరక చురుకుదనం, ఆరోగ్యవంతమైన జీవితం" అనే నినాదంతో వాడవాడలా, ఊరు ఊరున ఓలంపిక్ జ్యోతి రుగులుతోంది, క్రీడాభిమానాన్ని వెల్లడిస్తున్న ది. "కదలడం, నేర్వడం, అన్వేషించడం" అను మూడు అంశాల చుట్టు ఓలంపిక్ కమిటీలు తిరుగుతున్నాయి. విద్యలో క్రీడలు భాగమై యువత శారీరక మానసిక వికాసానికి తోడ్పాటుపడ ఇవ్వాలి. క్రీడా మైదానాలు విద్యార్థినీవిద్యార్థులతో పాటు యువతతో నిండిపోవాలి. రేపటి దృఢమైన మానవసంపత్తికి బాటలు వేసే విధంగా క్రీడలు యువత జీవనశైలితో విడదీయరాని అంగం కావాలి. 2025 అంతర్జాతీయ ఓలంపిక్ దినోత్సవ నినాదంగా "కదులుదాం పద (లెటజ్ మువ్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. క్రీడల ప్రాధాన్యాన్ని ఏకరువు పెడుతూ, ఆటలు ఆడుతూ, చెమట కక్కుతూ, గెలుస్తూ, ఓడుతూ, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుదాం, గెవడాన్ని జీవితంలో భాగం చేసుకుందాం.

దా: మధుసూదన్ రెడ్డి బుర్ర
9949700037

## భద్రకాళి వరంగల్ ఆలయంలో
# బోనాల ఉత్సవం

- భక్తి, సంప్రదాయం, సమకాలీన భిన్న స్వరాల సమ్మేళనం





వరంగల్ భద్రకాళి అమ్మవారికి బోనాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం గతంలో తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. అయితే ఇటీవల భద్రకాళి అమ్మవారి బోనాలకి సంబంధించి కొంత మంది నుండి అభ్యంతరాలు రావడంతో పాటు, పలు సోషల్ మీడియా మాధ్యమాల్లో ఈ విషయమై తప్పుడు వార్తలు ప్రచురితమైన దృష్ట్యా, ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం స్థానికంగా నెలకొన్న రాజకీయ విభేదాలు, ప్రతిష్ఠాత్మకమైన అమ్మవారికి ముడి పెట్టి కొందరు ఉద్దేశ పూర్వకంగానే ఇబ్బందులు సృష్టిస్తారేమోనని భావించి.. ఈ కార్యక్రమంలో అసాంఘిక శక్తులు ప్రేరేపించి గొడవలు సృష్టిస్తారనే అనుమానంతో బోనాల నిర్వహణ రద్దు చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ఉన్న ప్రాధాన్యత ప్రత్యేకమైనది. అయితే 2025లో జరిగిన బోనాల సందర్భంగా కొన్ని సంఘటనలు వివాదాస్పదంగా మారడం, సామాజిక వేదికలపై భిన్న అభిప్రాయాలు రేకెత్తించడం గమనించ దగినది. సంప్రదాయ ఆచారాలు, ఆధునిక స్పందనలు, రాజకీయ ప్రమేయం ఇవన్నీ కలిసి భక్తి వేదికను ఒక కొత్త తరహా చర్చకు దారి తీశాయి. బోనాల పండుగకు సంబంధించిన పురాతన ఆచారాలు ఎంతో విశిష్టత కలిగినవి. శక్తి ఆరాధన పద్ధతిలో భాగంగా, గ్రామీణ ప్రజలు తల్లి దేవతను స్తుతిస్తూ ప్రత్యేకమైన నృత్యాలు చేస్తారు. వేదాగమాలలో వచ్చే మహిళలు దేవాలయ ప్రాంగణంలో శక్తి స్తుత్యాలు చేస్తారు. బోనం అంటే అమ్మవారికి సమర్పించే ప్రసాదమే. దీన్ని ఆడవారు తమ తలపై మోసుకుంటూ ఆలయానికి రాకపోతే, కుటుంబ సంక్షేమం కోసం ప్రార్థనలు చేస్తారు. ఈ విధానం నేటికీ కొనసాగుతున్న ఆస్తిక సంప్రదాయానికి ఒక జీవ శిల్పం. అయితే, ఈ పండుగను నిర్వహించడంలో ఉండే రాజకీయ జోక్యం, ఆధునికత పేరుతో సంప్రదాయాల్ని విస్మరించే ప్రయత్నాలు అనేకమంది ఆస్తికులలో ఆందోళన కలిగిస్తున్నాయి. బోనాలకు ప్రభుత్వ సహకారం అవసరమే అయినా, దాన్ని ఒక ప్రచార వేదికగా మలచడం వల్ల పండగ యొక్క అసలైన ఉద్దేశం విక్షత మవుతుంది. ఈ పండుగ సమయంలో మరో ప్రధాన అంశం ఆలయ నిర్వహణ. లక్షలాది భక్తులు చేరుకునే భద్రత, పారిశుద్ధ్యం, క్యూలైన్లు, పెద్దలకి, చిన్నారులకి ప్రత్యేక ఏర్పాట్లు వంటి అవసరాలు మరింత ప్రాధాన్యత పొందుతాయి. ఆలయ పరిసరాల్లో వ్యాపారాల ధరల పెంపు, శాశ్వత వసతుల కొరత వంటి సమస్యలు కూడా ప్రతిసారి పునరావృత మవుతున్నాయి. ఈ సందర్భంగా, సమస్త వర్గాల ప్రజలు కలిసి పనిచేస్తే, భద్రకాళి ఆలయంలో బోనాల పండుగ భక్తి, సాంస్కృతిక పునరుద్ధరణకు చిహ్నంగా నిలవగలదు. అందులో సంప్రదాయాల విలువ, భక్తుల గౌరవం, సమకాలిక అవసరాల నెరవేరు అనుసంధానం ఉంటే, అప్పుడు మాత్రమే ఈ పండుగకు పూర్తిస్థాయి చైతన్యం లభిస్తుంది.

- రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్
జర్నలిస్ట్ కాలమిస్ట్ 9449595494

## Chola — Enter a better life
## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032,టి.ఎన్.

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద
చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు మరియు సహ- రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | Loan A/C. No(S). :HL02AON000030586 1. శ్రీ/ శ్రీమతి తిరుపతయ్య వరికుపల 2. శ్రీ/ శ్రీమతి అంజలి వరికుపల అందరి నివాసం : 8-2-293/82/బిబిఎస్/కె 131/ఎ, బైరెడ్డి నగర్, జూబ్లీహిల్స్, షేక్‌పేట్, హైదరాబాద్ ఎటిఎస్ ఆఫీస్, షేక్‌పేట్, తెలంగాణ- 500096 మరియు బండ్లగూడ-500058, ఎఆర్ఆర్ కాలనీ, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, అల్మాస్ గూడ గ్రామం సర్వే నెం.124లో ప్లాట్ నెం.49 ఉత్తర భాగము 31.33 చ.గ.లు, ప్లాట్ నెం.50 దక్షిణ భాగము 132.67 చ.గ.లు మొత్తం 164 చ.గ.లలో 1276 చ.మీ.ల ప్లింత్ ఏరియా. | రూ. 37,00,000/- | 13.06.2025 తేది: 11.06.2025 నాటికి రూ. 38,41,386/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల మూడు వందల ఎనభై ఆరు మాత్రమే) | బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మండలం, అల్మాస్‌గూడ గ్రామంలోని సర్వే నెం.124లో ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లో 1298 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి 164 చ.గ.లు లేదా 137.12 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం మొత్తం భూమిలో ప్లాట్ నెం.49 ఉత్తర భాగము (31.33 చ.గ.లు) మరియు ప్లాట్ నెం.50 దక్షిణ భాగము (132.67 చ.గ.లు)లపై నెం.9-49 ఎస్‌పి & 50 ఎస్‌పి/ఎ/1 (పిటిఐఎన్ నెం.1177032561) గల ఇంటి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.50 ఉత్తర భాగము, దక్షిణం : ప్లాట్ నెం.49 మధ్య భాగము, తూర్పు : 25' వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.ఎస్62 మరియు 61. |
| 2. | Loan A/C. No(S). :HL24TDR000077149 1. శ్రీ/ శ్రీమతి తమటం ప్రకాష్ రెడ్డి (అలియాస్), తమటం రెడ్డి 2. శ్రీ/ శ్రీమతి తమటం పార్వతీ, అందరి నివాసం : 1-1-11/13సి, తాండూరు, తాండూరు, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ- 501141 మరియు ఇం.నెం.1-1-10/10సి, ప్లాట్ నెం.2, మల్‌రెడ్డిపల్లి సిసిఐ కాలనీ, తాండూరు, వికారాబాద్, తెలంగాణ-501141. | రూ. 30,00,000/- | 13.06.2025 తేది: 11.06.2025 నాటికి రూ. 30,83,734/- (రూపాయలు ముప్పై లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల ముప్పై నాలుగు మాత్రమే) | తాండూరు మున్సిపాలిటీ పరిధిలో జిల్లా రిజిస్ట్రార్ రంగారెడ్డి ఎస్ఆర్‌వో తాండూరు అధికార పరిధి క్రింద టి.ఎస్., వికారాబాద్ జిల్లా, తాండూరు మున్సిపాలిటీ, సిసి1 కాలనీ, మల్‌రెడ్డిపల్లి, బ్లాక్ నెం.1, వార్డు నెం.1లో గల 1148.4 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో 309 చ.గ.ల విస్తీర్ణం మల్‌రెడ్డిపల్లిలో సర్వే నెం.132/ఎ లో ప్లాట్ నెం.2పై నెం.1-1-10/10సి ఇంటి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.1 (చెన్‌వీరయ్య), దక్షిణం : ప్లాట్ నెం.3 (ఎం.శ్రీనివాస్ రెడ్డి), తూర్పు : 22' వెడల్పు రోడ్, పడమర : గొల్లబక్కప్ప భూమి మరియు రోడ్. |
| 3. | Loan A/C. No(S). :HL23BIR000123978 1. శ్రీ/ శ్రీమతి మురారి శెట్టి లక్ష్మన్ (అలియాస్), మురారి లక్ష్మన్ 2. శ్రీ/ శ్రీమతి మురారి శెట్టి రజనీ, అందరి నివాసం : ఇం.నెం.10-5-391/ఎ, తుకారాంగేట్, సికింద్రాబాద్, ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ- 500017 మరియు ఫ్లాట్ నెం.402, ఇం.నెం.18-24/402, ప్లాట్ నెం.లు: 114 మరియు 115, గోపాల్ నగర్, శ్రీసాయి దీప్తి, హ్యాపీ హోమ్స్, మల్కాజిగిరి, మల్కాజిగిరి, మేడ్చల్ -మల్కాజిగిరి, తెలంగాణ-500047. | రూ. 30,00,000/- | 13.06.2025 తేది: 11.06.2025 నాటికి రూ. 31,17,918/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల పద్దెనిమిది మాత్రమే) | మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మల్కాజిగిరి, గోపాల్‌నగర్‌లో వద్ద సర్వే నెం.లు : 860, 861, 862 మరియు 863 లో ప్లాట్ నెం.లు : 114 మరియు 115లపై ఆవరణ నెం.18-24 మరియు 18-25లో నిర్మించిన 786 చ.గ.లు లేదా 657.09 చ.మీ.ల విస్తీర్ణంలో 26 చ.గ.లు లేదా 21.73 చ.మీ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్యవాటాతో కలిపి కామన్ ఏరియాలు, ద్విచక్రవాహనము మొ॥గువాటితో 1225 చ.అ.ల బిల్టప్ ఏరియాతో మున్సిపల్ నెం.18-24/402 (పిటిఐఎన్ నెం.1170505914) గల శ్రీ సాయి దీప్తి హ్యాపీ హోమ్స్ 4వ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం.2 యావత్తు. ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఫ్లాట్ నెం.01, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : కారిడార్ మరియు మెట్లు మరియు లిఫ్ట్, భూమి సరిహద్దులు : ఉత్తరం :30' వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నెం.లు.111 & 113, తూర్పు : ప్లాట్ నెం.116పై శ్రీ సాయి దీప్తి ఎన్‌క్లేవ్, పడమర : 30' వెడల్పు రోడ్. |
| 4. | Loan A/C. No(S). :LAP4NKN000129469 1. శ్రీ/ శ్రీమతి హాదేకరి నవీన్ జి, 2. శ్రీ/ శ్రీమతి హాదేకరి లావణ్య అందరి నివాసం : ఇం.నెం.1-86, సంతబజార్, నాగర్ కర్నూల్, ఈదమ్మ దేవాలయం దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ- 509209 మరియు ఇం.నెం.1-96/2, సుభాష్‌నగర్, నాగర్‌కర్నూల్ టౌన్, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ, నాగర్‌కర్నూల్ జిల్లా-509209 | రూ. 20,00,000/- | 13.06.2025 తేది: 11.06.2025 నాటికి రూ. 21,35,089/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ముప్పై ఐదు వేల ఎనభై తొమ్మిది మాత్రమే) | నాగర్‌కర్నూల్ పరిధిలో సర్వే నెం.225, 226లో 499.43 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 182.15 చ.గ.ల విస్తీర్ణం నివాస ఇంటి నెం.1-96/2, సరిహద్దులు : తూర్పు : రోడ్, పడమర : 8.6" అడుగుల శేరి, ఉత్తరం : హెచ్. ఆనంద్ జి ఖాళీ స్థలం, దక్షిణం : ఇతరుల హెచ్.గోవింద్ జి ఇల్లు మరియు ఖాళీ స్థలం. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు.
సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలలో తీసుకోవచ్చును.
సం/-
ప్రదేశం : రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, నాగర్ కర్నూల్, తెలంగాణ
తేది : 13.06.2025
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

## HFS | Hiranandani Financial Services
## హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరానందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. (022)-25763623. CIN No.: U65999MH2017PTC291060

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(అనుబంధం-4-ఎ, (రూల్ 8(6) మరియు 9(1) నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టగా వాటిని హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధికృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికముగా స్వాధీనము చేసుకోబడిందని, అది హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కు దిగువ తెలిపిన విధంగా బకాయి ఉన్న మొత్తాన్ని రుణగ్రహీతల నుండి వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై విక్రయించబడును. రిజర్వు ధర మరియు ఆస్తి వివరములు క్రింద తెలుపబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు / రుణ ఖాతా నెంబర్ / రావలసిన బకాయి మొత్తం | తనఖా పెట్టిన ఆస్తి వివరణ | వేలము తేది & సమయం / బయానా దాఖలుకు ఆఖరి తేది / ఆస్తి తనిఖీ తేది & సమయం | రిజర్వు ధర / ఆస్తి యొక్క బయానా / పెంపుదల విలువ |
|---|---|---|---|---|
| 1. | 1. ఆదిత్య ప్యూర్‌ఫైడ్ వాటర్ ప్లాంట్ (రుణగ్రహీత) 2. నందగిరి శివశంకర్ (సహ-రుణగ్రహీత) 3. నందగిరి శ్వేత (సహ-రుణగ్రహీత) | రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా చౌటుప్పల్ క్రింద యాదాద్రి భువనగిరి జెడ్‌పి, నారాయణ్‌పూర్ మండల పరిషత్, సర్వేల్ గ్రామపంచాయతీ క్రింద యాదాద్రి-భువనగిరి జిల్లా, నారాయణ్‌పూర్ మండలం, సర్వేల్ గ్రామం వద్ద (మొత్తం 240.00 చ.గ.లకు గాను) 120.00 చ.గ.లు లేదా 100.32 చ.మీ.ల విస్తీర్ణంలో (ఖాళీ స్థలం మరియు కట్టుబడి ప్రదేశంతో కలుపుకొని) 260.00 చ.అ.ల కట్టుబడి ప్రదేశంతో ఎసిసి రూఫ్ మరియు ఇటుకల గోడలతో నిర్మించి మరియు 300.00 చ.అ.ల కట్టుబడి ప్రదేశంతో ఆర్‌సిసి రూఫ్ మరియు ఇటుకల గోడలతో నిర్మించి, నెం.4-167 దక్షిణం వైపు గల గృహము యావదాస్తి. | ఇ-వేలము తేది : 25 జూలై, 2025 (మ.03.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య) | రిజర్వు ధర : రూ.28,21,747/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల నలభై ఏడు మాత్రమే) |
| | 437503610101019 | | కెవైసితో పాటు బయానా దాఖలుకు ఆఖరి తేది : 24 జూలై, 2025 | ధరావత్తు సొమ్ము : రూ.2,82,174/- (రూపాయలు రెండు లక్షల ఎనభై రెండు వేల ఒక వంద డెబ్బై నాలుగు మాత్రమే) |
| | తేది : 20.06.2025 నాటికి రూ.22,60,598/- (రూపాయలు ఇరవై రెండు లక్షల అరవై వేల ఐదు వందల తొంబ్బై ఎనిమిది మాత్రమే) మరియు వర్తించు తదుపరి వడ్డీ అదనము. | | ఆస్తుల తనిఖీ తేది & సమయం : 23 జూలై, 2025న ఉ.11.00 గం.ల నుండి మ.2.00 గం.ల మధ్య | పెంపుదల విలువ : రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) |

అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ : (www.hfs.in) కు ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.
ప్రదేశం : నల్గొండ, తెలంగాణ
తేది : 23.06.2025
సం/-
అధీకృత అధికారి హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

#### ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ పద్ధతి లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది.
2. ఆస్తి /అస్సెట్స్ వివరాలు (ఇ-వేలం అమ్మకపు నోటీసులో తెలిపిన విధంగా పరిధి, కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా విస్మరణకు జవాబుదారీ కాదు. వాస్తవమైనది ప్రస్తుతం ఉన్న & కొలతలు భిన్నంగా ఉండవచ్చు.
3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం విక్రయ నోటీసు అనేది సాధారణ ప్రజానీకమునకు తమ బిడ్లను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యం వహించదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్స్ యొక్క కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/ల సమర్పణకు ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి /ఆస్తులు మరియు క్లెయిమ్లు /బకాయిల యొక్క టైటిల్ & ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు/ తగిన శ్రద్ధ వహించాలని సూచించారు.
4. వేలం/ బిడ్డింగ్ https://sarfaesi.auctiontieer.net వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానము" ద్వారా మాత్రమే నిర్వహించబడును. లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, అహ్మదాబాద్ ద్వారా ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసిన ఆక్షన్ టైగర్ మొబైల్ యాప్ ద్వారా సమన్వయం చేసుకోవచ్చును.
5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/ సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు.
6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంలో ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాగోరు బిడ్డర్లు సర్వీస్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఆక్షన్ టైగర్, అహ్మదాబాద్ వారిని సంప్రదించవచ్చును (సంప్రదింపులు నం.9265562818, 9265562821) & శ్రీరాం ప్రసాద్ శర్మ, మొబైల్ నెం.800-002-3297. ఇమెయిల్ : ramprasad@auctiontiger.net,
7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనదానికి ఉద్దేశించిన బిడ్డర్లు ముందుగా https://sarfaesi.auctiontiger.net లో తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు వినియోగదారు ఐడీ మరియు పాస్‌వర్డ్ పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఔత్సాహిక బిడ్డర్లను కోరడమైనది.
8. ఇ-వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి ఉన్న బిడ్డర్లు 24.07.2025న లేదా ఆలోగా "హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/ NEFT/RTGS ద్వారా 10% రిజర్వ్ ధర (పైన పేర్కొన్న విధంగా) వాపసు చేయదగిన బయానాను డిపాజిట్ చేయాలి.
9. బిడ్ ఫారమును https://sarfaesi.auctiontiger.net లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో పాటుగా బిడ్ ఫారమును పొందాలనుకునే బిడ్డర్లు హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ప్రాంతీయ కార్యాలయం, సిగ్మా టవర్, హీరానందని బిజినెస్ పార్కు, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి- 400076కి తేది 24.07.2025న మ.03:00 గం.లలోగా, సీల్డ్ కవర్‌లో బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా సమర్పించాలి. సీల్డ్ కవర్‌పై పైన పేర్కొన్న విధంగా "Bid for participating in E-Auction Sale- in the Loan Account No.437503610101019" (పైన తెలిపినట్లు) అని వ్రాయవలెను.
10. బయానాతో బిడ్ల సమర్పణ చివరి తేది ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను నిర్ధారించెదరు. (సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద రిజర్వ్ ధర కంటే ఎక్కువగా తమ బిడ్లను కోట్ చేసి, పేర్కొన్న బయానాను చెల్లించిన వారు) సర్వీస్ ప్రొవైడర్స్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేది మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ / వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఆ బిడ్డర్లను మాత్రమే అనుమతించడానికి వీలు కల్పిస్తుంది.
11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కటి "10" నిమిషాల అపరిమిత పొడిగింపుతో ఉంటుంది, అనగా చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు అపరిమితంగా పొడిగించబడుతుంది.
12. ఒకసారి వేసిన బిడ్లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డరుకు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి.
13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారికి ఇ-మెయిల్ ద్వారా నిర్ధారించుకోవాలి మరియు సర్వీస్ ప్రొవైడర్ ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడును.
14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన 24 గంటలోగా అతని పేరున ఖరారైన వెంటనే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయవలెను. మరియు హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున DD/ Pay order/NEFT/RTGS ద్వారా విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను చెల్లించవలెను.
15. విజయవంతమైన బిడ్డర్/ వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని తిరిగి అమ్మబడును.
16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం మేరకు బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా తదుపరి సమయాన్ని మంజూరు చేయవచ్చును.
17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్‌గా చెల్లించాలి (విక్రయం ద్వారా వచ్చిన మొత్తంలో) మరియు టిడిఎస్ సర్టిఫికేటును అధీకృత అధికారికి సమర్పించాలి మరియు మొత్తం అమ్మకపు ధర (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గింపు తర్వాత) జమ చేయాలి, బయానా సర్దుబాటు చేయబడుతుంది. అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి అంగీకరించినట్లు భావించినచో, ఇతర పొడిగించిన సమయం లోపు డిపాజిట్ చేయవలెను. లేనిచో బయానా జప్తు చేయబడుతుంది.
18. మునిసిపల్/ పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) సేల్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడును.
19. మొత్తం కొనుగోలు ధర/ బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత మరియు అన్ని పన్నులు/ ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువులను సమర్పించిన తరువాత మాత్రమే విజయవంతమైన బిడ్డరుకు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా సేల్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది.
20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుషంగిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం విక్రయ ప్రక్రియను వాయిదా వేయవచ్చు/ రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం షెడ్యూల్ చేయబడిన విక్రయ తేదీ నుండి 15 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడును.
22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించుటకు వీలులేదు.
23. బిడ్లను సమర్పించిన అన్ని బిడ్డర్లు, ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండవలెను.
24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ఎం. కమలాకర్-9849232952 & మిస్ అరవ లావణ్య కుమారి- 9581614676కు సంప్రదించండి.
25. పైన తెలిపిన తేదీ/ ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుట గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/ తనఖాదారు/ హామీదారులకు ఈ ప్రచురణ కూడా 30 (ముప్పై) రోజుల నోటీసుగా వర్తించును.

ప్రత్యేక నిబంధన/ హెచ్చరిక : చివరి నిమిషాలు /సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు /బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని ఏర్పాటు చేసుకోవలసిందిగాకోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

ప్రదేశం నల్గొండ, తెలంగాణ
తేది : 23.06.2025
సం/-
అధీకృత అధికారి, హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

## కార్మిక పక్షపాతి వరహా

# గిరి వెంకట గిరి

**జూన్ 23... దివంగత రాష్ట్రపతి వి.వి. గిరి వర్ధంతి**



భారత దేశానికి 4వ రాష్ట్రపతిగా, కార్మిక ఉద్యమానికి విశేషమైన సేవలు చేసిన శ్రీ వి.వి.గిరిగా ప్రసిద్ధుడైన వరాహగిరి వేంకటగిరి (ఆగష్టు 10, 1894 – జూన్ 23, 1980) గారు అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని గంజాం జిల్లాకు చెందిన బెర్హాంపూర్ పట్టణములోని ఒక తెలుగు నియోగి బ్రాహ్మణ కుటుంబములో జన్మించారు. ఆయన తండ్రి వరాహగిరి వెంకట జోగయ్య ప్రసిద్ధిచెందిన న్యాయవాది. 1913లో ఆయన యూనివర్శిటీ కళాశాల డబ్లిన్ లో న్యాయశాస్త్రం అభ్యసించడానికి వెళ్లారు. అయితే ఐర్లండ్ లో సీన్‌ఫెన్ ఉద్యమములో పాల్గొని దేశ బహిష్కరణకు గురయ్యారు. ఆ ఉద్యమ కాలములోనే ఆయనకు ఈమోన్ డి వలేరా, మైఖేల్ కోలిన్స్, పాట్రిక్ పియర్సె, డెస్మండ్ ఫిట్జెరాల్డ్, ఈయోన్ మెక్‌నీల్, జేమ్స్ కాన్నలీ తదితరులతో సన్నిహితం ఏర్పడింది. 1914లో బ్రిటన్ లో గాంధీజిని కలిసారు.వారి సలహామేరకు బ్రిటన్ రెడ్ క్రాస్ లో చేరారు. అక్కడే భారతీయవిద్యార్థి సంఘాన్ని స్థాపించి కార్యదర్శిగా పనిచేసారు. 1916 భారత దేశం వచ్చి న్యాయవాద వృత్తి చేపట్టారు. భారతీయ కార్మికుల సమస్యలపై పూర్తి అవగాహన ఏర్పరుచుకున్నారు. అనిబిసెం ట్ ప్రారంభించిన హోంరూల్ ఉద్యమంలో భాగస్వామి అయ్యారు. జాతీయ కాంగ్రెసులో చేరారు. సహాయ నిరాకణ ఉద్యమంలో పాల్గొని ఏడాది చెరసాలశిక్ష అనుభవించారు. తర్వాత క్రియాశీలంగా కార్మిక ఉద్యమములో పాల్గొని అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్యకు ప్రధాన కార్యదర్శి, ఆ తరువాత అధ్యక్షులుగా పని చేశారు. రెండు పర్యాయాలు అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కూడా పనిచేశారు.

ఎడిటోరియల్


గిరి 1934లో ఇంపీరియల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో సభ్యుడయ్యాడు. 1936లో మద్రాసు రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గిరి కాంగ్రేసు అభ్యర్థిగా బొబ్బిలి రాజా పై పోటీ చేసి గెలిచాడు. 1937లో మద్రాసు ప్రోవిన్స్ లో రాజాజీ నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రేసు ప్రభుత్వంలో కార్మిక, పరిశ్రమల మంత్రిగా పనిచేశాడు. 1942లో కాంగ్రేసు ప్రభుత్వాలన్నీ రాజీనామా చేసినప్పుడు, గిరి తిరిగి క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా కార్మిక ఉద్యమాన్ని నడిపి జైలుకు వెళ్ళాడు. ఈయన రాజమండ్రి జైలులో ఖైదీగా ఉంచారు. 1934–37 వరకు భారత శాసనసభ్యునిగా ఎంపిక అయ్యారు. 1927 లో జనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశానికి హాజరైనారు. అనంతరం బొబ్బిలి రాజావారిపై పోటీ చేసి గెలుపొందారు. 1937 రాజాజి మంత్రివర్గంలో చేరారు.
1942లో కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ రాజీనామా చేసినప్పుడు, గిరి తిరిగి క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా కార్మిక ఉద్యమాన్ని నడిపి జైలుకు వెళ్ళారు. ఆయన రాజమండ్రి జైలులో ఖైదీగా ఉంచారు. 1946లో తిరిగి ప్రకాశం పంతులు ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా పనిచేసారు. అనంతరం శ్రీలంక లో భారత్ హైకమీషనర్ గా ఉన్నారు. 1957–60లో ఉత్తర ప్రదేశ్, 1960–65 కేరళ, 1965–67 మైసూర్ రాష్ట్రాలకు గౌర్నర్ గా పనిచేసారు. 1967 భారత ఉపరాష్ట్రపతిగా ఎంపిక అయ్యారు. నాటి రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ 1969 మే 3 వతేదిన మరణించడంతో 1969 ఆగస్టు 24న భారత నాల్గవ రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేసారు. పలు విశ్వవిద్యాలయాల గౌరవ డాక్టరేట్ అందుకున్న గిరిని 'భారతరత్న' వరించింది.

1969 లో రాష్ట్రపతి ఎన్నిక లో పార్టీ అధికారిక అభ్యర్థిగా పోటీ చేసిన నీలం సంజీవరెడ్డికి వ్యతిరేకంగా ఆత్మ ప్రబోధానుసారం ఓటు వెయ్యమని ఇందిరా గాంధీ తన పార్టీ వారిని ఆదేశించింది. ఫలితంగా ప్రతిపక్ష మద్దతు కూడా గల వి.వి.గిరి, సంజీవరెడ్డి ని ఓడించి రాష్ట్రపతి అయ్యారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## విద్యాలయాల్లో ఫీజూలం

**విద్యాసంవత్సరం మొదలు వ్యాపార కేంద్రాలుగా మారిన విద్యాలయాల తీరు**



పూర్వం విద్యా ,బుద్ధులతో పాటు విచక్షణ జ్ఞానాన్ని నేర్పే విద్యాలయాలు నేడు వాణిజ్య వనరులుగా మారిన వైనం.
ఆశ్చర్య పోయే ప్రకటనలతో ,ఆధునాతన సౌకర్యాలనే మాటలతో తల్లిదండ్రులపై గుదిబండలా తయారయినా ఫీజుల భారం.
పుస్తకాలతో పాటు విద్యార్థుల అవసరాలను ఆసరాగా చేసుకొని సంతలో గంపగుత్తగా అదుపు తప్పినా ధరలతో అమ్మకపు నైపుణ్యాలు నేర్చిన నేటి విద్యాసంస్థలు బహుళ అంతస్తులే తప్ప విద్యార్థుల శారీరిక ధారుఢ్యం కోసం చాలా వరకు ఆట స్థలాలు కానరాని నేటి విద్యాలయాల దుస్థితి ర్యాంక్ లు, మార్కుల వెంట పరిగెత్తించి మానసిక ఒత్తిడి గురిచేసే విద్యా చెరసాలలుగా అవతారం ఎత్తిన విద్యాలయాలు మానసిక ఉల్లాసం కోసం సంస్కృతి సంప్రదాయాలు, దేశభక్తి భావాల కోసం సమయం కేటాయించని బిజీ ప్రణాళికలకు నిదర్శనం నేటి విద్యాలయాల పోకడలు నిరుపేద కుటుంబాలకు అందని ద్రాక్షలా మారి కార్పోరేట్ శక్తుల కబంధ హస్తాల్లో విలవిలాడుతున్నా భావితరాల విద్యా వనరుప్రతి విద్యా సంవత్సర ప్రారంభ కాలంలో విద్యార్థి సంఘాలు ప్రవేయిట్ విద్యాలయాల దోపిడి గురించి నిరసన వ్యక్తం చేసినా చోద్యం చూస్తున్న పాలకుల అలసత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తు అమాయకపు విద్యార్థి లోకం భవితను ఆగం చేస్తున్నా పాలకుల నిర్లక్ష్యంవిద్యా సంస్థల ఫీజూలం ను అరికట్టే ఆదేశాలతో రూపోందించాలి ఒక వినూత్న చట్టం దానికై నడుం బిగించాలి ప్రతి ఒకరం.

**వంశీకృష్ణ గౌడ్ బండి**
**జయశంకర్ భూపాలపల్లి**
**ఎబివిపి పూర్వ విద్యార్థి నాయకులు**
**9550837962**

# తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయుడు 'కొంపెల్ల'

**జూన్ 23..కొంపెల్ల జనార్ధనరావు వర్ధంతి**

శ్రీ శ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) పేరు ఎరుగని తెలుగువాడు ఉండడంటే అతిశయోక్తి కాదు. పండితుల చర్చాగోష్టుల్లోనూ, ప్రాచీన గ్రంథాలలో, రాజ ఆస్థానాలలో, మాత్రమే ఆదరణకు నోచుకున్న తెలుగు సాహితీ గొప్పతనాన్ని, వైభవాన్ని సామాన్యుడి చెంతకు చేర్చిన ఘనత మహాకవి శ్రీ శ్రీదే.. తెలుగు సాహిత్యంలో సామాన్యుడి కష్టనష్టాల గురించీ, పేదసాదల జీవితాలని ప్రతిబింబించే కవిత్వాన్ని రాసిన మొదటి కవిగా ఆయన చిరస్మరణీయుడు. ఆయన రచనల్లో 1950 లో ప్రచురించ బడిన 'మహాప్రస్థానం' అనే కవితా సంపుటి తెలుగు సాహితీ అభిమానుల మనసుల్లోనే కాకుండా.. సామాన్య ప్రజల గుండెల్లో కూడా చిరస్థాయిగా నిలిచిపోతుంది. అయితే శ్రీశ్రీకి కొత్త మార్గ నిర్దేశనం చేసింది కొంపెల్ల జనార్ధనరావు అనే విషయం చాలా మందికి తెలియదు. ఒక గొప్పస్థాయి పత్రికగా స్వయంగా రూపుదిద్దిన 'ఉదయిని పత్రికలో మహాప్రస్థానగీతాలలోని మొదటిగేయం 'నేను సైతం' (జయభేరి) గీతంను అచ్చువేయడం విశేషం.

1928లో శ్రీశ్రీ రచించిన తొలి కావ్యం 'ప్రభవ' ను కొంపెల్ల సమీక్షిస్తూ తీవ్రంగా వ్యతిరేక విమర్శలు చేశారు. శ్రీశ్రీ ఇంకా సుదీర్ఘ సమాసాలు తగ్గించాలని, సంస్కృతం ఎక్కువైందని, అనుకరణ వద్దని' స్పష్టం చేశాడు కొంపెల్ల. అప్పటికి శ్రీశ్రీ... కృష్ణశాస్త్రి విశ్వనాథల ప్రభావంలో కొట్టుకు పోతున్న వేళలో శ్రీశ్రీలో...సొంతగొంతుక కావాలన్న స్పృహను పటిష్ఠ పరిచింది కొంపెల్ల సద్విమర్శనే.

ఆ విమర్శల వల్లనే కలిసి వీరిద్దరు విడిపోని స్నేహితులు అయ్యారు. ఆప్త మిత్రులయ్యారు. అప్పటి నుంచి 1937లో కొంపెల్ల మరణించేవరకూ వారిద్దరి స్నేహం కొనసాగింది. భావ కవితను పల్లెత్తుమాటంటే భరించలేని రోజులలో శ్రీ శ్రీ 'సుప్తాస్థికలు' కవిత రాసారు. దాన్ని 'భారతి'కి పంపిస్తే అది తిరుగు టపాలో ఇంటికి చేరింది. పంపేసింది. కవితాధోరణిని మార్చడానికి తాను సిద్ధంగా ఉన్నా– కొత్త భావాన్ని స్వీకరించడానికి ఎవరూ సిద్ధంగా లేరని శ్రీశ్రీ గ్రహించారు. శ్రీశ్రీకి ఏదో తపన. నవీన రీతితో గీతిక రాయాలని... దానికి వేగాన్నిచ్చింది కొంపెల్ల సాహిత్యం: ఉత్తేజాన్నిచ్చింది ఉదయినిలో జయభేరి ప్రచురణం. కొత్త బాణీలు రాస్తే ఎవరూ అచ్చు వేయరన్న దిగులును శ్రీశ్రీకి



పోగొట్టినవారు కొంపెల్ల. శ్రీశ్రీకి, కొంపెల్లకు ఏ రకమైన భావసారూప్యత లేకున్నా వారి మధ్య స్నేహం మాత్రం చాలా చక్కగా కలిసి పోవడం విశేషం. శ్రీశ్రీ మహా ప్రస్థానాన్ని అంకితమిస్తూ ఇతని గురించి కొంపెల్ల జనార్ధనరావు కోసం కవిత రాశారు.

కొంపెల్ల జనార్ధనరావు (1907 – 1937) ప్రముఖ భావకవి, నాటక రచయిత. అతడు 1906 ఏప్రిల్ 15న తూర్పు గోదావరి జిల్లా, కపిలేశ్వరపురం మండలం, మోడేకుర్రులో జన్మించారు. సరికొత్త సాహిత్యం సృష్టించాలన్న ఆవేశం ఆయనది. పుటం పెట్టిన బంగారంలాంటి కవితను కాంక్షించే తత్త్వమది. ఇరవై ఏళ్లు నిండకుండానే యూరోపియన్ సాహిత్యాన్ని మథించిన మేధస్సు ఆయనది. నాటి మేటి సాహిత్య పత్రిక 'భారతి'లో రెండు పదుల వయసులోనే ఉపసంపాదకుడిగా చేరి, శ్రీశ్రీని కాబోయే మహాకవిగా గుర్తించ గలిగిన గొప్ప పరిశీలకులు. పదునైన విమర్శలు చేయడంలో ఆయనకు ఆయనే సాటి. శ్రీశ్రీ, కొంపెల్ల మనసులు కలిసిన ఇద్దరూ కలిసి సాహిత్యమే సమస్తమూ అనుకొని తిండీ నిద్రా వదిలి ఎక్కడ వున్నారో ఎక్కడకు పోతున్నారో... తెలియని ఆవేశంతో మద్రానంతా తిరిగేవారు. హైకోర్ట్ బీచ్, రామకృష్ణ లంచ్ హెూం, అడయార్ కన్నెమురా లైబ్రరీ, పరశువాకం ఎగ్మూర్ వీధుల్లో సంచరించే వారు. విశాఖపట్నం లోని 'కవితా సమితి' ద్వారా పురిపండా అప్పలస్వామి సాహచర్యంతో మల్లంపల్లి సోమశేఖర శర్మ ప్రేరణతో భారతి పత్రికలో చేరాడు. భారతి, ఆంధ్రపత్రిక, సుభాషిణి మొదలైన పత్రికలలో దాదాపు 25 కవితా ఖండికలను భావ కవితారీతిలో ప్రచురించాడు. బసవరాజు అప్పారావు 'ఆంధ్ర కవిత్వ చరిత్ర కృష్ణూస్త్రి 'ప్రవాసం, ఊర్వశి' తల్లావఝుల 'అవేదన' లాంటి గ్రంథాల్ని చీల్చి చెండాడే వాడు కొంపెల్ల. స్థానం నరసింహా రావంతటి గొప్ప నటుడి సత్యభామ నటన తేలిపోయిందని ధైర్యంగా ప్రకటించినవాడు కొంపెల్ల. 1934 డిసెంబరులో ఉదయిని అనే ద్వైమాసిక సాహిత్య పత్రికను వెలువరించడం ప్రారంభించాడు. ఇతడు 'తాన్ సేన్', 'తెలుగు' అనే నాటికలు రచించాడు. ఒక గొప్పస్థాయి పత్రికగా 'ఉదయిని' ఉదయించింది. 1934 డిసెంబర్ తొలి సంచిక కొంగొత్త 'కిరణాలు' ప్రసరించింది.' నేను సైతం ప్రపంచాగ్నికి' అంటూ విప్లవాత్మక పంథాలో రాసిన శ్రీశ్రీ కవితను ముద్రించాడు. ఇది నిజంగా శ్రీశ్రీకి కొండంత అండగా నిలిచి, ధైర్యాన్నిచ్చిన నేపథ్యం. ఉదయిని అనే సాహితీ పత్రికకు సంపాదకత్వం వహించిన కొంపెల్ల... దేవులపల్లి కృష్ణశాస్త్రి, రాయప్రోలు సుబ్బారావు, నోరి నరసింహాశాస్త్రి, దామెర రాజగోపాలరావు, ముద్దుకృష్ణ, చింతా దీక్షితులు, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, చలం, నేలటూరి వెంకట రమణయ్య, శ్రీరంగం శ్రీనివాసరావు, కొండేపూడి సుబ్బారావు, అడివి బాపిరాజు, తెలికిచెర్ల కృష్ణమూర్తి, కవికొండల వెంకటరావు, కొమఱ్ఱాజు వినాయకరావు, కందుకూరి రామభద్రరావు, దువ్వూరి రామిరెడ్డి, శ్రీపాద గోపాల కృష్ణమూర్తి, పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వెంకటేశ్వరరావు, కొడాలి ఆంజనేయులు, కరుణకుమార, వెంపటి నాగభూషణం, పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు, ఆచంట జానకీరాం, కొంపెల్ల జనార్ధనరావు మొదలైనవారి రచనలను ప్రచురించారు. ఉదయిని సాహిత్య పత్రికను ఆయన ద్వై మాసిక పత్రికగా ఆరు సంచికల కన్నా వెలువరించ లేకపోయారు. సాహిత్యానికి ప్రజాభిమానం సంపాదించాలన్న గొప్ప ఆశయంతో అహర్నిశలు పనిచేసి పత్రికను కొనమని వాడవాడలా బిచ్చమెత్తారు. ముద్రణ ఖర్చులు కొంపెల్ల ఇవ్వలేక పోవడంతో ముద్రాపకుడు ఉదయిని ఏడో సంచికను చిత్తు కాగితాలుగా అమ్మేశారు. ఈ అఘాతం తట్టుకోలేక, అనారోగ్యం తీవ్రమై క్షయ వ్యాధితో దుర్భర దారిద్ర్యంలో దీనస్థితిలో ఆయన జూన్ 23, 1937 సంవత్సరంలో క్షయ వ్యాధితో కొంపెల్ల మరణించారు. ఈ 'మహా ప్రస్థానం' పుస్తకంలోని చాలా కవితలను శ్రీ శ్రీ 1930–40 మధ్య కాలంలో వ్రాసి, మహాప్రస్థానాన్ని శ్రీ శ్రీ ఆయన మిత్రుడు శ్రీ కొంపెల్ల జనార్ధనరావు గారికి అంకితం చేసారు. ఆ అంకిత వాక్యాలు కూడా కవితా రూపంలోనే స్వయంగా శ్రీ శ్రీ నే వ్రాశారు.

తలవంచుకు వెళ్ళిపోయావా, నేస్తం! సెలవంటూ ఈ లోకాన్ని వదిలి... తలపోసిన వేవీ కొనసాగక పోగా, పరివేదన బరువు బరువు కాగా, అటు చూస్తే, ఇటు చూస్తే ఎవరూ చిరునవ్వు, చేయూ తా ఇవ్వక... మురికితనం కరుకుతనం నీ సుకు మారపు హృదయానికి గాయం చేస్తే... అటు పోతే, ఇటు పోతే అంతా అనాదరణతో, అల క్ష్యంతో చూసి, ఒక్కణ్ణి చేసి వేధించారని, బాధించారని వెక్కి వెక్కి ఏడుస్తూ వెళ్ళిపోయావా, నేస్తం!

దొంగ లంజకొడుకు లసలే మెసలే ఈ ధూర్తలోకంలో నిలబడ జాలక తలవంచుకునే వెళ్ళిపోయావా, నేస్తం! చిరునవులనే పరిషేచన చేస్తూ... బరంపురంలో మనం ఇంకా నిన్న గాక మొన్న మాట్లాడుతున్నట్టే ఉంది! కాకినాడ నవ్య సాహిత్య పరిషత్తును కలకలలాడించిన నీ నవ్వు కనబడకుండా కరిగిపోయిందా ఇంతట్లోనే! విశాఖ పట్టణం వీధుల్లో మనం "ఉదయిని" సంచికలు పట్టుకు తిరగడం...ఎవరు దుఃఖించారులే నేస్తం! నువ్వు చనిపోతే, ఏదో నేనూ, ఆరుగురు స్నేహితులూ తప్ప... లేదు నేస్తం! లేదు... నీ ప్రాభవం మమ్మల్ని వదలలేదు.. నిరుత్సాహాన్ని జయించడం నీ వల్లనే నేర్చుకుంటున్నాము.. నీ సాహసం ఒక ఉదాహరణ.. నీ జీవితమే ఒరవడి.. నిన్న వదలిన పోరాటం నేడు అందుకొనక తప్పదు..

కావున ఈ నిరాశామయ లోకంలో కదనశంఖం పూరిస్తున్నాను.. ఇక్కడ నిలబడి నిన్ను ఇవాళ ఆవాహనం చేస్తున్నాను.. అందుకో ఈ చాచిన హస్తం.. ఆవేశించు నాలో.. ఇలా చూడు నీ కోసం.. ఇదే నా మహాప్రస్థానం..

# తెలుగు భాషకు దివాకర్ల ఎనలేని సేవలు

**వాకర్ల వేంకటావధాని జయంతి**

**అభినవ 'నన్నయ'లా భావించబడి, సంప్రదాయ సాహిత్యానికి అండగా నిలిచి, మహామహోపన్యాసకునిగా పేరొంది అధిక శిష్య సంపదను పొందిన సాహితీమూర్తి ఆచార్య దివాకర్ల వెంకటావధాని. దివాకర్ల వేంకటావధాని (జూన్ 23, 1911 – అక్టోబరు 21, 1986) పరిశోధకుడు, విమర్శకుడు.**



దివాకర్ల వంశంలో పరీధావి నామ సంవత్సరం, ఆషాఢ పౌర్ణమి నాడు ఆకుతీగపాడు గ్రామంలో అమ్మమ్మ ఇంట్లో జన్మించారు. జన్మనక్షత్రం మూల. హరితస గోత్రుడు. వెలనాటి వైదిక బ్రాహ్మణుడు. కృష్ణ యజుర్వేద శాఖకు చెందినవాడు. ఇతని తండ్రి పేరు సుందర రామయ్య, తల్లి పేరు వేంకమ్మ. పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి మండలం యండగండి ఇతని స్వగ్రామం. తిరుపతి వేంకట కవులలో ఒకరైన దివాకర్ల తిరుపతిశాస్త్రి ఆయన పినతండ్రి. దివాకర్ల వేంకటావధానికి ఒక తమ్ముడు, ముగ్గురు చెల్లెళ్లు. ఇతడే ఇంటికి పెద్దకొడుకు. బాల్యంలోనే ఇతని ప్రతిభాపాటవాలు వెలుగు చూశాయి. సహజ ధారణాశక్తితో చిన్నప్పుడే తిరుపతి వేంకటకవుల అవధాన పద్యాలను కంఠస్తం చేశారు. ఎనిమిదవ తరగతి చదివే సమయంలోనే ఆయన పద్యాలు భారతి మాసపత్రికలో ప్రచురితమయ్యాయి. ఇంట్లోనే తన తండ్రి వద్ద సంస్కృతం నేర్చుకున్నారు. రఘువంశం, ఆంధ్రనామ సంగ్రహం చదువుకున్నారు. తన గ్రామం యండగండిలో ఏడవ తరగతి వరకు చదివారు. ఆ తర్వాత ఉండిలో సంస్కృతం ప్రథమ భాషగా, తెలుగు ద్వితీయ భాషగా ఉన్నతపాఠశాల విద్య చదివారు. అనంతరం 1930–31లో బందరు హిందూ కళాశాలలో ఇంటరు చదివారు. ఆ సమయంలో విశ్వనాథ సత్యనారాయణ ఇంట్లో వుంటూ పేదరికం కారణంగా వారాలు చేసి చదువు కున్నారు. విశ్వనాథకు ప్రియశిష్యుడిగా వుండి అతడి ఏకవీర నవలను చెబుతుండగా దివాకర్ల వేంకటావధాని వ్రాసేవారు. విశ్వనాథ, కొడాలి వెంకట సుబ్బారావుల ప్రోద్బలంతో విశాఖ పట్టణం వెళ్లి ఆంధ్ర విశ్వ విద్యాలయంలో బి.ఏ. (ఆనర్సు) చేరారు. అక్కడ పింగళి లక్ష్మీకాంతం, మల్లాది సూర్యనారాయణ శాస్త్రి, గంటి జోగి సోమయాజి ఆయనకు గురువులు. పాటిబండ మాధవశర్మ ఇతని సహాధ్యాయి. బి.ఏ. తరువాత ధర్మవరం రామకృష్ణమాచార్యులు గురించి విమర్శావ్యాసం వ్రాసి ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి మొట్ట మొదటి ఎం.ఏ (ఆనర్సు) పట్టాను పొందారు. తెన్నేటి విశ్వనాథం దగ్గర ఆంగ్లభాషా పరిజ్ఞానం సంపాదించారు. 1942 ప్రాంతాలలో వేదాధ్యయనం మొదలు పెట్టి, మహావ్రత చయనులు వద్ద నమక చమకాలను, దశశాంతులు మొదలైన వాటిని వల్లెవేశారు. 1957లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో ఆంధ్ర వ్యాయారంభ దశ – నన్నయ భారతము అనే విషయంపై పరిశోధన చేసి పి.హెచ్.డి పట్టాను సాధించారు.

1934లో అప్పటి ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపకులపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ దివాకర్లను విశాఖపట్టణం లోని మిసెస్ ఏ.వి.ఎన్.కళాశాలలో తెలుగు పండితుడిగా నియమించారు. తరువాత పదోన్నతి పొంది అదే కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం బోర్డ్ ఆఫ్ స్టడీస్‌కు అధ్యక్షుడిగా నియమింప బడ్డారు. 1951లో హైదరాబాదులోని ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆంధ్రోపన్యాసకులుగా చేరారు. 1957లో రీడర్‌గా, 1964లో ప్రొఫెసర్‌గా, తెలుగు శాఖాధ్యక్షుడిగా పదోన్నతి పొందారు. 1974–1975ల మధ్య కాలంలో ఎమినెంట్ ప్రొఫెసర్‌గా, 1975 నుండి 1978 వరకు యు.జి.సి.ప్రొఫెసరుగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఇతడి పర్యవేక్షణలో 15మంది పి.హెచ్.డి, ఒకరు ఎం.ఫిల్ పట్టాలను పొందారు. ఇతని శిష్యగణంలో ఎం.కులశేఖరరావు, ఇరివెంటి కృష్ణమూర్తి, పి.యశోదారెడ్డి, సి.నారాయణరెడ్డి, ముద్దసాని రామిరెడ్డి మొదలైన వారు ఉన్నారు. దివాకర్ల నలభైకి మించి గ్రంథాలను రచించారు. వాటిలో పద్యకృతులు, వచన రచనలు, విమర్శలు, వ్యాఖ్యానాలు, అనువాదాలు, టీకాతాత్పర్యాలు ఉన్నాయి. ఖండవల్లి లక్ష్మీరంజనంతో కలిసి ఆంధ్ర మహాభారత సంశోధిత ముద్రణకు విపులమైన పీఠిక వ్రాశారు. తెలంగాణలోని మారుమూల గ్రామాలకు పిలవగానే వెళ్లి ఉపన్యాసాల ద్వారా అక్కడి ప్రజలకు తెలుగు భాషాసాహిత్య చైతన్యాన్ని కలిగించారు. అనేక కవిపండితుల గ్రంథాలకు చక్కని పీఠికలను, సమగ్ర సమీక్షలను అందించి వారిని ప్రోత్సహించారు. ఆయనకు అనేక సాహిత్య సంస్థలతో సంబంధం ఉండేది. వాటిలో ఆంధ్ర సారస్వత పరిషత్తు, యువభారతి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ, సంస్కృత భాషా ప్రచార సమితి, ఆర్ష విజ్ఞాన సమితి, సురభారతి, కళాస్రవంతి అనేవి కొన్ని. ఆయన ఉపన్యాసాలకు జనం వేలకొలది వచ్చేవారు. వసుచరితము గురించి ఇతడు ఉపన్యసిస్తుంటే శ్రోతలు వర్షంలో గొడుగులు పట్టుకుని నిలబడి ఉపన్యాసం విన్నారంటే ఇతని ఉపన్యాస కళ ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు. దివాకర్ల సుమారు 15 అవధానములు చేశారు. విద్యార్థిగా ఉన్నపుడు బందరు హిందూ కళాశాలలో మొదటి అవధానం చేశారు. తరువాత ఉండి, మొదటి ప్రపంచ తెలుగు మహా సభలలో (హైదరాబాదు), ఆకాశ వాణిలో, విద్యుత్‌సౌధ (హైదరాబాదు) లో, కాకినాడ తదితర ప్రాంతాలలో అవధానాలు నిర్వహించారు.

కళాప్రపూర్ణ –1977లో విద్యాసనాథ, కవిభూషణ బిరుదములను పొందారు. దివాకర్ల 1986లో భారతీయ విద్యాభవన్ ముంబై వారి చండీ యాగానికి వెళ్ళిన సందర్భంలో. అక్కడ జైన్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించు కున్నారు. ఆ సందర్భంలో ఆయనకు అధిక రక్తస్రావము జరిగి 1986, అక్టోబరు 21 తేదీన మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## యోగ

**తొలి యోగి శివుడు యోగులయోగి**
**పతంజలి యోగ సూత్రాల యోగి**
**యోగ సాధనల పుట్టిల్లు మనది**
**జగతికి ఆరోగ్య యోగం అందించింది**


**నమో యోగ మంత్రం సమ్మోహనం**
**విశ్వం విశ్వసించే మనయోగ ఈ దినం**
**ఉత్తరాయణ (జూన్ 21) దీర్ఘ దినం**
**అయింది ప్రపంచం యోగ దినం!**

**యోగ తో కలుగు శుభయోగం**
**యోగ ప్రసాదించు సకల కౌశల్యం**
**యోగ ఆధ్యాత్మిక, ఆది భౌతికం**
**యోగ ఒక దర్శనం, ఆది దైవికం!**

**అష్టాంగ మార్గం అనుసరించు**
**అరిషడ్వర్గాలను జయించు**
**చిత చింతల వ్యథలు తొలగించు**
**ఆయురారోగ్యాలు పెంపొందించు!**

**(జూన్ 21 యోగ దినోత్సవం)**

**పట్లోళ్ళ బక్కారెడ్డి**
**9705315250**



# వితంతువులకు మానవ హక్కులు వర్తించవా !

**(23 జూన్ "అంతర్జాతీయ వితంతువుల దినం" సందర్భంగా)**

అత్యాధునిక ఏఐ యుగంలో కూడా వితంతువుల పట్ల అమానవీయ వివక్ష కొనసాగుతోంది. వితంతువులు కూడా సాధారణ మానవులే అని, విధి విధించిన శాపంగా వారు తమ భర్తను కోల్పోయి, దుఃఖసీగరం మునిగినప్పటికీ, వారు చేసిన తప్పు ఏమీ లేదని తెలిసినా, ఈ పౌర సమాజం వితంతువును రెండవ శ్రేణి మహిళగా చూడడం, అడుగడుగునా ఆమెను అవమానపరచడం చూస్తున్నాం, నిశ్శబ్దంగా మన పని మనం చేస్తూ పోతున్నాం. మన ఇంట్లో వితంతువు ఉన్నట్లయితే, దురదృష్టవశాత్తు మన అమ్మే అయినా, మనం తనకు తగు ప్రాధాన్యం ఇవ్వకుండా, సంఘ బహిష్కరణ చేసినట్లుగా, పలు శుభకార్యాల్లో తెర వెనుక ఉండమని అవమానపరుస్తూ, నిత్యం తమను సాంప్రదాయాలు లేదా మూఢ విశ్వాసాల పేరున వెధిస్తూనే ఉన్నాం. తన అర్ధ భాగమైన జీవిత భాగస్వామిని కోల్పోయి అనంత దుఃఖంలో ఉన్న మహిళను మన ఆచార సాంప్రదాయాలు మరింత వేధించడం, అమానవీయంగా చూడడం జరుగుతుంది.



**వితంతువుల పట్ల ప్రపంచ స్థాయిలో వివక్ష :**
ప్రపంచవ్యాప్తంగా దాదాపు 285 మిలియన్ల వితంతువులు ఉండగా అందులో 1.36 మిలియన్ల బాల్య వితంతువులు ఉన్నారు. నాడు సతీసహగమనం ఓ భయంకర దురాచారం. వైధవ్యం పొందిన దురదృష్టవంతుల్లో అధిక శాతం పేదలు ఉన్నట్లు అంచనా. అధిక సంఖ్యలో వితంతువులు ఆర్థిక సమస్యలు, సామాజిన నిరాదరణలు, అర్థరహిత వివక్షలు, విద్యకు దూరం చేయడం, ఆస్తి హక్కును కల్పించకపోవడం, ఆరోగ్య భద్రత లేకపోవడం, భూమిలో హక్కును లాగేసుకోవడం, శుభకార్యాల్లో నిషేధించడం, తెల్ల చీరలు మాత్రమే కట్టమని నిబంధనలు పెట్టడం, బొట్టు కాటును లాక్కోవడం, చేతి గాజులను నిషేధించడం, దుర్వినియోగాలు ఎదుర్కోవడం, అనువంశిక హక్కులను కల్పించకపోవడం, ఎవరినీ దీవించే హక్కును హరించివేయడం లాంటి అమానవీయ దురాచారాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

**భారతంలో వితంతువుల పట్ల తీవ్ర వివక్ష:**
నాడు చిన్నతనంలోనే పెళ్ళి పీలెక్కించి, ముక్కుపచ్చలారని వయసులోనే వితంతువులుగా మిగిలిన కథల వెతలు ఎన్నో. మూఢాచార విషవలయంలో చిక్కి విలవిల్లాడుతున్న వితంతువులది ఒడువని దుఃఖం, తీరని వైధవ్య భారం. భారత్‌లో అత్యధికంగా పాండిచ్చెరి, పశ్చిమ బెంగాల్, ఏపీ రాష్ట్రాల్లో ఉండగా అత్యల్పంగా నాగాలాండ్, సిక్కింలలో ఉన్నారు. భారత వితంతువుల పట్ల సాంఘీక, ఆర్థిక, మానసిక వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. వితంతువుల పట్ల కొన్ని కఠిన నియమనిబంధనలు విధిస్తూ, వితంతువుల జీవితాల్లో కారు చీకట్లు కమ్మడం జరుగుతోంది. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడానికే కాకుండా పునర్వివాహం చేసుకోవడానికి సమాజం ఒప్పుకోవడం లేదు. వితంతువులు అపవిత్రులు, పౌర సమాజంలో అవమానాలు ఎదుర్కోవడం, దురదృష్టవంతులని ముద్ర వేసింది. వారసత్వ హక్కులను కాలరాస్తూ, తెర వెనుక నిలబడమని శాసిస్తున్నది నేటి అమానవీయ ఆధునిక సమాజం. బొట్టును చెరిపేయడం, తాళిని తెంపేయడం, తాళి మట్టెలను త్యాగం చేయడం, సిగలో పూదండలను నిషేధించడం, నలుగురితో తిరగకుండా నిర్బంధించడం, అందంగా కనబడడాన్ని ఓర్వకపోవడం, పసుపును నిషేధించడం, కొత్త దుస్తులు ధరించనివ్వకపోవడం, పండుగలకు దూరంగా పెట్టడం, ఆహార ఆంక్షలు విధించడం, చీదరించుకోవడం, వెట్టిచాకిరీ చేయించుకోవడం, కొన్ని వేళల్లో కోశాలను తొలగించడం, చీకటి గదిలో మగ్గిపోమ్మనడం, చేతి గాజుల్ని పగులగొట్టడం, దీవెనలు ఇవ్వవద్దంటూ శాసించడం లాంటి పలు అశాస్త్రీయ కట్టుబాట్లు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

రాజారామ్ మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం వారసులం కాలేమా !
వితంతువులకు తమ పిల్లల్ని పెంచే గురుతర బాధ్యతలు ఉంటాయని, కుటుంబానికి పెద్దగా నిలబడి తన సత్తాను చాటుకోవాలని ప్రోత్సహించడం మన కనీస కర్తవ్యం. సామాజిక అవగాహన, ఆర్థిక స్వావలంభన, సామాజిక మద్దత్తులను కల్పిస్తూ వితంతువులను దేశాభివృద్ధిలో భాగం చేద్దాం, ఆమె నుదుట ధైర్యమనే బొట్టుపెట్టి ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకుందాం. మనందరం రాజారామ్ మోహన్‌రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి వారసులమని రుజువు చేసుకోవడానికి వితంతువు పక్షపాతులుగా వారి జీవితాల్లో వెలుగుల్ని నింపుదాం, ఓ మహాద్భుత మహిళ లుగా తీర్చిదిద్దుదాం.

వైధవ్యం ఓ శాపమని, వితంతువుల జీవితాలు నరక ద్వారాలనే నాటి భావనలను చెరిపేసి, విధవలను కూడా సాటి మహిళలుగా చూసుకుందాం, వారి ముఖాల్లో చిరునవ్వుల సింధూరాన్ని అలంకరిద్దాం. వైవిధ్యం పొందిన మహిళకు మేమున్నామనే భరోసా కల్పించడం మన కర్తవ్యం. వితంతువులు ధైర్యాన్ని కూడగట్టుకొని చాదస్తపు దురాచారాలను దూగడపడుతూ, పురుషాధిక్య సమాజంపై ధిక్కార స్వరం వినిపించాలి, అవసరమైతే అపర భద్రకాళులు కావాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఆ మంత్రి పేరుతో సినిమా తీయాలని ఉంది: బాలకృష్ణ

**అమరావతి (నినాదం న్యూస్):** బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆసుపత్రి ఛైర్మెన్ నందమూరి బాలకృష్ణ, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, నారా బ్రాహ్మణి హాజరయ్యారు.ఈ సందర్భంగా హాస్పిటల్ ఛైర్మన్, నటుడు నందమూరి బాలకృష్ణ మాట్లాడు తూ.. తాను సింహా.. పేరుతో చాలా లు తీశాను అని.. కానీ ఇప్పుడు వైద్యారోగ్య శాఖ మంత్రి దామో దర రాజనర్సింహ పేరుతో ఒక తీయాలనుకుంటున్నానని బాలకృష్ణ అన్నారు.ఎన్టీఆర్, బసవతారకం పుణ్యదంపతుల రూపమే ఈ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ అని ఆయన అన్నారు. 2000 జూన్ 22న అటల్ బిహారీ




వాజపేయి ఈ హాస్పిటల్‌ను ప్రారంభించారని.. అప్పటి నుండి ఇప్పటి వరకు అందరి సహాయ సహకారాలతోనే ఈ హాస్పిటల్ ఇప్పుడు ఈ స్థాయికి వచ్చిందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ వెయ్యి పడకలతో హాస్పిటల్ నిర్మించబోతున్నామని బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఇక తర్వాత వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. ఈ హాస్పిటల్ విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామా రావు కల అని.. నందమూరి తారక రామారావు ప్రజల మనిషి అని చెప్పుకొచ్చారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రిగా ఆయన తెలుగు ప్రజలకు చేసిన సేవలు ఎన్నటికీ మరిచిపోలేనివని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.మరోవైపు నటుడు బాల కృష్ణతో తనకున్న అనుభంధాన్ని మంత్రి పంచుకున్నారు. తాను ఇప్పటి వరకు చాలా మందిని కలిశాను.. కానీ బాలకృష్ణ మాత్రం చాలా డిఫరెంట్ మనిషి అని ఆయన అన్నారు. సొసైటీ పట్ల కమిట్మెంట్‌తో ఉన్న హీరో బాలకృష్ణ అని మంత్రి అన్నారు. పేద, ధనిక, కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి బసవతారకం హాస్పిటల్ సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు.

## మధురై చేరుకున్న
# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

### -ఘన స్వాగతం పలికిన తమిళనాడు బీజేపీ చీఫ్!



**అమరావతి (నినాదం న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమిళనాడు పర్యటనకు వెళ్లారు. మధురైలోని మురుగ భక్తర్గళ్ మానాడులో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన మధ్యాహ్నం ఒంటిగంటకు ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు.అప్పటికే ఎయిర్‌పోర్టుకు వచ్చి వేచిఉన్న తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నైనార్ నాగేంద్రన్, తమిళనాడు అబ్జర్వర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, తమిళనాడు బీజేపీ నాయకులు పవన్ కల్యాణ్‌కు ఘనస్వాగతం పలికారు. వీరితో పాటు బిజెపి తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ చక్రవర్తి, రాష్ట్ర నాయకుడుశ్రీ అమర్ ప్రసాద్ రెడ్డి , మధురై జిల్లా అధ్యక్షులు శ్రీ మారి చక్రవర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ శ్రీనివాసన్, సీనియర్ రాజకీయ నాయకులు శ్రీ రాధాకృష్ణన్ తదితరులు కూడా పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికారు.కాగా పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ ముందుగా సాయంత్రం తిరుపర కుంద్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. అక్కడ స్వామి వారిని దర్శించుకుంటారు. తర్వాత అమ్మ తిడల్ ప్రాంగణంలో మానాడులో పాల్గొంటారు.

# ఆమెను ఆదర్శ వివాహం చేసుకున్నాడు

### -ఆ ఒక్క కారణంతో అంతమొందించాడు

**అమరావతి (నినాదం న్యూస్):** గుంటూరులోని గోరీల దొడ్డికి చెందిన రాజు మిర్చి యార్డులో హమాలీగా పనిచేస్తుంటాడు. పదిహేనేళ్ల క్రితం రఘురామ్ నగర్‌కు చెందిన లక్ష్మిని ప్రేమించాడు.ఆమెనే పెళ్లి చేసుకుంటానని పంతం పట్టాడు. అయితే ఆమెకు అప్పటికే వివాహం అయింది. మొదటి భర్తతో విబేధాల నేపథ్యంలో విడాకులు తీసుకుంది. అప్పటికే ఆమెకు ఇద్దరు పిల్లలున్నారు. అయినా లక్ష్మిని వివాహం చేసుకునేందుకు రాజు ముందుకొచ్చాడు. వీరిద్దరి పరిచయం కూడా హైదరాబాద్‌లో ఒక ప్రవేటు కంపెనీలో పనిచేస్తుండగా మొదలైంది. రాజును



నమ్మిన లక్ష్మి అతన్ని వివాహం చేసుకుంది. అప్పటి నుంచి ఇద్దరూ గుంటూరులోనే ఉంటున్నారు. లక్ష్మి కొడుకు టెక్నీషియన్‌గా పనిచేస్తుండగా.. కుమార్తె అకౌంటెంట్‌గా పనిచేస్తుంది. అయితే కొన్నేళ్లుగా రాజు%%. లక్ష్మీ మధ్య విబేధాలు మొదలయ్యాయి.. లక్ష్మి ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న రాజు ఆమెను తరుచూ కొడుతుండేవాడు. పిల్లలిద్దరూ పని చేస్తుండటంతో రాజు పని మానేశాడు. లక్ష్మిని పనిలోకి వెళ్లకుండా కట్టడి చేశాడు. అయినప్పటికీ అనుమానం తీర లేదు.శనివారం పిల్లలిద్దరూ పనిలోకి వెళ్లిన తర్వాత లక్ష్మీతో రాజు ఘర్షణ పడ్డాడు. కోపంతో ఆమెపై కత్తితో దాడి చేసి గొంతు కోశాడు. ఆ తర్వాత రాజు కూడా గొంతు కోసుకున్నాడు. అయితే కొద్దిసేపటి తర్వాత కుమార్తె లక్ష్మికి ఫోన్ చేయగా మూలుగులు వినిపించాయి. దీంతో వెంటనే ఆమె తన అన్నకు ఫోన్ చేసి ఇంటికి రమ్మని చెప్పింది. పిల్లలిద్దరూ ఇంటికి వచ్చే సరికి తల్లిదండ్రులిద్దరూ రక్తపు మడుగులో పడి ఉన్నారు.లక్ష్మి అప్పటికే చనిపోగా, రాజు కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. వెంటనే రాజును ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రాజు జిజిహెచ్ లో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అప్పుడే కళకళలాడుతున్న రిజర్వాయర్లు..!


**అమరావతి (నినాదం న్యూస్):** ఈ ఏడాది రైతులకు రిజర్వాయర్లు భరోసా ఇస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభంలోనే ఇంకా ఋతుపవనాలు ప్రారంభం కాకముందే ప్రధాన రిజర్వాయర్లలోకి వరద నీరు రావడం పట్ల ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భరోసా వచ్చినట్లుగా ఫీల్ అవుతున్నారు. సీమ రైతులకు అత్యంత కీలకంగా ఉన్న కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ ఇప్పటికే 50 శాతం నిండింది. డ్యాం గేట్ల నాణ్యత పై నిపుణులు ఆందోళన వ్యక్తం చేయడం, 80 టీఎంసీలకు మించి నీటి నిలువ చేయవద్దని ఆదేశాలు ఇవ్వడంతో రైతుల్లో ఆందోళన చెందారు. 105 టీఎంసీల సామర్థ్యం ఉన్న తుంగభద్ర డ్యామ్ లో గేట్ల సామర్థ్యం తగ్గడంతో 80 టీఎంసీలకే పరిమితం చేయాలని నిర్ణయించారు.దీంతో ఆయకట్టు కూడా తగ్గుతుందేమో అని ఆందోళన వ్యక్తం అవుతుంది. అయినప్పటికీ చాలా ముందుగానే ప్రాజెక్టులోకి నీరు రావడం, అతి త్వరలోనే పంటలకు నీటి విడుదలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉండటంతో రైతులలో ఈసారి పంటలకు భరోసా వచ్చినట్లయినది. అదే



విధంగా మరో ప్రధాన శ్రీశైలం రిజర్వాయర్ లోకి కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. కృష్ణ పరివాహక జూరాల ప్రాజెక్టు నుంచి 58,372 క్యూసెక్కులు, తుంగభద్రా నది నుంచి మరో 2200 క్యూసెక్కులు.. మొత్తం ఈ రోజు 60,587 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చి చేరుతుంది. దీంతో డ్యాం నీటిమట్టం కూడా పెరుగుతోంది.215 టీఎంసీల సామర్థ్యం ఉన్న శ్రీశైలం రిజర్వాయర్ ప్రస్తుతం 90 టీఎంసీలతో కళకళలాడుతోంది. శ్రీశైలం రిజర్వాయర్ 854 లెవెల్ దాటడంతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటి విడుదలకు మార్గం సుగమం అయింది. ఎగువ నుంచి నీటి ప్రవాహం కొనసాగుతూ ఉండటంతో ఇక సాగు తాగు నీటికి భరోసా వచ్చినట్లే. అయితే విద్యుత్ ఉత్పత్తి చేయాలంటే మరికొన్ని రోజులు వరద ప్రవాహం కొనసాగాల్సిందే. ఏది ఏమైనాప్పటికీ అటు తుంగభద్ర ఇటు కృష్ణా నదిలో నుంచి వరద ప్రవాహం ఖరీఫ్ ఆరంభంలోనే ప్రధాన ప్రాజెక్టులకు నీరు రావడం పట్ల రైతులు సంతోషంగా ఉన్నారు.

# అలర్ట్.. ఈ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షాలు

**అమరావతి (నినాదం న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసా గుతోంది.. కొన్ని చోట్ల వర్షాలు కురుస్తుంటే.. మరోవైపు సూర్యుడు సైతం సెగలు కక్కలు కక్కుతున్నాడు.. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది..రుతుపవనాలు, ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణలో పశ్చిమ, నైరుతి దిక్కుల గాలులు వీస్తున్నాయని.. వీటి ప్రభావంతో వచ్చే రెండు రోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం, సోమవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది.ఆదివారం తెలంగాణ లోని ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్,




హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**ఉష్ణోగ్రతలు:** ఈ రోజు తెలంగాణలోని ఖమ్మంలో గరిష్టంగా 38, మహబూబ్ నగర్‌లో కనిష్టంగా 32 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

**ఆంధ్రా వెదర్ రిపోర్ట్..**
ఏపీలో కూడా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరిలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూగో, పగో, ఏలూరు, కృష్ణా,, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# ఇంటికి చేరే లోపే మృత్యువు కబళించింది

**అమరావతి (నినాదం న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కల్ రోడ్డు పల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా దూసుకెళ్లిన కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది.ఘటనలో కారులో మంటలు వ్యాపించి.. పూర్తిగా దగ్ధమైంది. కారులో ప్రయాణిస్తున్న సిద్దయ్య (ఎక్స్-సర్వీస్ మెన్), ఆయన భార్య జ్యోతిలక్ష్మి మంటల్లో చిక్కుకొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వెనుక సీట్లలో ఉన్న వారి పిల్లలను స్థానికులు గమనించి.. బయటకు లాగి రక్షించారు. వారిని తిరుపతి స్విమ్స్‌కు తరలించారు.సిద్దయ్య, జ్యోతిలక్ష్మి గుడిపాల మండలం కుప్పిగానిపల్లికి చెందినవారు. సిద్దయ్య వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రైవేట్ సెక్యూరిటీగా పనిచేస్తున్నారు. ఆదివారం ఆయన పుట్టిన రోజు కావడంతో కుటుంబంతో



కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. దంపతుల కుమారుడు గిరిసాయికి తీవ్ర గాయాలు అవ్వడంతో.. తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి నుంచి వేలూరు సీఎంసీకి తరలించారు.కుమార్తె గాయత్రికి కాలు విరగడంతో చికిత్స అందిస్తున్నారు.ఈ దారుణ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. కుటుంబంలో ఇద్దరిని కోల్పోవడంతో వారి సన్నిహితులు విషాదంలో మునిగిపోయారు. చెవిరెడ్డి కుటుంబసభ్యులు కూడా ఘటన స్థలానికి చేరుకొని బాధితులను ఓదార్చే ప్రయత్నం చేశారు.

# విశాఖ యోగాంధ్ర కార్యక్రమానికి గిన్నిస్ రికార్డు

**అమరావతి (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర-2025 కార్యక్రమం రికార్డు సృష్టించి ంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 3.01లక్షల మందితో విశాఖలోని ఆర్కే బీచ్‌లో నిర్వహించిన యోగాంధ్ర 2025 కార్యక్రమం గిన్నిస్ రికార్డు వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది.గతంలో గుజరాత్ పేరు మీద ఉన్న ఈ రికార్డును ఆంధ్రప్రదేశ్ బ్రేక్ చేసింది. ఇదే కాకుండా ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన విద్యార్థుల చేసిన సూర్య నమస్కారాలకు గాను మరో గిన్నిస్ రికార్డు లభించింది.అయితే యోగాను ఒక జీవన విధానంగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రధాని మోదీ ప్రశంసించారు. మోగా డే సందర్భంగా విశాఖపట్నంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ చేశారు. ఏపీ ప్రజలు యోగాను




తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకునే ఉద్యమాన్ని బలోపేతం చేసిన తీరు అభినందనీ యమని ఆయన పేర్కొన్నారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో తాను కూడా పాల్గొన్నా నని.. ఈ కార్యక్రమం అనేక మందిని మంచి ఆరోగ్యం, శ్రేయస్సు దిశగా తీసుకెళ్తుందని ప్రధాని మోదీ తెలిపారు.నిత్యం యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుప డుతుందని ఆయన తెలిపారు. ఇది ప్రజల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. ప్రజలందరూ యోగాను తమ జీవితంలో భాగంగా చేసుకొని నిత్యం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు.

# లిక్కర్ స్కామ్ కేసులో దర్యాప్తు ముమ్మరం..

**అమరావతి (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. అన్ని లింకులపై ఫోకస్ పెట్టిన సిట్.. అనుమానితులందరిపైనా ప్రత్యేక దృష్టి పెట్టింది.డౌట్ వస్తే చాలు ఫోకస్ చేస్తోంది. అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్టుతో సిట్ దూకుడు పెంచింది. ఇందులో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వైసీపీ నేతల ప్రమేయం కాకరేపుతోంది.. లిక్కర్ కేసులో చిత్తూరు జిల్లాకున్న అన్ని మూలాలను వెతుకుతోంది సిట్.. ఈ క్రమంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సన్నిహితులు ముగ్గురి కోసం గాలిస్తుండటం.. చిత్తూరు జిల్లా పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే లిక్కర్ కేసు ఎఫ్ఐఆర్‌లో ఏ4 గా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పేరుండగా.. ఈ కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఈ నెల 17న సిట్ అరెస్టు చేసింది. ఏ38 గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉండగా ఏ 39 గా చెవిరెడ్డి తనయుడు చంద్రగిరి వైసీపీ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పై కూడా సిట్ కేసు నమోదు చేసింది.

# శ్రీశైలంలో లభ్యమైన రాగి రేకుల శాసనాలు

**అమరావతి (నినాదం న్యూస్):** నంద్యాల జిల్లాలోని శ్రీశైలంలో 2021లో లభ్యమైన రాగి రేకుల శాసనాలు ఆసక్తికర సమాచారాన్ని తెలియజేశాయి. భారత పురావస్తుశాఖ శాసనాల అధ్యయన విభాగం సంచాలకుడు మునిరత్నంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఈ శాసనాల్లో తోకచుక్కలు, ఉల్కాపాతానికి సంబంధించిన విశేషాలు ఉండటాన్ని గుర్తించారు.ప్రతి 72-80 ఏళ్లలో భారీ





సంఖ్యలో ప్రకాశవంతమైన తోకచుక్కలు పడడం, ఉల్కాపాతాలు సంభవించడం సాధారణమని శాసనాలు సూచిస్తున్నాయి. పురాతన కాలంలో ఈ ప్రకృతి సంఘటనలపై విపత్తుల భయం ఉండేదట. 1456లో విజయనగర రాజ్యంలో తోకచుక్కలు పడతాయన్న అంచనాలు భయాందోళనలకు దారితీశాయి.ఆ సమయంలో విజయనగర రాజు మల్లికార్జున, తోకచుక్కల ప్రభావాన్ని నివారించేందుకు శ్రీశైలంలో భారీ స్థాయిలో శాంతి హోమం నిర్వహించారు. ఈ పూజలు విజయవంతమయ్యాయని విశ్వసించిన రాజు.. తన సామ్రాజ్యంలో తోకచుక్కల ప్రభావం లేకపోవడం పట్ల సంతృప్తి చెందాడు. శాంతి హోమంలో ముఖ్యపాత్ర పోషించిన లింగనార్య అనే వేద పండితుడికి, రాజు సింగపుర అనే గ్రామాన్ని దానం ఇచ్చారు. లింగనార్య ఖగోళశాస్త్రంలో ప్రావీణ్యం ఉన్న వేద పండితుడని శాసనాలు తెలియజేస్తున్నాయి.రాజు మల్లికార్జున ఈ విశేషాలను సంస్కృతం, నాగరి భాషల్లో రాగి రేకులపై శాసనాలుగా రాయించారని అధికారులు తెలిపారు. 2021లో వెలుగుచూసిన ఈ రాగి శాసనాలు పురాతన ఖగోళ విజ్ఞానాన్ని తెలియజేస్తున్నా యి. ఈ వివరాలు విజయనగర సామ్రాజ్యంలో ఖగోళచరిత్ర, ఆధ్యాత్మిక చర్యల ప్రాముఖ్యతను చాటిచెబుతున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో విలసిల్లుతున్న శక్తి పీఠాలు




దక్షయజ్ఞంలో అగ్నిలో దూకిన సతీదేవి శరీరాన్ని చేతుల్లో పట్టుకొని విలపిస్తూ పరమశివుడు భారత ఖండం అంత తిరుగుతున్న సమయంలో ఆ జన్మంతా శరీర భాగాలు ఒక్కోచోట పడతాయి.అవే అష్టాదశ శక్తి పీఠాలుగా వెలిసాయి. నిజానికి ఇవి మొత్తం 108. వాటిలో అతి ముఖ్యమైన 18 ఉన్నాయి. వాటిలో నాలుగు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నాయి.భ్రమరాంబిక ఆలయం కూడా అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటి. ఇది నంద్యాల జిల్లాలోని శ్రీశైలంలో ఉంది. ఇది ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతం. అప్పట్లో ఆధ్యాత్మిక గురువు ఆదిశంకరాచార్యులు ఈ ఆలయాన్ని సందర్శించారని, ఇక్కడ శివానంద లహరిని రచించారని చెబుతారు.పురుహూతిక దేవి ఆలయం ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలోని పిఠాపురంలో కుక్కుటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉంది. కుక్కుటేశ్వర స్వామి ఆలయంలోకి ప్రవేశించగానే మనకు పాదగయ సరోవరం అని పిలువబడే ఒక కొలను కనిపిస్తుంది. ఇక్కడ పితృదేవతల పూజలు చేస్తారు.మాణిక్యాంబ దేవి ఆలయం అష్టాదశ శక్తి





పీఠాలలో ఒకటి. ఇది కోనసీమ జిల్లాలోనూ ద్రాక్షారామంలో ఈ దేవి కొలువై ఉంది. ద్రాక్షారామం ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు ఆరామ క్షేత్రాలలో ఒకటి. మిగిలిన నాలుగు కుమారరామ, క్షీరారామ, భీమారామ, అమరారామ ఆలయాలు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న శక్తి పీఠాల్లో ఒకటి అలంపూర్ జోగులాంబ ఆలయం. ఇది తెలంగాణాలోని జోగులాంబ గద్వాల జిల్లాలో ఉంది. ఈ శక్తి పీఠం పాత దేవాలయం 14వ శతాబ్దంలో బహమనీ సుల్తానులచే ధ్వంసం చేయబడింది. ఆమె రెండు శక్తి చండి, ముండి విగ్రహాలు రక్షించబడ్డాయి.





## ఘనంగా వరసిద్ధి వినాయక మందిరం 8వ వార్షికోత్సవం



వైరా, జూన్ 22 (నినాదం న్యూస్): వైరా మున్సిపాలిటీ పరిధిలోని కె వి సి ఎం డిగ్రీ కాలేజ్ దగ్గరలోని వరసిద్ధి వినాయక మందిరం లో ఎనిమిదో వార్షికోత్సవం అత్యంత ఘనంగా భక్తుల మధ్య నిర్వహించడం జరిగింది. ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామివారికి పంచామృత నవరసపల అభిషేకాలు గోపూజలు నిర్వహించారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం మందిరంలో శ్రీ వాసవి నటరాజ బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు మహా అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు రెండు వేల మందికి పైగా అన్న ప్రసాదం స్వీకరించారు. అన్న ప్రసాద కార్యక్రమాన్ని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, ఏపూరి రాజారావు, కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు. అనంతరం మందిరంలో భగవద్గీత కంఠస్థ పోటీల్లో బంగారు పతనం సాధించిన మహిళలను మందిర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య, సెక్రెటరీ రంగా సత్యనారాయణ, షిరిడి సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్, మాదినేని దుర్గాప్రసాద్, రాయపూడి వెంకటేష్, నల్లమోతు లక్ష్మీనారాయణ,కట్ల సురేష్, పుప్పాలవెంకటేశ్వర్లు, రేచర్ల నాగేశ్వరరావు, కట్ల శ్రీకాంత్, పాశంశ్యామ్రేచర్ల పుల్లయ్య, రాయపూడిరజిని, వేములపణి, రాయపూడి ఉష, చింత నిప్పు సంధ్య, మరియు వాసవి నటరాజ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలు

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్
- షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ
- ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేత





నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) : పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాతో కలిసి 572 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ఇంద్రపూర్ లోని నగర యాదవ సంఘంలో 261 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సభ్యులు షబ్బీర్ అలీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ అసంబద్ధ పాలన కారణంగా తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆక్షేపించారు. రూ. 7.50 లక్షల కోట్ల అప్పులపై తమ ప్రభుత్వం ప్రతి నెల రూ. 6500వేల కోట్లు వడ్డీ కింద చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంటగ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో మొదటి విడతగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇంటి స్థలాలు కలిగిన పేద కుటుంబాల వారు ముందుకు వస్తే, అర్హత కలిగిన వారందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందని వివరించారు. ఇల్లు మంజూరు కోసం ప్రజలు ఎవరు కూడా దళారులను ఆశ్రయించవద్దని, ఎవ్వరికీ నయా పైసా ఇవ్వకూడదని సూచించారు. పార్టీలకు అతీతంగా, పూర్తి పారదర్శకంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా మంజూరు చేస్తామని భరోసా కల్పించారు. ప్రస్తుతం మంజూరీ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వ తోడ్పాటుతో త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని హితవు పలికారు. కాగా, నగరంలో సొంత స్థలాలు లేని నిరుపేదల కోసం ప్రభుత్వ పరంగా అన్ని వసతులతో కూడిన ఇందిరమ్మ కాలనీలు నిర్మించేందుకు అనువైన ప్రాంతాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

## షబ్బీర్ అలీ, మహేశ్ కుమార్‌లను కలిసిన కలెక్టర్





నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) : నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆదివారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు బి. మహేశ్ కుమార్ గౌడ్ లతో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి భేటీ అయ్యారు. రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహం వద్ద వారికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లతో కలెక్టర్ భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. జిల్లా ప్రగతికి చేపట్టాల్సిన చర్యలు, కొత్త పరిశ్రమల స్థాపనకు అందుబాటులో ఉన్న అవకాశాలు తదితర విషయాలపై పరస్పరం తమ అభిప్రాయాలు పంచుకున్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికార యంత్రాంగం చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందేలా చూస్తామని షబ్బీర్ అలీ, మహేశ్ కుమార్ గౌడ్ లు తెలిపారు. ఈ భేటీలో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా ఛైర్మన్ కేశ వేణు, సహకార యునియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ చైర్మన్ దిలీప్ కుమార్ ఉన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత

- మాదకద్రవ్యాలు కలిగి ఉండటం చట్టరీత్యా నేరం
- దుర్గా కంపెనీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించిన డీఎస్పీ





మణుగూరు, జూన్ 22 (నినాదం న్యూస్): సమాజంలో యువత జులైగా తిరుగుతూ సరదాగా గడుపుతూ ఎంజాయ్ చేసేందుకు డ్రగ్స్ వాడటం చాలా ప్రమాదకరమని స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థలో పనిచేస్తున్న దుర్గా కంపెనీలో కార్మికులతో డ్రగ్స్ నిరోధ సమావేశం నిర్వహించారు. పని పాట లేకుండా తిరిగే యువకులు గంజాయి పై ఎక్కువగా మక్కువ చూపుతూ ఆకర్షితులు అవుతున్నారని ఆయన అన్నారు. డ్రగ్స్ గంజాయి వాడకంతో మనిషి ఆయుష్ కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. డ్రగ్స్ వాడకంపై ప్రైవేట్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు కూడా మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని వీటిని సాధ్యమైనంత త్వరగా విడనాడాలని ఆయన అన్నారు. మత్తు పదార్థాలు డ్రగ్స్ వినియోగం వలన మనిషి శరీరము బలహీనపడి మెదడు నరాలు దెబ్బతిని మనిషి ఆరోగ్యం పూర్తిగా దెబ్బ తినే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మత్తు పదార్థాలు కేవలం మనిషి మెదడు నరాలపై ఎక్కువ ప్రభావం చూపుతుందని వైద్య నిపుణుల ద్వారా నివేదికలు వెల్లడిస్తున్నాయని ఆయన అన్నారు. నిత్యం కష్టించి పనిచేసే కార్మికులు మత్తు పదార్థాలు వాడకంతో వారి జీవితాలు వారి కుటుంబ పరిస్థితులు ఆగమ గోచరంగా మారే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. డ్రగ్స్ గాని గంజాయి లాంటి మత్తుపదార్థాలు కలిగి ఉన్న సరఫరా చేసిన మత్తుపదార్థాలు వినియోగించిన చట్టంలో తీవ్రమైన నేరంగా పరిగణిస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రైవేట్ కంపెనీలలో పనిచేస్తూ మత్తు పదార్థాలు వినియోగిస్తే సింగరేణి గను లోప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అలాగే రోడ్డు మీద నడిచే ప్రయాణికులు కూడా రక్షణ కరువవుతుందని ఆయన హెచ్చరించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు కూడా ఈ డ్రగ్స్ మత్తుపదార్థాలు మరియు మద్యం సేవించడం అసాంఘిక కార్యకలాపాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని ఆయన అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో కార్మికులు సంస్థ యాజమాన్యం సమిష్టి కృషితో డ్రగ్స్ ను నిర్మూలించాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడి ఎంతోమంది యువకులు బలైపోతున్నారని ఎన్ని కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దుర్గ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యం అంతగా విధులు నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం దుర్గా కంపెనీ కార్మికులతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని డిఎస్పి రవీంద్రరెడ్డి నిర్వహించారు. నేటి సమాజంలో మత్తుపదార్థాలు మద్యం గంజాయి లాంటి మత్తు పదార్థాలు అలవాటు పడిన యువత మహిళలపై నేరాలకు పాల్పడుతూ అలజడులు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయడం టూ వీలర్ నడపడం తదితర కార్యక్రమాల్లో పాల్గొనే యువతుని ఉక్కుపాదంతో అణిచి వేస్తామని ఆయన హెచ్చరించారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం





- పోలీస్ కమిషనర్ సాయిచైతన్య

నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) : పోలీసుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని పోలీస్ మైదానంలో అన్ని విభాగాలైన నిజామాబాద్ సబ్ డివిజన్, ఆర్మూర్ సబ్ డివిజన్, బోధన్ సబ్ డివిజన్, ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం , అలైడ్ బ్రాంచులు, హెూమ్ గార్డ్స్ విభాగాల మధ్య పోలీస్ క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ప్రజా రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తూ ఎంతో ఒత్తిడికి గురవుతు , క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. స్పోర్ట్స్ లో పాల్గొని రిఫ్రెష్ అయిన పోలీసులు తిరిగి మరింత ఉత్సాహంతో విధుల్లో బాధ్యతలు నిర్వహించాలని అన్నారు. సమయం దొరికినప్పుడు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పోలీసులు ఉద్యోగ వృత్తిలో ఎంతో బిజీగా గడుపుతామని, క్రీడలు జీవితంలో మానసిక ఒత్తిడిలను తట్టుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో చాలా బాగా రాణిస్తున్నారని, క్రీడాకారులు అందరిలో స్కిల్స్ టాలెంట్ బాగా ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ప్రజల కోసం పనిచేయాలని, ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ముందుండాలని సూచించారు. రాబోయే రోజుల్లో నిజామాబాద్ కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ క్రికెట్ మ్యాచ్ రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాదు అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వా రెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ (ఏఆర్ ) రామ్ చందర్ రావ్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి , బోధన్ ఏసీపీ పి.శ్రీనివాస్ , ఆర్మూర్ ఏసీపీ జె.వెంకటేశ్వర్ రెడ్డి , సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల
# గెట్ టూ గెదర్



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) : నిజామాబాద్ కాకతీయ జూనియర్ కళాశాల 2002 2004 సిఇసి బ్యాచ్ విద్యార్థులు నో ప్లాస్టిక్ తో గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకుండా మోదుగ ఆకులు తో తయారుచేసిన ప్లేట్స్, జొన్న వ్యర్థాలతో తయారు చేసిన గ్లాసెస్, బ్యానర్ ప్లాస్టిక్ తో కాకుండా క్లాత్ బ్యానర్ ఇలా పర్యావరణానికి హాని కలిగించకుండా విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం



వైరా, జూన్ 22 (నినాదం న్యూస్): అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తుల పై కేసు నమోదు. మండలంలోని సిరిపురం గ్రామంలో గత రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు గ్రామ ప్రధాన కూడళ్లలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది. ఈ సంఘటన ఈరోజు గమనించిన కొందరు గ్రామస్తులు స్థానిక సభ్యుల దృష్టికి తీసుకురాగా స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు కందగట్ల నాగేశ్వరరావు మరియు కొందరు గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ సమైక్యతకు భంగం కలిగించే విధంగా పాటుపడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ధ్వంసం చేసిన అట్టి వ్యక్తులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఇటువంటి నీచానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించితగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై పి రామారావు తెలిపారు.

# యోగాతో మానసిక ఒత్తిడిని జయించవచ్చు

- 12(టి) కమాండింగ్ ఆఫీసర్ లెఫ్ట్‌నెంట్ కల్నల్ విష్ణు పి నయ్యర్
- ఎన్ సి సి 12 (టి ) బెటాలియన్ ఆధ్వర్యంలో యోగా డే



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) : అంతర్జాతీయ యోగా డే సందర్భంగా నిజామాబాద్ ఎన్ సి సి 12( టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి నయ్యర్ ఆధ్వర్యంలో స్థానిక సీఎస్ఐ మైదానంలో యోగ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని 17 కళాశాల, పాఠశాలల యూనిట్ విద్యార్థులు పాల్గొన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి నయ్యార్ మాట్లాడుతూ యోగ వల్ల మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చని యోగాను ప్రత్యేక సమయం అంటూ ఏమీ లేదని మన ప్రతిరోజు కార్యక్రమంలో దీనిని ఒక భాగంగా పెట్టుకొని సమయం కేటాయించి యోగ చేయాలని కోరారు. యోగ ఏకాగ్రతను పెంచుతుందని ఉద్యోగాలలో నిజ జీవితంలో ఇది మనకు తోడుపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎన్సిసి క్యాడెట్స్ తో యోగాసనాలను స్వయంగా చెపించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఓ కెప్టెన్ ఎం రాజేశ్వర్ మధుబాబు , రామస్వామి, ప్రమీల లు , బెటాలియన్ సిబ్బంది ,కేర్ టేకర్ పి ఏ స్టాఫ్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధాలు ప్రపంచశాంతికి విఘాతం కలిగిస్తాయి

- సిపిఎం నగర కార్యదర్శి సుజాత



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) : ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే దేశంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించగలమని, యుద్ధాలు ప్రపంచ దేశాల మధ్య ఉన్న శాంతికి వికాసం కలిగిస్తాయని సిపిఎం నగర కార్యదర్శి సుజాత అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ నుండి భగత్ సింగ్ చౌరస్తా వరకు పహల్గం ఉగ్రదాడిలో మరణించిన ప్రజలకు, వీర జవాన్లకు నివాళి అర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇంటిలిజెన్సీ విభాగం వైఫల్యం కారణంతో పహల్గాం ఉగ్రదాడి జరిగిందని దాదాపుగా 26 ప్రాణాలు కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ తో యుద్ధం చేయడానికి సిద్ధపడిన ప్రభుత్వం ఒక్క ఉగ్రవాదిని కూడా పట్టుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యంతోనే యుద్ధం ఆగిపోయిందని ప్రచారం జరుగుతుందని వాస్తవాలు దేశ ప్రజలకు తెలియాలంటే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టి ప్రధానమంత్రి మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. పహల్గాం ఉగ్రదాడి జరిగి ఇన్ని రోజులు గడిచిన కనీసం ఒక్కసారైనా మరణించిన కుటుంబాలను మోడీ పరామర్శించకపోవడం బాధాకరమని అన్నారు. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు అడిగితే మోడీ ఎందుకు భయపడుతున్నారని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేసిన కాశ్మీర్ కు వెళ్లకుండా బీహార్ బిజెపి ఎన్నికలపై ప్రచార సభలో మోడీ పాల్గొనడం చూస్తే ఉగ్రవాదుల దాడిని చూపించి సెంటిమెంట్తో ఓట్లు సంపాదించాలని చూస్తున్నట్లు కనపడుతుంది అధికారం మీద ఉన్న శ్రద్ధ దేశ ప్రజల పైన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే పహల్గం ఉగ్రదాడిలో అసువులు బాసిన వీర జవాన్ల మరియు చనిపోయిన దేశ పౌరుల కుటుంబాలను మోడీ కలిసి పరామర్శించాలని కోరారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం కోసం దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ప్రజలను కలుపుకొని ఎదురుకోవాలని కానీ ఈ పని చేయకుండా ఎంపీలను ప్రపంచ దేశాలకు పంపించి టూర్లు తిప్పడం వలన ఉగ్రవాదాన్ని రూపుమాపలేమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యురాలు అనిత, నగర కమిటీ సభ్యురాలు దీపిక , రేఖ, సత్యషీలా, అస్మిత, జ్యోతి, కళా, సునీత, రాజు, దినేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రేగడిమైలారం అనితకు డాక్టరేట్

- హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబసభ్యులు



కొడంగల్, జూన్ 22 (నినాదం న్యూస్): కొడంగల్ పట్టణ కేంద్రానికి సమీపంలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన చెవిటి అనిత డాక్టరేట్ పట్టా పొందారు. 'మిత్ర కవిత్వం-సమగ్ర పరిశీలన' అనే అంశంపై ఓయూ ప్రొఫెసర్ చింతకింది కాశీం పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుసేన్ ఆమెను అభినందించారు.నిరుపేద కుటుంబంలో జన్మించిన అనిత తెలంగాణ ఉద్యమంలో విమలక్క సారథ్యంలో జరిగిన సాంస్కృతిక బృందంలో చేరి ఉద్యమ పాటలు, సాహిత్యంపై మక్కువ పెంచుకుని, అదే సాహిత్యంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల గ్రామస్థులు,కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనిత ప్రస్తుతం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖలో పార్ట్ టైం అధ్యాపకురాలిగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎ.రవి, ఆర్ట్స్ కళాశాల ఫ్యాకల్టీ ఆఫ్ డీన్ కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ కె. అరుణప్రియ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. ప్రేమ్సాగర్, ఎస్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ పి. మద్దిలేటి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రశాంతి, తెలుగు శాఖ అధ్యా పకురాలు ఎం. ఆనంద్, ఎం. సత్యనారా యణరెడ్డి, నరసింహం, విమలక్క తదితరులు ఆమెను అభినందించారు.

# రైతుల భూముల్లో మట్టి మాయం

- భూములు చదును చేస్తానని, మట్టిని అమ్ముకున్న సర్పంచ్
- న్యాయం చేయాలని ధర్నా చేసిన రైతులు



చేవెళ్ల, జూన్ 22: (నినాదం న్యూస్): గ్రామాన్ని అభివృద్ధి చేసే గ్రామ సర్పంచే రైతుల భూముల్లో మట్టిమయం చేసి పేద రైతుల నోట్లో మట్టి కొట్టిన ఘటన షాబాద్ మండల పరిధిలోని పెద్ద వేడు గ్రామంలో వెలుగు చవి చూసింది. రైతుల భూములు చదును చేస్తానని చెప్పి..మట్టిని అమ్ముకున్నాడో మాజీ సర్పంచ్. దీంతో ఆదివారం బాధితులు ధర్నాకు దిగారు. రైతుల వివరాల ప్రకారం. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం పెద్దవీడు రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్లు 90 , 147లో 30 మంది దళిత రైతులకు చెందిన 100 ఎకరాల భూములు ఉన్నాయి. అయితే అవి కొంచె ఎత్తు పల్లాలుగా ఉండడాన్ని ఆసరాగా తీసుకున్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ భూములను లెవల్ చేస్తానని, ఇలా చేయగా వచ్చే మట్టిని ఇండస్ట్రియల్ కంపెనీకి తరలిస్తానని నమ్మించాడు. డబ్బులు కూడా ఇస్తానని హామీ ఇవ్వడంతో నమ్మిన రైతులు ఇందుకు అంగీకరించారు. కానీ, లెవల్ కాదుకగా... ఏకంగా గుంతలు కొట్టి మరీ మట్టిని అమ్ముకున్నాడు. కానీ, ఏండ్లు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదు. దీంతో ఆగ్రహానికి గురైన రైతులు ఆదివారం ఆయన ఇంటి ముందు టెంట్ వేసి ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ, వారు తమకు న్యాయం జరిగే వరకు ధర్నా విరమించేది లేదని తేల్చి చెప్పారు.

## శానిటేషన్ వర్కర్స్‌కి దుస్తులు పంపిణీ



కీసర, జూన్ 22, (నినాదం న్యూస్): మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి 16వ వార్డు నేతాజీ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ కి చీరలు, బట్టలు పంపిణీ చేసిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కేశవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- ప్రభుత్వ పదవులలో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్

రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, లేనిపక్షంలో బీసీల కోసం ఆమరణ నిరహార దీక్ష చేపడతానని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం ఎర్రవల్లి మండల కేంద్రంలో బీసీ పొలిటికల్ జెఎసి జోగులాంబ గద్వాల జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాచాల యుగంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందకపోయినా పార్టీ తరపున టికెట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, కానీ ఆచరణలో సాధ్యం కాదన్నారు. కేవలం ఒక అధికార పార్టీ మాత్రమే టికెట్లు ఇస్తే సరిపోదని, అలా చేస్తే ప్రతిపక్ష పార్టీలలో బలమైన నాయకుడు బరిలో ఉంటే బలయ్యేది బీసీ సామాజిక వర్గం నాయకులే అని అన్నారు. బీసీలపై ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా...ఆర్డినెన్స్ తెచ్చి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఇటీవల కాలంలో పార్టీ పదవుల్లో బీసీలకు అధికంగా ప్రాధాన్యం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కానీ ప్రభుత్వ, నామినేటెడ్ పదవుల్లో మాత్రం బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కష్టపడేది ఎస్సీ, ఎస్టీ, బీసీలు...పదవులు అనుభవించేది మాత్రం అగ్రవర్ణాలా? అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో నియమించే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గద్వాలలో బంగ్లా, బండ్ల కుటుంబాలు ఆడే రాజకీయ క్రీడలో బీసీలు బలైపోతున్నారని, పైకి శత్రువులుగా నటిస్తూ...లోలోపల మాత్రం ఒక్కటేనన్న విషయం గత అసెంబ్లీ ఎన్నికల్లో రుజువైందని, వారిరువురూ ఏకమై బీసీ అభ్యర్థిని ఓడించిన విషయం బీసీలు మర్చిపోలేదన్నారు. బీసీల రాజ్యాధికారం సాధించాలంటే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలు కీలకమని, అన్ని జనరల్ స్థానాల్లో బీసీలు పోటీచేసి గెలుపొందేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో గద్వాల కోటపై బీసీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి గద్వాల జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు ఈదన్న నాయుడు, ఉండవల్లి మండల అధ్యక్షుడు ఎల్లగౌడ్, నాయకులు పాండురంగ యాదవ్, వివి గౌడ్, గూడుషా, దేవర శివ, అంజన్న యాదవ్, బత్తుల జితేందర్, ధర్మేంద్ర సాగర్, నరసింహ యాదవ్, అస్కని రమేష్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు

## నేడు రైతు సదస్సు



**చింతపల్లి, జూన్ 22(నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని గోశాలలో గో ఆధారిత వ్యవసాయ విధానంపై నేడు రైతులకు అవగాహన సదస్సులను నిర్వహించనున్నారు. ఒకవైపు భూమాతను రక్షించుకోవడమే కాకుండా గో ఆధారిత వ్యవసాయంతో సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా రైతులను ఉత్తేజ పరచడానికి రైతు సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య తెలిపారు. ఈ సదస్సులను ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5. 00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులలో ఎస్ పీ కే వ్యవసాయ విధాన సాధకులు, ప్రచారకులు, విజయ్ వ్యవసాయ విధానం పట్ల రైతులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రముఖ పర్యావరణ వేత్త, ప్రకృతి ప్రేమికులు, సాంప్రదాయ వ్యవసాయ విధానం పట్ల సమగ్ర అవగాహన కలిగిన సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానం వాననీటి సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. సదస్సులో పాల్గొనే రైతులకు అల్పాహారము, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ముళ్లచెట్లు తొలగింపు



**వనపర్తి ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న చింతల హనుమాన్ దేవాలయం వాగులో కంప చెట్లను హిటాచి సహాయంతో తొలగించడం జరుగుతున్నదని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా చింతల హనుమాన్ దేవాలయం పక్కల ఉన్న వాగులో కంపచెట్లు విరిగిపోయి పడి ఉన్నాయని చెప్పారు. దీనివల్ల గతంలో వరద నీరు రావడంతో దేవాలయం మునిగిపోవడం జరిగిందని, వాగులో నీటి ఉధృతి పెరగడంతో చుట్టుపక్కల ఉన్న వరి పంటలకు నష్టం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కంపచెట్లు ఉండడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు దృష్టికి తెచ్చామన్నారు. స్పందించిన వారు హిటాచి పంపించడంతో ఆదివారం కంపచెట్లను తొలగించే పనిని ప్రారంభించామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కు ఆయన ధన్యవాదాలు తెలిపారు

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, 22జూన్ (నినాదం):** నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి శ్రవణ్ కూతురి పుట్టినరోజు వేడుకలు ఆదివారం జరిగింది. ఈ వేడుకకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండం రామానంద్,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు,కొల్లి వెంకట సుబ్బారెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**నర్సంపేట, జూన్ 22(నినాదం):** గ్రామాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని గ్రహించి పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన మండల పార్టీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 40మంది డా. రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా ఆదివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు గారు,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు గారు, పెరుమాండ్ల కోటి గారు,వల్లే పార్వతలు గారు,మండల కార్యదర్శి మర్రి నాగరాజు గారు, సీనియర్ నాయకులు నాగిరెడ్డి రాజిరెడ్డి గారు, యువమోర్చ నాయకులు తిమ్మాపురం శివ గారు, దికొండ సునీల్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విక్రయదారుల ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**నర్సంపేట, జూన్ 22(నినాదం):** నర్సంపేట నగరపురపాలక కమిషనర్ భాస్కర్ నాగరాజు ఆధ్వర్యంలో వందరోజుల ప్రణాళిక వీధి విక్రయదారుల ఫుడ్ ఫెస్టివల్ అంగడి సెంటర్లో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని రకాల ఫుడ్ ఫెస్టివల్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా దేవి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మహిళా సంఘం రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి భూమిపూజ



**నర్సంపేట, జూన్ 22(నినాదం):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో పండుగ వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.అర్హులందరికీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు పెండెం రామనంద్,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నెక్కొండ మాజీ జడ్పిటిసి బక్కి కవిత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కెవి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి మామిళ్ల మల్లారెడ్డి, బక్కి నరేష్, ఇదునూరి దిలీప్,చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు గోక అనిల్, నాయకులు తంశెట్టి సాంబయ్య, మామిళ్ళ చిన్న మల్లారెడ్డి,బక్కి కుమారస్వామి,కొమ్ముల చిన్నారి, మాంకాల మధు, కొండ్ర కట్టమలు, దాసరి సంపత్,తుంగ యాగస్వామి మంచాల శ్రీధర్,కంకణాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం




- ఎస్సై సుధీర్ కుమార్

**కోదాడ,జూన్ 22 (నినాదం న్యూస్):** మాదకద్రవ్యాల వాడకం ఆరోగ్యానికి హానికరం... యువత వాటి బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని కోదాడ పట్టణ ఎస్సై సుధీర్ కుమార్ అన్నారు.మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు ఆదివారం కోదాడ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు, హమాలి కూలీలకు మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్ధాలు, ఆరోగ్యపరమైన సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలు, కుటుంబాల చిన్నాభిన్నం పిల్లలపై ప్రభావం మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రోజువారి కూలీ జీవనం గడిపేవారు డ్రగ్స్, మత్తుకు అలవాటు పడితే ఆర్థికంగా నష్టపోయి అనారోగ్యం పాలయ్యి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కుటుంబ పెద్ద ఆరోగ్యం క్షీణిస్తే ఆ కుటుంబం వీధిపాలవుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలను ప్రజల సహకారం పోలీసు వారికి అవసరమని కోరారు. పిల్లల పట్ల దృష్టి పెట్టాలని పిల్లలు, యువత ఏదైనా కొత్త అలవాట్లకు లోనవుతున్నట్లయితే వారిని మందలించాలి అని అవసరమైతే డాక్టర్స్ ను, ఉపాధ్యాయులను, పోలీసు వారిని సంప్రదించి కౌన్సిలింగ్ ఇప్పించాలని కోరారు. మత్తు పదార్థాలను ఉపయోగించడం వల్ల నాడీ వ్యవస్థ మెదడు వ్యవస్థ మనిషి అధీనంలో ఉండవు అన్నారు. మెదడు వత్తిడికి గురై అనారోగ్యం పాలు అవుతారు అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఎవరైనా ఉపయోగిస్తున్నా ఎవరైనా రవాణా చేస్తున్న ఎవరైనా విక్రయిస్తున్న అలాంటి సమాచారం స్థానిక పోలీసులకు ఇవ్వాలని డ్రగ్స్ నివారణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు.

## ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- టీయూఎఫ్ ఫోరం నాయకులు



**మల్హర్, జూన్ 22 (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమ కారులకు న్యాయం చేయాలని (టియూఎఫ్) తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ మానిఫెస్టో లో ఉద్యమ కారుల సంక్షేమం కోసం పొందుపరిచిన హామీల అమలు చేసేందుకు జాప్యం చేయడం బాధాకరమన్నారు. రాష్ట్ర సాధన కోసం పదేళ్ల పాటు కుటుంబాలను పక్కన పెట్టి తమ వృత్తులు, వ్యాపారాలను సైతం పక్కన పెట్టి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి ఆర్థికంగా శారీరకంగా ఎన్నో కష్టాలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమ కారులను గుర్తించి ఉద్యమ కారులను రాష్ట్ర సాదకులుగా గౌరవించి ఆదుకోవాలని అన్నారు. తమ సమస్యలు పరిష్కరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదన్నారు. మానిఫెస్టోలో ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్లు, జార్ఖండ్ తరహాలో ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ భూపాపల్లి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా. కోండ్ర సారయ్య, తోకల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ టీం జేఏసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**కీసర, జూన్ 22, (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ టీం జేఏసీ ఆధ్వర్యంలో 22 కాలనీల గుండా మురికి కాలువనిర్మాణంను వ్యతిరేకిస్తూ నిర్వహించిన నిరాహార దీక్షకు సంఘీభావం పలికిన నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం జేఏసీ అధ్యక్షుడు జయకుమార్, నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు వెంకట రెడ్డి, హరిబాబు, మాజీ వార్డు సభ్యుడు సాయినాథ్ గౌడ్, జేఏసీ సెక్రెటరీ కమలాకర్, జేఏసీ వైస్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి, జేఏసీ సభ్యుడు వేణుగోపాల్, సతీష్ రెడ్డి గారు,టిడిపి అధ్యక్షుడు జంగారెడ్డి, ఉమాశంకర్ గౌడ్, దీపక్ తివారి, ఆశా బిందు, కాలనీవాసులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తి కర్నాటి కిషన్

- సంకినేని వెంకటేశ్వరరావు



**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్):** నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తి కర్నాటి కిషన్ అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు కొనియాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ , రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, పల్లెల నాగరాజు, సంఘం వీరేష్ ,జగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సూర్యాపేట నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ 75 వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో విద్యార్థి పరిషత్ ,ఆర్ఎస్ఎస్ భారతీయ జనతా పార్టీలలో క్రియాశీలకంగా పని చేయడమే కాకుండా ఎమర్జెన్సీ సమయంలో సైతం జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ దేశంలో రాష్ట్రంలో అధికారంలో లేకున్నా నమ్మిన సిద్ధాంతం కోసం 60 సంవత్సరాలుగా పార్టీ కొరకు కష్టపడి పనిచేసి తన నిజాయితీని చాటుకున్నారని అన్నారు. తాను సూర్యాపేట శాసన సభ్యుడిగా తన నుండి ఎన్నో అమూల్యమైన సలహాలు తీసుకున్నానని గుర్తు చేశారు .భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం దంపతులను శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, ఊరే లక్ష్మణ్, సంకినేని కృష్ణారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను దగా చేస్తున్న ప్రజా ప్రభుత్వం


- విమర్శించిన బీఆర్ఎస్ మండల కమిటీ



**వరంగల్, జూన్22 ( నినాదం న్యూస్) :** యాసంగి పంటకాలం అయిపోయినప్పటికి నేటికి రైతుల ఖాతాల్లో సన్న వడ్లకు బోనస్ డబ్బులు జమ చేయించలేని చేతకాని తనం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య , మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు విమర్శించారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ మండల కమిటీ అధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ మేనిఫెస్టోలో లేకున్నా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధువేసి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రైతు భరోసా ఎకరాకు రూ.15000 ఇస్తానని హామీ ఇచ్చిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఎకరాకు రూ. 5000 ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ , రబీ కాలానికి రైతు భరోసా ఎగ్గొట్టి రూ.7500 నుండి రూ. 6000 కుదించిందని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా వేస్తున్నారని రైతులు, ప్రజలు గమనించాలన్నారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుకు ఎకరాకు ఇప్పటివరకు బాకీపడ్డ 19 వేల రూపాయలు భాజప్తుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పంట పంటకు, నాట్ల నాట్లకు మధ్య రైతుబంధువేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా వేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను ,రైతులను దగా చేస్తున్నారని విమర్శిం చారు. అధికార పార్టీ నాయకులను గ్రామాల్లో ప్రజలు రైతులు తిరగనిచ్చే పరిస్థితులు లేకనే ఎన్నికల్లో పోవడం కోసం గత్యంతరం లేకనే రైతుబంధు డ్రామా, రాజీవ్ యువ వికాసం డ్రామా, ఇందిరమ్మ ఇండ్ల డ్రామాలు ముందు వేసుకుని ఆడుతున్నారని దుయ్యబట్టారు. రుణమాఫీ అని చెప్పి నేటికీ మండలంలో కనీసం 40 శాతం పూర్తి చేయలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. పంట రుణాలు రెండు లక్షల పైన తీసుకున్న రైతులతో డబ్బులు తిరిగి డబ్బులు కట్టించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖం చాటేసిందని విమర్శించారు. కౌలు రైతులకు బాకీ పడ్డ రైతు భరోసా అందించకుంటే కాంగ్రెస్ నాయకులను రైతులు గ్రామాల్లో తిరుగనిచ్చే పరిస్థితి లేదన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తానన్న హామీ నీటి మూటలేనా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి రైతు ఒక్కంటి ఎకరాకు రూ. 19000, కూలీలకు భరోసా కింద రూ.24000 బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్, భూషబోయిన రాజు, క్లస్టర్ ఇన్చార్జిలు మౌలానా, గుగులోతు బాలు నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు యాకూబ్ పాషా పార్టీ నాయకులు పసునూరి నరసయ్య, భూక్య వెంకన్న, జైపాల్ రెడ్డి, ల్యాధినేని ఎల్లయ్య, పసునూరి వెంకటేశ్వర్లు, సుదగాని మురళి, కర్రి కృష్ణారెడ్డి, షేక్ జానీ షరీఫ్, చెడుపాక యాకయ్య, పోతురాజు కరుణాకర్, పసునూరి రాములు, ఇమామ్ సాబ్, ఎస్కే ఆసిఫ్, కుందనపెల్లి ప్రసాద్, తాళ్ళపెల్లి పెద్ద కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో 'ఎస్సీ బాలుల వసతిగృహం

- నూతన భవనాన్ని మంజూరు చేయాలి
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు, ఎండి. సమీర్, మాలచందు



**చేవెళ్ల, జూన్ 22(నినాదం న్యూస్):** ఎస్సి బాలుర వసతిగృహం సమస్యలను పరిస్కారించాలని ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శులు ఏండి సమీర్, మాల చందు పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్ళ మున్సిపల్ పట్టణ కేందంలోని ఎస్సి బాలుర వసతి గృహ హాస్టల్ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న హాస్టళ్ల నిర్వహణకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. పేద విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. దానికి నిదర్శనంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహం సమస్యల సుడిలో కొట్టుమిట్టాడుతుంది.ఈ వసతి గృహంలో ఉండే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారిందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటన పట్ల వారిని వివరణ కోరగా.. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ వసతి గృహాన్ని సందర్శించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్, చందు మాట్లాడుతూ.. ఈ వసతి గృహంలో విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. అలాగే వసతి గృహంలో బోరు పనిచేయడం లేదని, నీటి సమస్య కూడా ఉందని తెలిపారు. ఈ సమస్యలను విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కావున జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ఈ వసతి గృహ భవనాన్ని సందర్శించి నూతన భవనం మంజూరు చేయాలని లేదా మరమ్మత్తులు చేయాలని కోరారు. అదేవిధంగా నీటి సమస్య పరిష్కారం చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## రెడ్డి కాలనీలో అభివృద్ధి పనులు..

- పనుల పురోగతిని పరిశీలించిన వజ్రేష్‌యాదవ్

**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్22,(నినాదం న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ రెడ్డి కాలనీ లో 16 లక్షలు సిసి రోడ్ల శంకుస్థాపన 16 డివిజన్ లో 75 లక్షల ప్రభుత్వ నిధులతో జరుగుతున్న స్ట్రాం డ్రైనేజీ పనులను పరిశీలించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, 15 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గం, 16 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# యువకుడు ఆత్మహత్య



**అల్వాల్, జూన్ 22 (నినాదం న్యూస్):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓయో రూములో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం జూన్ 19న ఒంటరిగా వచ్చి ఓయోలో రూమ్ తీసుకున్న షణ్ముఖ(26) ఒంటరిగా వచ్చి రూమ్ తీసుకున్నాడు. శనివారం రాత్రి కుళ్ళిన వాసన రావడంతో హొటల్ యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అప్పుల భాదతో హొటల్లో ఫ్యాన్ కు ఉరి వేసుకున్న షణ్ముఖ. అల్వాల్ మచ్చ బొల్లారం నివాసి గా గుర్తింపు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ కి తరలింపు పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**అల్వాల్, జూన్ 22( నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నారాయణ పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు పి.ఈ.టి వంశ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం పురుషోత్తం రెడ్డి హాజరై యోగ దినోత్సవం లో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ యోగ విద్యార్థులను సంపూర్ణ ఆరోగ్యవంతులుగాను. విద్యార్థులలో మేధాశక్తి పెంచుతుందన్నారు. మరియు ప్రధానోపాధ్యాయురాలుఉమా మాట్లాడుతూ యోగ మానసిక ఉల్లాసాన్ని ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులతో పాటు అకాడమిక్ డీన్ శైలజ, జోనల్ కోఆర్డినేటర్ దీప్తి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఈ- కిడ్స్ హర్షత, కవిత పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్



**నాచారం, జూన్ 22 ( నినాదం న్యూస్) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ తిరుమలనగర్ లైఫ్ లైన్ హాస్పిటల్ సౌజన్యంతో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఆరోగ్య శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్ష, థైరాయిడ్, డెంటల్ చెకప్, ఈసీజీ తదితర పరీక్షలు చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా వైద్య శిబిరం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. అనంతరం బీపీ షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ నుండి సత్యనారాయణ స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు, దాస్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, జూన్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ వైష్ణవి ఎంక్లేవ్ కాలనీ లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తితో కొలిచిన భక్తులను అనుగ్రహించే దైవం రేణుక ఎల్లమ్మ తల్లి అని, అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రంగు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి రాకేష్ కుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పీపుల్ ఓరియెంటెడ్ మనిషి





- ఎంపీ ఈటెల రాజేందర్
- ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా వికసిత భారత్ సంకల్ప సభ

**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్22,(నినాదం న్యూస్):** తాను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని మోదీ తో అనేకసార్లు సమావేశం అయ్యాం.. జీఎస్టీ అమలు తీరు పరిశీలనకోసం ఆస్ట్రేలియ వెళ్ళడం జరిగింది. వాళ్ళు మా దేశంలో అక్షరాస్యత ఎక్కువ, టాక్స్ ఎక్కువ కడతారు, రాజకీయ చైతన్యం ఉంది మీదగ్గర ఇవేమీ లేదు మీరెలా అమలు చేస్తారు, అమలు చేస్తే మా ప్రభుత్వం కూలిపోయింది అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మోడీ పవర్ ఓరియెంటెడ్ కంటే పీపుల్ ఓరియెంటెడ్ మనిషి అని అప్పుడు మేము చెప్పడం జరిగింది. జీఎస్టీ ని అమలు చేసే దమ్ము కాంగ్రెస్ కి లేకపోతే మోడీ అమలు చేసి చూపించారు. అప్పుడు టాక్స్ 73 వేల కోట్లు వస్తె 2.40 లక్షల కోట్లకు పెరిగింది. మోడీ చేతులు ఊపి నాయకుడు కాలేదు చెమటోడ్చి కష్టపడ్డారు. కరోనా సమయంలో పలుదేశాల అధ్యక్షులు కంటతడి పెడితే మోడీ భారత ప్రజలకు ధైర్యం నింపారు. 81 కోట్ల మందికి ఐదు కిలోల బియ్యం పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారని పేర్కొన్నారు.

**ఆపరేషన్ సింధూర్‌తో మన సత్తా చాటిన మోదీ..**

కాంగ్రెస్ స్కాముల మయం. సొంతమంత్రులు జైలుకెళ్లిన నికృష్ట మైన పాలన వారిది. మాతాతలు నేతులు తాగారు మా మూతులు వాసన చూడండి అని వాళ్ల చరిత్రను సొమ్ము చేసుకొనే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారు. మొదటి స్కామ్ మిలటరీ జీపులు కొనుక్కున్న స్కామ్ వారిది. బలిదానాల ఫలితం తెలంగాణ. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఖతం పట్టించారని ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. బీజేపీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. ఆ పేరుతో అవినీతికి వ్యతిరేకం. కేసీఆర్ అహంకారంతో మోదీ ఏం ముఖం పెట్టుకొని వస్తావని ప్రశ్నించారు. ఇదే వ్యక్తి మోడీని అసెంబ్లీ లో పొగిడారు. కళ్లునెత్తికి ఎక్కి విమర్శలు చేసారని మండిపడ్డారు. నాయకుడు ఉంటే దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది అనేందుకు మోదీ పాలన ఉదాహరణ. డిజిటల్ ట్రంజక్షన్ లో అమెరికాకంటే ముందున్నం అందులో మనమే నంబర్ 1 అని అన్నారు.

**భారత్ విశ్వగురు స్థానానికి ఎదిగింది..**

సౌదీలో కూడా మన వారికోసం దేవాలయం కట్టించారు. కొంతమందికి సంచలనం కోసం మాట్లాడుతుంటారు. వర్క్ విల్ స్పీక్.. అదే మోదీ పాలసీ జమ్ములో ఒకే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆయన ఆశయాన్ని సాధించింది మోదీ అని చెప్పారు. నేను ఇక్కడ ఎంపీ అయినందుకు గర్వ పడుతున్న సరూర్ నగర్ కార్పొరేటర్ చెప్పింది మీ కారణంగా మా లెటర్ ప్యాడ్ మీద రెండున్నర కోట్లు నిధులు వచ్చాయని చెప్పడం నాకు సంతోషాన్ని ఇచ్చిందని రాజకీయాలు శాశ్వతం కాదు. మానవ సంబంధాలు శాశ్వతం ప్రజల అభివృద్ధి శాశ్వతం అని ఈటెల ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. గ్రామాలలో ఇచ్చే ప్రతి రూపాయి కేంద్రం ఇచ్చేదే స్మార్ట్ సిటీ, అమృత్ నగరాలు ఎవరు తెచ్చారు బాబు... రోడ్లు అన్నీ కేంద్రమే నిర్మిస్తుంది, కళ్ళులేని కబోదులు వారు అని అన్నారు. చివరగా మరోసారి.. బీజేపీ ప్రాజెక్ట్స్ కి వ్యతిరేకం కాదు.. అవినీతికి వ్యతిరేకం.! జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మల్కాజిగిరి గడ్డమీద బీజేపీ జెండా ఎగురుతుందని ఈటెల రాజేందర్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ పరిధి ఇంపీరియల్ గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ దగ్గర నుండి మోదీ వరకు సాధించిన విజయాలన్నీ ఎక్సిబిషన్ లో పెట్టారు. సభ విజవంతం అయిన సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ కు బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మా జిల్లా అధ్యక్షులు, నాయకులు నర్మద, దీపిక కార్పొరేటర్లు డివిజన్ బీజేపీ నాయకులకు ధన్యవాదాలు చెప్పారు.

## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

- బాలాజీనగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు



**జవహర్‌నగర్, జూన్ 22 (నినాదం న్యూస్):** 11 కేవీ చెన్నాపురం ఫీడర్ పరిధిలో చెట్లకొమ్మలను కత్తిరించడం, విద్యుత్ లైన్ల మెయింటనెన్స్ పనుల కారణంగా సీఆర్పీఎఫ్,అరుంధతినగర్, మల్లెలగూడ, ఫారానగర్, ఫారూక్ నగర్ మల్కారం గోషాల డంపింగ్ యాడ్ ప్రాంతాల్లో సోమవారం ఉదయం 10గంటల నుంచి 1గంట వరకు.విద్యుత్ సరఫరా ఉండదని... డెంటల్ కాలేజీ ఫీడర్ పరిధిలో సేవాలాల్అండా, భగత్ సింగ్ కాలనీ గబ్బిలాల పేట శాంతినగర్, రాజీవ్‌ంధీకాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని బాలాజీనగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## బుద్ధుడి విగ్రహం ప్రారంభం



**కుత్బుల్లాపూర్, జూన్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి 132 జీడిమెట్ల డివిజన్ లో జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అందులో బాగంగా వుడ్స్ ఎంక్లివ్ పార్క్ లో కాలనీ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహాన్ని హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ కల్యాణ వారి బ్రహ్మోత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరారు .132 జీడిమెట్ల డివిజన్ లోని లక్ష్మి గంగ ఎంక్లేవ్ లో అసోసియేషన్ వారు నిర్వహించిన వెల్ఫేర్ సమావేశంలో కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో అస్సోసియేషన్ సభ్యులు పలు సమస్యలు పరిష్కరించాలని కొలను హనుమంత రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కాలని వాసులు అస్సోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీని మరింత బలోపేతం చేస్తాం

- సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్



**జవహర్‌నగర్, జూన్ 22 (నినాదం న్యూస్):** సీపీఐ రాష్ట్ర మహాసభలతో పార్టీని మరింత బలోపేతంచేస్తామని, ప్రజా సమస్యలపై కార్యకర్తలు పోరాటం చేయాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. ఆగస్టు 19-22 వరకు కుత్బుల్లాపూర్లోనిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని జవహర్ నగర్ కార్పొరేషన్లోని దళిత భవన్లో ఆదివారం కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమామహేష్ హాజరై మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహాసభలకు అధిక జనసమీకరణ చేసి విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మేడ్చల్ జిల్లా సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్ ను కార్యకర్తలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్, దశరథ్, స్వరూప, జయమ్మ, కవిత, రాజేశ్వరి, నర్సింహా,ఎల్లయ్య, సత్యం, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో త్వరలో భారీఎత్తున ముదిరాజ్ సభ

- సురేష్ ముదిరాజ్ పిలుపు




**కొడంగల్, జూన్ 22 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో త్వరలో భారీఎత్తున ముదిరాజ్ సభ నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు సురేష్ ముదిరాజ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన ముదిరాజ్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కొడంగల్ నిర్వహించబోయే ముదిరాజ్ సభ వివరాలు త్వరలో వెల్లడిస్తామని, సభకు నియోజకవర్గ పరిధిలోని ముదిరాజ్ లు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య ముదిరాజ్, చండీ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షురాలు కోట్ల పుష్పలత ముదిరాజ్, ఓయూ జేఏసీ నాయకులు భీమసేన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**అల్వాల్, జూన్ 22(నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో ని మిర్జాల్ గూడా చిన్మయిస్కూల్ మార్గం పార్కు స్థలం కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని మిర్యాలగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ప్రహరీ గోడ మరియు గేట్ నిర్మాణానికి 14 లక్షలు సాంక్షన్ చేయించడం జరిగింది. ఈరోజు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ కాలనీ అభివృద్ధికి సహకరించిన మైనంపల్లి హనుమంతరావు గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్, దానియేలు, రామ్ నాథ్, కమిటీ సభ్యులు రమేష్, శ్రీనివాస్, బాలోజీ,శ్రీరామ్ యాదవ్,ఆరోక్య స్వామి, అఖిల్, మల్లికార్జున్, మోహిత్,కాలనీ వాసులు మాధవి, సురేందర్, చిన్ని కృష్ణ, మల్లేష్, ముఖేష్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆగం పాండు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



**కుత్బుల్లాపూర్, జూన్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, పార్టీ నేతలు హాజరై ఆగం పాండు ముదిరాజును గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వందలాదిగా తరలివచ్చిన స్థానికులు అభిమానులు శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆగం పాండు ముదిరాజ్ సర్పంచ్ గా కార్పొరేటర్ గా ప్రజలకు ఎంతో సేవలందిస్తూ ఆయా ప్రాంతాలను సంపూర్ణ అభివృద్ధి సాధించారని పేర్కొన్నారు. రానున్న కాలంలో సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి, ప్రజాసేవలో



మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూన్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్నారు. అందులో భాగంగా దేవస్థానం ఆవరణలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలో ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వేముల సాయికుమార్ రెడ్డి కి 60వేలు, కర్ణాక మని కి 34వేలు, లలిత భాటి కు 44వేలు, సుభద్రకు 60వేలు, ముత్యాపాగ కవితకు 40వేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..అనంతరం నియోజకవర్గం ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నదన్నారు. సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ఆఫ్ లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**అల్వాల్, జూన్ 22 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ గంగా ఎవెన్యూ వాసులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని గంగా ఎవెన్యూ కాలనీ ఎమ్మెల్యే గారికి మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు .కౌకూర్ హరిజన బస్తీ వాసులు సీసీ రోడ్లు భూగర్భ డ్రైనేజీ పైపులైన్లు వేయించాలని వినతిపత్రం అందజేశారు.బర్నపేట్ కౌకూర్ వాసులు శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం వద్ద ముకదార నిర్మాణానికి అనుమతులు ఇప్పించాలని, సీసీ రోడ్డు నిర్మించాలని, డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని స్మశాన వాటికలో వీధి దీపాలు వేయించాలని ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేశారు అందుకుగాను ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సందీప్ రెడ్డి, మహేష్, వినయ్, శివశంకర్, రాజేష్, వెంకటేష్, రాజకుమార్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక


**కుత్బుల్లాపూర్, జూన్ 22 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ కైసర్ నగర్ కు చెందిన యువకులు బి .శేఖర్, బి రాజు మిత్రుబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారందరికీ కులను హనుమంత రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, ఎక్స్ వార్డుమెంబర్ శ్రీనివాస్ రావు, డివిజన్ అధ్యక్షులు ఎండి .లాయక్, గణేష్, బి . శివ, జాకీర్, మైనారిటీ అధ్యక్షులు షఫీ, కె .యెల్ల రెడ్డి, అజయ్, గఫ్ఫార్, ఫారీన్ ఖాన్, ఎండీ అసిఫ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్

**కాప్రా, జూన్ 22 (నినాదం న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్ చేశారు. ఆదివారం కాప్రా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 వందల మందికి పైగా యువకులు ప్రాణాలను బలిదానం చేశారని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రాజకీయ నాయకులు తమ పదవుల కోసం ఉద్యమకారులను వాడుకుంటూ మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాల




ఆదుకుంటామని హామీ ఇచ్చి పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత సాధారణ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు పలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్న ఇప్పటివరకు ఎలాంటి హామీలను అమలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల భూములు ఉన్నాయని ఉద్యమకారులకు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చకపోతే మండల, జిల్లా స్థాయిలో ధర్నాలు నిర్వహించి జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమాలను చేపడతామన్నారు. అలాగే ఇందిరా పార్కు వద్ద ధర్నాకు దిగుతామని అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే చలో డిల్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి డిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమించి ధర్నా చేసి రాహుల్ గాంధీతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి వినతి పత్రాలు అందిస్తామని చీమ శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకిచ్చిన హామీలు వెంటనే అమలు చేసి ఉద్యమకారులందరికీ ఒక్కొక్కరికి 250 గజాల ఇళ్ల స్థలాలు, 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ జోకర్ : ప్రణవ్

- స్కాంల చుట్టూ- కేసీఆర్ కేటీఆర్, కవిత చక్కర్లు కొడుతున్నారు
- బెదిరింపులు అక్రమ వసూళ్లే కౌశిక్ రెడ్డి పని
- బాధిత మహిళా ఫిర్యాదు చేస్తే అది తప్పుడు కేసా?.
- దమ్మక్కపేటలో పైప్ లైన్ పనులకు శ్రీకారం
- నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం యువ నాయకుడు ప్రణవ్





**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని, ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నామని, భవిష్యత్ లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని దమ్మక్కపేటలో 20లక్షలతో చేపట్టిన పైప్ లైన్ పనులను ప్రారంభం చేశారు. అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబానికి తొత్తులుగా మారిన వ్యక్తులు ఎవరు తప్పు చేసిన అది ఒప్పు అన్నట్టుగా కేటీఆర్,హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని,అసలు కేసు ఎందుకు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు గమనించాలని అన్నారు. ఒక గ్రానైట్ వ్యాపారిని బెదిరించి 50 లక్షల రూపాయలు ఇస్తావా,చస్తావా అని బెదిరిస్తే వ్యాపారి భార్య సుబేదారి పోలీసు స్టేషన్ లో కేసు పెడితే పోలీసులు కేసు నమోదు చేశారనీ,ఏదో ఉద్యమం చేసి రిలీజ్ అయిన వ్యక్తిలాగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇవ్వడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని,ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లాడనీ?ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి చిల్లర వీధిరౌడీలాగా,రాజకీయ జోకర్ లాగా ప్రవర్తించడం సిగ్గుచేటని అన్నారు. మహిళ ఫిర్యాదు చేస్తే ఆ కేసు మీకు ఫాల్తు కేసులాగా కనపడుతుందా అని కేటీఆర్,హరీష్ రావు ను ప్రశ్నించారు. ఇదే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 25 లక్షలు ఇచ్చాను అని వ్యాపారి చెప్పింది నిజం కాదా అని,నియోజకవర్గంలో అనేక మందిని ఇబ్బందులకు గురి చేసింది కౌశిక్ రెడ్డి,స్వయంగా బాధితులే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారనీ,ఇంకోసారి కౌశిక్ రెడ్డి స్థాయికి మించిన మాటలు మాట్లాడితే గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు, ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించటం సరికాదు

- డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అవాల నరహరి
- ఇది విద్యారంగ తిరోగమన చర్య, ఉత్తర్వులు నిలిపివేయాలి
- డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సకినాల రామ్మోహన్



**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం సరికాదని ఇది విద్యారంగ తిరోగమన చర్యయని, మరింత విద్యారంగా సంక్షోభానికి దారితీస్తుందని వెంటనే ఈ ఉత్తర్వులను విరమించుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. 629 మండలాలు 1, 817 క్లస్టర్ల పరిధిలో ఉన్న 24,146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పది సంవత్సరాలు అనుభవం ఉన్న సుమారు రెండువేలకుపైగా ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించి ప్రతి సంవత్సరం, విద్యా సంవత్సరం పొడవునా వారిని తనిఖీ బాధ్యతలలో ఉంచడంవల్ల ,వారు సేవలందిస్తున్న ఆయా పాఠశాలలలో బోధన స్తంభించిపోతుందని ఫలితంగా విద్యా ప్రమాణాలు కుంటు పడతాయని అన్నారు. ఒకవైపు ప్రభుత్వం రాష్ట్రమంతా అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాలకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన చర్యగా పేర్కొన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి పూర్తిస్థాయి మండల విద్యాధికారులను, ఉప విద్యాశాఖ అధికారులను, జిల్లా విద్యాశాఖా అధికారులను నియమించి పాఠశాలల పర్యవేక్షణ కొనసాగించాలని తరగతి కి ఒక గది, తరగతి కి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని వారు డిమాండ్ చేశారు..

## ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి సహకరిస్తాం

### కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణానికి మరో ఆధ్యాత్మిక కేంద్రంగా నిలువనున్న ఇస్కాన్ మందిర నిర్మాణానికి ప్రభుత్వపరంగానే కాకుండా వ్యక్తిగతంగా తాను స్వచ్ఛందంగా చొరవ తీసుకొని అన్ని విధాల సహకరిస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం రోజున మంత్రి చేతుల మీదుగా 05 జులై న తలపెట్టిన ప్రతిష్ఠాత్మక జగన్నాథ రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ, కరీంనగర్ ఇస్కాన్ శాఖ పక్షాన జరుగుతున్న 4వ రథయాత్రను విజయవంతం చేయడానికి భక్తి కోటి ముందుకు రావాలని కోరారు. ఇస్కాన్ కరీంనగర్ శాఖ నిర్వాహకులు ప్రభు డా: నరహరి దాస్ నాయకత్వంలో రథయాత్ర కమిటీ అధ్యక్షుడు కన్న కృష్ణ, డా: ఎల్ రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, పోరెడ్డి శ్రీహరి రెడ్డి, రాళ్లబండి గోపాల్ రెడ్డి తదితరులు చూపుతున్న చొరవను కొనియాడి, భక్తులతో పాటు తాను కూడా తప్పకుండా రథయాత్రలో పాల్గొంటానని తెలిపారు. ఇస్కాన్‌కు చెందిన ప్రభు నరహరి దాస్ మాట్లాడుతూ, కరీంనగర్ సింహద్వారంగా ఇస్కాన్ మందిరం చూపరులను కట్టిపడేస్తుందని, ఆ ఆలయ నిర్మాణానికి కావలసిన అన్ని విధాల సహాయసహకారాలు అందించాలని మంత్రిని కోరారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

-జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్లూరి



**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్):** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని జనతా దళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్య దర్శి వాసు వద్లూరి తెలిపారు. ఆదివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. తమ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని భారత మాజీ ప్రధాని దేవేగౌడ నేతృత్వంలో ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వస్తానని జూబ్లీహిల్స్ ప్రజలకు తను సుపరిచితుడినేనని వాసు వద్లూరి తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పేర్కొన్న హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక జమ్మికుంట పట్టణ ప్రెస్ క్లబ్ లో ఫోరం నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల హామీల అమలు సాధనకు మీడియా సమావేశం నిర్వహించినట్టు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను మాత్రమే గుర్తు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఒక కమిటీని వేయాలని సూచించారు. తద్వారా భావితరాలకు ఉద్యమకారుల గురించి తెలిసే అవకాశం ఉంటుందని వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాలలో ఉద్యమకారులకు 20 శాతం వాటా ఇవ్వాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అవకాశాలు ఇవ్వాలని అన్ని పార్టీలను అడిగారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరు బాటలో నడిచిన ఉద్యమకారులను మరువద్దని విన్నవించారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఉద్యమకారులకు ఇవ్వాలన్నారు. తాము కోరుతున్నవి ఆర్థికేతర అంశాలు మాత్రమేనని స్పష్టం చేశారు. ఉద్యమకారుల పక్షాన వారి సంక్షేమం కోసం ఉద్యమకారుల ఫోరం కొట్లాడుతుందని వెల్లడించారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జార?ండ్ తరహాలో పింఛన్లు ఇవ్వాలని చెప్పారు. ఉద్యమకారులను గుర్తించేందుకు తొలుత ఓ కమిటీని వేయాలన్నారు. వాసాల రామస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. 1969 తర్వాత మలిదశ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదని వెల్లడించారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్లు .. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు మాత్రమే అని, వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్టుగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆకుల రాజేందర్, వాసాల రామస్వామి, మండల టౌన్ అధ్యక్షులు పొట్టాల మల్లేష్, నారపల్లిఅంజన్న, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్,రామిడి సూర్య, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భాను,తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన కేడీసీసీ బ్యాంక్ సీఈవో సత్యనారాయణ



**కరీంనగర్, జూన్ 22 (నినాదం న్యూస్) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన కరీంనగర్ కేడిసిసి బ్యాంక్ సీఈవో సత్యనారాయణరావు వైస్ చైర్మన్ పింగళి రమేష్. ఈ సందర్భంగా సీఈవో సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా ఇన్చార్జి హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపినట్లు సీఈవో సత్యనారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మోహన్ రెడ్డి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బిజెపి నేత సాగర్



**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రఫుల్ దేశాయి ని బీజేపీ నాయకులు, ఏడవ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో నెలకొన్న దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు.

## మున్సిపల్ అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

-మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని నగర పాలక సంస్థలో మున్సిపల్ ఎన్నికలకు అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సర్దార్ రవీందర్ సింగ్ కోరారు .ఆదివారం రోజున హోటల్ తారక్ లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,కార్పొరేషన్ లో నూతన డివిజన్ల ఏర్పాటుకు కనీసం 5వేల ఓట్ల కలిగిన డివిజన్ లకు మాత్రమే రూపకల్పన చేయాలని జిఓ 269 ప్రభుత్వం తీసుకు వచ్చిందనీ అన్నారు. అధికారులు ఎన్నికలు నిర్వహిస్తామని గత కొన్ని నెలలుగా నగర ప్రజలకు ఊరిస్తు ఉన్నారని ఎప్పటికైనా ఎన్నికలు నిర్వహించే అవసరం ఉందని అన్నారు . గతంలో ఉన్న కరీంనగర్ నగర మున్సిపల్ కమిషనర్ జిఓ 269 ప్రభుత్వం విడుదల చేయకముందే అధికారులకు ప్రతి నూతన డివిజన్ ఏర్పాటుకు 5,500 ఓట్ల మించకుండా రూపకల్పన చేయాలని బహిర్గతం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిఓ 12 ఆధారంగా జిఓ 269 ను విడుదల చేశారని , పారదర్శకంగా డివిజన్ ల రూపకల్పనకు 2021 లో కేసీఆర్ ప్రభుత్వం జిఓ 12 తీసుకొచ్చిందని పేర్కొన్నారు. జిఓ 12 ప్రకారంగా ఎట్టి పరిస్థితుల్లోనూ నగర డివిజన్ ల ఏర్పాటుకు కేవలం 10% పెంచడం లేదా తగ్గించడం చేయాలని స్పష్టంగా ఉందని అన్నారు జూన్ 16న జిల్లాలోని మజ్లిస్ కార్పొరేటర్లు , కార్యవర్గ సభ్యులందరూ ఓవైసీ దగ్గరకు వెళ్తే, ఓవైసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంట్లో ఓవైసీ కలిసి డివిజన్ ల ఏర్పాటుకు గంటల పాటు చర్చించారని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకముందే ఇలాంటి చర్చలు జరిపి జిఓ 12 ను ఉల్లంఘించే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిఓ 12 ను ఉల్లంఘించి 5వేల ఓట్ల జనాభాను కేవలం 2వేలకు మార్చే తీరు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని , మున్సిపల్ కమిషనర్ గారిని ప్రభుత్వ జిఓ ప్రకారంగా ముందుకు పోవాలని సర్దార్ రవీందర్ సింగ్ కోరారు. కేవలం రాజకీయ నాయకులే మాత్రమే రూపకల్పనకు దరఖాస్తులు ఇచ్చారని , నగర ప్రజలు ఎవరుకూడా డివిజన్ లను ఏర్పాటు చేయాలని కోరలేదని అన్నారు. నగర ప్రజలు కోరుకునేది పరిపాలన , మౌలిక సదుపాయాలు మాత్రమేనని , రాజకీయాల వల్లే ప్రజలు నష్టపోతున్నారని వాపోయారు. జిఓ ప్రకారంగా పోకుండా ఉల్లగిస్తే కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. – తతంగం మొత్తం బీజేపీ కాంగ్రెస్ మజ్లిస్ పార్టీలే చేస్తున్నాయని సర్దార్ రవీందర్ సింగ్ విమర్శించారు. రాజకీయాల కోసం కాదు ... ప్రజల పబ్బం కట్టెల డివిజన్ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించాలని . రాజకీయాలు కేవలం ఎన్నికల కోసమేనా మీకు అనుకూలంగా మార్చుకొని మోసమే చేస్తారా ? ప్రజల కోసమే ఆలోచించే ప్రయత్నం ఏనాడైనా చేస్తున్నారా అని ధ్వజమెత్తారు .ఓవైసీతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గారు చర్చలు జరపలేదని నిరూపిస్తే ముక్కు నెలకు రాస్తానని సర్దార్ రవీందర్ సింగ్ సవాల్ విసిరారు. పక్క సాక్షాలు ఆధారాలు ఉన్నాయని , నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటాని అన్నారు. నగర అభివృద్ధిపై ఒక రోజు కూడా మాట్లాడిన వీరు ఎన్నికల రాగానే ఇష్టను సారంగా వ్యవహరించి ఓట్ల దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ , అధికారులు పారదర్శకంగానే డివిజన్లు ఏర్పాటు చేయాలని రాజకీయాలకు అతీతంగా రూపకల్పన చేయాలని కోరారు.

## నూతన భవన నిర్మాణానికి కేంద్ర మంత్రి శంకుస్థాపన

- బండి సంజయ్ సహకారాన్ని మరువలేమని పేర్కొన్న వైస్ ఛాన్సలర్



**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజున మధ్యాహ్నం శాతవాహన విశ్వవిద్యాల యంలో నూతనంగా నిర్మించనున్న కొత్త అకడమిక్ భవనం, ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.7కోట్ల 28 లక్షల అంచనా వ్యయంతో కొత్త అకడమిక్ భవనం, రూ.2.85 కోట్ల అంచనా వ్యయంతో ప్రహరీగోడను నిర్మించనున్నారు. అకడమిక్ భవన్ నిర్మాణానికయ్యే నిధులను రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం పీఎం ఉషశ్రీ పథకం నుండి నిధులను మంజూరు చేసింది. శాతవాహన వర్సిటీ అంతర్గత నిధులతో ప్రహరీ గోడను నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులతో కలిసి ఆ ప్రాంగణమంతా కలియ తిరిగారు. విద్యార్థులతో ముచ్చటిస్తారు. యూనివర్సిటీ అభివృద్ధి, నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చూపుతున్న చొరవ మరువలేనిదని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ అన్నారు. విద్యార్థులు, అధ్యాపకుల పక్షాన సంజయ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జె. రవికుమార్ తోపాటు విశ్వవిద్యాలయ క్యాంపస్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రి తుమ్మల హామీ



**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** ఆదివారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల రివ్యూ సమావేశానికి విచ్చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ దారం శ్రీనివాస్ రెడ్డి సంగెం లక్ష్మణరావు వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఇటీవల సస్పెన్షన్‌కు గురైన వ్యవసాయ శాఖ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, నిర్దోషులకు న్యాయం చేయాలని జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు రోజుల్లో వ్యవసాయ శాఖ ఉద్యోగులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తానని, వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రాగి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, రమేష్ గౌడ్, పోలు కిషన్, కామ సతీష్ పటేల్, అజ్గరుద్దిన్, కరుణాకర్, లవ కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో మట్టిని తోడేస్తున్నారు

- అనుమతులు లేవు అడిగే వారు లేరు
- కాంగ్రెస్ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పింగళి రాకేష్ ముదిరాజ్



**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్):** చెరువు మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండలంలోని కోరపల్లి గ్రామ నాగుల చెరువులో జెసిబి పెట్టి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో చెరువు మట్టిని గ్రామానికి కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పింగిలి రాకేష్ చెరువు దగ్గరికి వెళ్లి ఎందుకు తీస్తున్నారని, ఎక్కడికి తీసుకు వెళుతున్నారని ప్రశ్నించగా మేము పర్మిషన్ తీసుకున్నామని సంబంధిత మట్టి మాఫియా కాంట్రాక్టర్ తెలుపగా వెంటనే పింగిలి రాకేష్ పంచాయతీ సెక్రెటరీ కి ఫోన్ చేసినట్లు తెలిపారు. చెరువు మట్టిని తీయడానికి ఎవరికి పర్మిషన్ ఇవ్వలేదని ఇలాంటి తీర్మానం కూడా చేయలేదని పంచాయతీ సెక్రెటరీ తెలిపారని రాకేష్ తెలిపారు. సెలవు రోజు చెరువులో నుండి మట్టిని తీస్తూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారని ఆయన ఆరోపించారు. అవసరమైతే గ్రామానికి సంబంధించి వ్యవసాయదారులకు చెరువు మట్టిని ఉపయోగించాలి తప్ప గ్రామం దాటి వేరే గ్రామాలకు పర్మిషన్ లేకుండా చెరువు మట్టిని తరలించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీనిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చెరువు మట్టిని తీసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## నంబర్ ప్లేట్‌లేని ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా

అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం పరిధిలోని విలాసాగర్, తనుగుల గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా మళ్లీ వేగం పుంజుకుంది. నంబరు ప్లేట్‌లను తొలిగించిన ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ దందా స్థానికుల కళ్లకు కన్పిస్తున్నా, సంబంధిత అధికారుల స్పందన లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎవరెవరు ఈ అక్రమ వ్యాపారానికి మద్దతుగా ఉన్నారో బయటపెట్టాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక మాఫియాను అడ్డుకునేందుకు సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని, నంబరు ప్లేట్‌లు లేని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## తంగడపల్లి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించాలి

**చేవెళ్ల జూన్ 22(నినాదం న్యూస్):**-గ్రామంలో తమ వార్డులో మంచి నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఒకటవ వార్డులో మంచినీటి బోరు ఆరు నెలలుగా పనిచేయడం లేదని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మిషన్ భగీరథ నీరు సరిగ్గా రాక మంచినీటి కొరకు వార్డులో నాన్న ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి మంచినీటి బోరుకు మరమ్మత్తులు చేయించాలని ఎన్నిసార్లు సమస్యను చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యను తీర్చాలని కోరారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి నీటి సమస్యను తీర్చాలని వేడుకుంటున్నారు. మా వార్డులో గత ఆరు నెలలుగా బోరు పనిచేయడం లేదు, నిళ్ళు లేక ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది, అధికారులు స్పందించి నేటి సమస్యను పరిష్కరించాలని వార్డు సభ్యుడు ఎర్ర రాజు కోరుతున్నామన్నారు.

## వికాస తరంగిణి నూతన పట్టణ శాఖ ఎన్నిక



**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం వికాస తరంగిణి పట్టణ శాఖ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఛీఫ్ కోఆర్డినేటర్స్ గా బచ్చు వీరు లింగం, ముక్క శివకుమార్, ఆరోగ్య వికాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ముక్క శరత్ బాబు, గుండా శ్రవణ్ కుమార్, సంస్కార్ వికాస్ కోఆర్డినేటర్స్ ముస్కె వీరరాజు ,రామడుగు రవీందర్రావు ,ప్రజ్ఞా వికాస్ :కూరపాటి రాజ్ కుమార్ ,మూసపూరి కుమార్ ,యువ వికాస్ అయితు ధర్మతేజ , చింతల కౌశిక్ ట్రెజరర్ అంతం రాజిరెడ్డి ,పబ్లిక్ రిలేషన్ వికాస్ కోఆర్డినేటర్స్ ఎదులాపురం వెంకటేష్ , శీలం శ్రీనివాస్, మహిళా వికాస్ కర్ర రజితా దేవి , ఎలవేన మల్లేశ్వరి , గుడిపాటి వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నాయా..
# ఈ టిప్స్‌ను పాటించండి



వర్షాకాలం వచ్చేసింది. సీజనల్ వ్యాధులు ఇప్పటికే చాలా మందికి వస్తున్నాయి. ఈ సీజన్ లో దోమలు కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి వాతావరణం ఉంటే దోమలు వృద్ధి చెందడం చాలా సులభతరం అవుతుంది. దీంతో దోమలు పుట్టలు పుట్టలుగా తయారై మన ఇండ్లలోకి వచ్చి మనపై దాడి చేస్తాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మన రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుంటాయి. దీంతో మనకు అనేక విష జ్వరాలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. అయితే కొన్ని రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే దోమల బెడద ఉండదు. దోమలను తరిమి కొట్టవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. దోమలను తరమాలంటే ముందుగా దోమలు లేకుండా చూడాలి. ఇంటి చుట్టు పక్కల లేదా ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చేయాలి. దోమలకు ఇవే ఆవాసాలు కనుక నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చేయాలి.

**ఆయిల్స్..**

చెత్తను కూడా శుభ్రం చేయాలి. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించాలి. ఇక దోమలను తరిమేందుకు యూకలిప్టస్ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లను తీసుకుని అందులో కొన్ని చుక్కల యూకలిప్టస్ ఆయిల్ వేయాలి. తరువాత బాగా కలపాలి. దీన్ని దోమలు ఉన్న చోట స్ప్రే చేయాలి. దీంతో దోమలు పారిపోతాయి. సిట్రొనెల్లా ఆయిల్ కూడా ఇలాగే అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని కూడా నీటిలో కలిపి ఉపయోగించాలి. దోమలను తరిమి కొట్టడంలో వేప నూనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ లభిస్తాయి. ఇవన్నీ కూడా దోమలను తరిమికొట్టగలవు. లావెండర్ ఆయిల్, పెప్పర్ మింట్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్, క్లోవ్ ఆయిల్, సినామన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్.. ఇలా పలు రకాల ఆయిల్స్ లభిస్తాయి. వీటిలో ఏ ఆయిల్‌ను వాడినా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

**మొక్కలు..**

దోమలను తరిమికొట్టాలంటే మీ ఇంట్లో కొన్ని రకాల ఇండోర్ మొక్కలను పెంచుకోవాలి. సిట్రొనెల్లా గ్రాస్ అని పిలవబడే ఓ రకమైన గడ్డిని ఇంట్లో పెంచాలి. ఇది మస్కిటో రీపెల్లెంట్ గుణాలను కలిగి ఉంటుంది. దీని వాసన దోమలకు నచ్చదు. దోమలను తరిమి కొడుతుంది. ఈ మొక్క నిమ్మ వాసన వస్తుంది. అందుకనే దోమలు పారిపోతాయి. లావెండర్ అనే మొక్కను ఇంట్లో పెంచుతున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మొక్క నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. దోమలు దూరంగా పారిపోతాయి. తులసి మొక్క ఉన్న ఇంట్లోకి దోమలు రావని చెబుతారు. కనుక తులసి మొక్కను కూడా పెంచుకోవాలి. బంతి పూల మొక్కలను ఇంట్లో లేదా ఇంటి ఆవరణలో పెంచితే దోమల బెడద నుంచి రక్షణ లభిస్తుంది. బంతిపూలు వెదజల్లే వాసన దోమలకు నచ్చదు. దోమలు దూరంగా పారిపోతాయి.

**ఈ చిట్కాలు కూడా..**

పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పుదీనా ఆకుల నుంచి వచ్చే వాసన దోమలకు నచ్చదు. అవి దూరంగా పారిపోతాయి. లెమన్ బామ్ అనే మొక్కను పెంచుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. దీని నుంచి వచ్చే ఘాటైన నిమ్మ వాసన దోమలకు నచ్చదు. ఇది దోమలను పారిపోయేలా చేస్తుంది. అలాగే రోజ్‌మేరీ మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇవి కూడా దోమల నుంచి రక్షణను అందిస్తాయి. కాట్నిప్, యూకలిప్టస్, వెల్లుల్లి మొక్కలను పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

ఇవన్నీ దోమలు రాకుండా చేస్తాయి. అలాగే ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని కర్పూరం బిళ్లలను వేసి గదిలో పెట్టాలి. దాని నుంచి వచ్చే వాసనకు కూడా దోమలు పారిపోతాయి. పారిపోతాయి. ఇలా దోమలను తరిమి కొట్టవచ్చు.

అవని

# పిస్తా పప్పుతో.. ఆరోగ్య ప్రయోజనాలెన్నో



ప్రస్తుతం చాలా మందిలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ, అవగాహన పెరిగాయి. అందులో భాగంగానే ఆరోగ్యంగా ఉండేందుకు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. రోజూ వ్యాయామం చేయడంతోపాటు పౌష్టికాహారం తీసుకునేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారం విషయానికి వస్తే ఏది తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. లేదా కొందరికి అసలు అలాంటి ఆహారం తినేందుకు టైం లభించడం లేదు అని భావిస్తారు. కానీ రోజుకు కేవలం 5 నిమిషాల సమయం వెచ్చిస్తే చాలు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. అలాంటి ఆరోగ్యకరమైన ఆహారాల్లో పిస్తా పప్పు కూడా ఒకటి. దీన్ని నానబెట్టాల్సిన పనిలేదు. పెనంపై కాస్త వేయించి నిల్వ చేసి పెట్టుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు కాస్త పింక్ సాల్ట్ చల్లి తినవచ్చు. దీంతో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు లభించడమే కాదు, పోషకాలు కూడా అందుతాయి.

**రోజుకు ఎంత తినాలి..?**

పిస్తాపప్పును రోజు వారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. ఈ పప్పును రోజూ తినేందుకు పెద్దగా సమయం పట్టదు. పిస్తాపప్పును రోజుకు 30 గ్రాముల మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంటే సుమారుగా 20 నుంచి 25 పిస్తాపప్పులను తింటే చాలన్నమాట. ఇది గుప్పెడుకు సమానంగా ఉంటుంది. పిస్తాపప్పును తింటే అనేక పోషకాలు లభిస్తాయి. పిస్తాలో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పప్పులో విటమిన్ బి1, విటమిన్ ఇ కూడా అధికంగానే ఉంటాయి. పిస్తా పప్పులో పొటాషియం, ఫాస్ఫరస్, కాపర్, మాంగనీస్, మెగ్నిషియం, ఐరన్, జింక్ అధికంగా ఉంటాయి. కనుక ఇతర ఏ ఆహారాలను తినకపోయినా రోజూ ఈ పప్పును తింటే చాలు, అనేక పోషకాలను పొందవచ్చు.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికం..**

పిస్తా పప్పులో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అందువల్ల శాకాహారులకు ఇవి మంచి ఆహారంగా పనిచేస్తాయి. ఈ పప్పులో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పిస్తాలలో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇతర నట్స్‌లో ఉండవు. అలాగే విటమిన్ ఇ, పాలిఫినాల్స్, కెరోటినాయిడ్స్ కూడా అధికంగానే ఉంటాయి. అందువల్ల ఈ పప్పును రోజూ తింటే కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అవుతాయి. దీంతో కణాలకు జరిగే నష్టం తగ్గుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి.

**గుండె ఆరోగ్యానికి..**

పిస్తాపప్పును గుండె ఆరోగ్యానికి చక్కని ఆహారంగా నిపుణులు చెబుతున్నారు. ఈ పప్పును రోజూ తింటే శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. దీని వల్ల హార్ట్ బ్లాక్స్ ఏర్పడవు. గుండె పోటు రాకుండా రక్షిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. పిస్తా పప్పు గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. పప్పులను తినవచ్చు.

# ఘాటుగా ఉందని ముల్లంగిని పక్కన పెట్టేస్తున్నారా..?



మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల కూరగాయల్లో ముల్లంగి కూడా ఒకటి. ఇది మనకు రెండు రకాలుగా లభిస్తుంది. ఎరుపు, తెలుపు రంగుల్లో మనకు కనిపిస్తుంది. చాలా మంది తెలుపు రంగుకు చెందిన ముల్లంగిని ఉపయోగిస్తారు. అయితే ముల్లంగికి ఉండే ఘాటైన వాసన, రుచి కారణంగా చాలా మంది దీన్ని తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ దీంతో జ్యూస్ తయారు చేసి రోజూ ఒక కప్పు మోతాదులో తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముల్లంగిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇందులో సాల్యుబుల్, ఇన్‌సాల్యుబుల్ అని రెండు రకాల ఫైబర్స్ ఉంటాయి. ఇవి పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలు సైతం అదుపులో ఉంటాయి.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

ముల్లంగిలో ఉండే పాలిశాకరైడ్స్ కారణంగా ఇది ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. అంటే జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుందన్నమాట. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా జీర్ణశక్తి పెరుగుతుంది. మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థకు బలం కలుగుతుంది. ముల్లంగిలో అమైలేజ్ అనే సహజసిద్ధమైన ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారంలో ఉండే సంక్లిష్టమైన పిండిపదార్థాలను సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. ముల్లంగిలో ఉండే గ్లూకోసైనోలేట్స్ అనే సమ్మేళనాలు, ఐసోథయోసయనేట్స్ అనే సమ్మేళనాలు పైత్య రసాన్ని ఉత్పత్తి చేయడంలో దోహదం చేస్తాయి. దీంతో లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. దీని వల్ల కొవ్వు సులభంగా కరిగిపోతుంది. పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

ముల్లంగిలో యాంటీ ఆక్సిడెంట్లు సైతం అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించడంలో సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను నివారించవచ్చు. ఇది గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చేస్తుంది. ముల్లంగిలో అధికంగా ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. అందువల్ల తరచూ ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకుంటే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, ఫ్లూ, జ్వరం, ఇన్ ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీర జీవక్రియలు సైతం సక్రమంగా నిర్వహించబడతాయి.

**డయాబెటిస్ ఉన్నవారికి..**

ముల్లంగి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. పైగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ముల్లంగిని రోజూ తీసుకుంటే ఎంతగానో ఉపయోగం కలుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముల్లంగిలో ఉండే యాంథో సయనిన్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గుండె జబ్బులు రాకుండా రక్షిస్తాయి. ముల్లంగిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ముల్లంగి ఎంతగానో మేలు చేస్తుంది. ఇలా ముల్లంగిని ఆహారంలో ప్రయోజనాలను పొందవచ్చు.

నినాదం మార్కెట్

NINADAM
MARKET

# హౌసింగ్ రుణానికి ఇదే మంచి సమయం..



సొంత ఇల్లు కట్టుకోవాలని, కుటుంబ సభ్యులతో కలిసి హాయిగా దానిలో ఉండాలనేది మీ కలా, ఆ కోరికె తీరే సమయంలో కోసం ఎదురు చూస్తున్నారా.. అయితే మీ నిరీక్షణకు తెరదించేయండి. వెంటనే మీకు దగ్గరలోని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులకు వెళ్లి హౌసింగ్ లోన్ (ఇంటి రుణం) కోసం దరఖాస్తు చేసుకోండి. ఎందుకంటే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ నెల (జూన్) 50 బేసిస్ పాయింట్ల రెపోరేటు తగ్గించింది. దీంతో బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలకు వడ్డీలు గణనీయంగా తగ్గాయి. తక్కువ వడ్డీకే రుణాలను పొందే అవకాశం కలిగింది. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన అన్ని బ్యాంకులూ హౌసింగ్ రుణాలను మంజూరు చేస్తాయి. కానీ అవి వసూలు చేసే వడ్డీరేట్లలో స్వల్ప తేడాలు ఉంటాయి. ఇటీవల ఆర్బీఐ రెపోరేటును తగ్గించడంలో ఆ ప్రభావం బ్యాంకింగ్ రంగంపై పడింది. ఇప్పటికే రుణాలు తీసుకున్న వారికి వాయిదాల మొత్తం తగ్గింది. కొత్తగా రుణాలు తీసుకునే వారికి తక్కువ వడ్డీకే అందజేస్తున్నాయి. ప్రస్తుతం ప్రైవేటు రంగ బ్యాంకుల కన్నా ప్రభుత్వ బ్యాంకులు తక్కువ వడ్డీకే హౌసింగ్ లోన్లు మంజూరు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ బ్యాంకులు వసూలు చేస్తున్న వడ్డీరేట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

**ప్రభుత్వ రంగ బ్యాంకులు**

ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో హౌసింగ్ రుణంపై 8 నుంచి 9.20 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. బ్యాంకు ఆఫ్ బరోడాలో రూ.30 లక్షల నుంచి రూ.75 లక్షల రుణానికి 8 నుంచి 9.65 శాతం వరకూ, రూ.75 లక్షలు పైగా తీసుకుంటే 9.90 శాతం వడ్డీ విధిస్తున్నారు. యూనియన్ బ్యాంకులో రూ.30 లక్షల వరకూ 7.85 నుంచి 10.25 వరకూ. అలాగే రూ.75 లక్షల వరకూ తీసుకుంటే 7.85 నుంచి 10.40 శాతం వడ్డీ చెల్లించాలి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.30 లక్షలకు రూ.7.55 నుంచి 9.35 శాతం వరకూ, ఆపై మొత్తానికి రూ.7.50 నుంచి 9.25 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. బ్యాంకు ఆఫ్ ఇండియాలో రూ.75 లక్షల వరకూ 7.85 నుంచి 10.35 శాతం వరకూ, ఆపై తీసుకున్న రుణానికి రూ.7.85 నుంచి 10.60 శాతం వసూలు చేస్తున్నారు. అత్యల్పంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 7.35 శాతం, యూకో, ఇండియన్ బ్యాంకు రూ.7.40 శాతం వడ్డీరేటు విధిస్తున్నాయి. ప్రైవేటు రంగ బ్యాంకులు కోటక్ మహీంద్రా బ్యాంక్ లో రూ.8.65, ఐసీఐసీఐ బ్యాంకులో రూ.8.50 శాతం నుంచి వడ్డీరేట్లు ప్రారంభమవుతున్నాయి. యాక్సిస్ బ్యాంకులో రూ.75 లక్షల వరకూ రుణానికి రూ.8.75 నుంచి 12.80 శాతం, ఆపై మొత్తానికి 8.75 నుంచి 9.65 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. హచ్ ఎస్బీసీలో 8.25, సౌత్ ఇండియన్ బ్యాంకులో 8.30, కరూర్ వైశ్యాబ్యాంకులో 8.45 శాతం వడ్డీ విధిస్తారు. కర్ణాటక బ్యాంకులో 8.62 శాతం, ఫెడరల్ బ్యాంకులో 9.15 శాతం, టీఎంబీలో 8.50 శాతం నుంచి వడ్డీరేట్లు మొదలవుతున్నాయి. అత్యల్పంగా హెచ్‌ఎస్బీసీ 8.25 శాతం, ఐసీఐసీఐ, హెచ్ డీఎఫ్ సీ బ్యాంకులు 8.45 శాతం వడ్డీ వసూలు చేస్తున్నాయి.

# ఆధార్‌లో మార్పులు చేయాలా ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే..!

భారతదేశంలోని ప్రజలకు ఆధార్ అంటే పరిచయం అక్కర్లేని పేరు. ప్రస్తుత రోజుల్లో ప్రతి చిన్న అవసరానికి ఆధారే ఆధారం అవుతుంది. ప్రభుత్వాలు సంక్షేమ పథకాల అమలుకు ఆధార్‌నే ప్రామాణికంగా తీసుకుంటున్నాయి. ఇంతటి కీలక పాత్ర పోషించే ఆధార్ కార్డులో వివరాల మార్పు అనేది పెద్ద ప్రహసనంగా మారుతుంది. ఆధార్ కార్డుభారతదేశంలో గుర్తింపునకు కీలకమైన రుజువుగా పనిచేస్తుంది. వినియోగదారులు బ్యాంకు ఖాతాలను తెరవడం, పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకోవడం వంటి వివిధ పనులను నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. గుర్తింపు ధ్రువీకరణ, వివిధ సేవలను పొందేందుకు ఆధార్ కార్డుపై కచ్చితమైన సమాచారాన్ని నిర్వహించడం చాలా అవసరం. వినియోగదారులు తమ సమాచారం తాజాగా, కచ్చితమైనదిగా ఉండేలా చూసుకోవడానికి నవీకరణలు చేయడానికి పరిమితులు, ప్రక్రియల గురించి తెలుసుకోవాలి. అయితే ఆధార్ కార్డులోని వ్యక్తిగత వివరాల అప్‌డేట్స్‌కు సంబంధించి భారత విశిష్ఠ గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) నిర్దిష్ట నిబంధనలను పాటిస్తుంది. అవేంటో ఓసారి తెలుసుకుందాం.

**పేరు మార్పులపై పరిమితులు**

ఆధార్ వినియోగదారులు కార్డులో తమ పేరును రెండుసార్లు మార్చుకోవచ్చు. స్పెల్లింగ్ లోపాలను సరిదిద్దడం, పేర్ల క్రమాన్ని మార్చడం లేదా వివాహం కారణంగా పేర్లను అప్‌డేట్ వంటి చిన్న మార్పులకు అనుమతి ఉంటుంది. ఈ మార్పులకు రూ. 50 నామమాత్రపు రుసుము వర్తిస్తుంది. దీని వలన వినియోగదారులు ఒకే అభ్యర్థనలో రెండు ఫీల్డ్స్‌ను నవీకరించవచ్చు. అసాధారణ సందర్భాల్లో వినియోగదారులు మూడో సారి మార్చాలంటే మాత్రం ప్రాంతీయ యూఐడీఏఐ కార్యాలయానికి అప్పీల్ చేయవచ్చు.

**పుట్టిన తేదీ**

వినియోగదారులు తమ పుట్టిన తేదీ (డీఓబీ)ని ఒక్కసారి మాత్రమే నవీకరించగలరు. మరిన్ని మార్పులు అవసరమైతే వినియోగదారులు ఆధార్ కేంద్రంలో చెల్లుబాటు అయ్యే రుజువును సమర్పించి మినహాయింపు ప్రక్రియను అనుసరించాలి. అభ్యర్థన తిరస్కరిస్తే సహాయం కోసం 1947 నంబర్లో టెలిఫోన్ ద్వారా యూఐడీఏఐను సంప్రదించవచ్చు.

**ఫొటో ఎన్ని సార్లైనా**


ఆధార్ కార్డులో వినియోగదారులు తమ ఫోటోను, బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్‌ను ఎన్నిసార్లైనా చేసుకోవచ్చు. ఫొటో మార్పునకు ఎలాంటి పరిమితి లేదు. ఫోటోను అప్డేట్ చేయడానికి వ్యక్తులు సమీపంలోని ఆధార్ నమోదు కేంద్రాన్ని సందర్శించాలి. ఫోటోగ్రాఫ్‌లు, వేలిముద్రలతో సహా బయోమెట్రిక్ అప్‌డేట్స్‌ను ఆన్లైన్లో పూర్తి చేయలేరు.




# ఎలక్ట్రిక్ వాహనాలకే రైట్ రైట్..

## పెట్రోలు, డీజిల్ వెర్షన్లు ఇక మూలకే..!

**ఆధునిక కాలంలో ద్విచక్ర వాహనం ప్రతి ఒక్కరికీ కనీస తప్పనిసరిగా మారింది. తమ అవసరాల కోసం అందరూ వినియోగించాల్సిన అవసరం ఏర్పడింది. చదువు కొంటున్న మేజర్లయిన పిల్లలు, ఉద్యోగం చేసే పురుషులు, మహిళలతో పాటు వ్యాపారం చేసుకునే వారందరూ ద్విచక్ర వాహనాలను వాడుతున్నారు. ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతోంది. ఇటీవల కాలంలో సంప్రదాయ పెట్రోలు వాహనాలతో పోల్చితే ఈవీ కొనుగోలు చేసేవారు ఇటీవల విపరీతంగా పెరిగారు.**



సంప్రదాయ వాహనాలతో పోల్చితే వీటికి నిర్వహణ ఖర్చు బాగా తక్కువగా ఉండమే కారణం. సీఈఈడబ్ల్యూ అనే సంస్థ ఇటీవల చేసిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్మెంట్ అండ్ వాటర్ (సీఈఈడబ్ల్యూ) ఇటీవల ఒక అధ్యయనం చేసింది. సంప్రదాయ వాహనాల నిర్వహణ, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి అవుతున్న ఖర్చును లెక్కించింది. టూ వీలర్స్ తో పాటు త్రీ వీలర్స్ నిర్వహణ ఖర్చును కూడా ఆరా తీసింది. ఈ నేపథ్యంలో పెట్రోలు, డీజిల్ వాహనాలకన్నా ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణకు అయ్యే యాజమాన్య ఖర్చు (టీఓసీ) చాలా తక్కువగా ఉంటునట్టు వెల్లడైంది. సీఈఈడబ్ల్యూ నివేదిక ప్రకారం.. మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల ప్రజలకు చాలా ప్రయోజనం కలుగుతుంది. ద్విచక్ర వాహనాల విభాగంలో పెట్రోలు నడిచే వాహనాలకు కిలోమీటర్ కు రూ.2.46 ఖర్చవుతుండగా, ఎలక్ట్రిక్ వాహనానికి కేవలం రూ.1.48 మాత్రమే అవుతోంది. ఇక త్రీ వీలర్ల విషయానికి వస్తే పెట్రోలు వాహనాలకు రూ.3.21 ఖర్చవుతుంటే, ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రం రూ.1.28 ఖర్చు చేస్తే సరిపోతుంది. మన దేశంలో ఎక్కువమంది ప్రజలు పేద, మధ్యతరగతి వారే. వీరికి అతి తక్కువ నిర్వహణ వ్యయం కలిగిన వాహనాలతో ప్రయోజనం చేకూరుతుంది. దీంతో పెట్రోలు, డీజిల్ వాహనాలకంటే ఎలక్ట్రిక్ వాహనాలపైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. పైగా వీటి వల్ల పర్యావరణానికి మేలు కూడా జరుగుతుంది. తగ్గుతున్న బ్యాటరీ ఖర్చులు, రాష్ట్ర ప్రోత్సాహకాలు, ఇతర రాయితీలు కూడా ఈవీల వినియోగం పెరగడానికి మరో కారణమని చెప్పవచ్చు. ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో ద్విచక్ర, త్రిచక్ర వెర్షన్లు అమ్మకాల్లో దూసుకుపోతున్నప్పటికీ, ట్రక్కులు బస్సులు తదితర భారీ వాహనాలు వెనుకబడి ఉన్నాయి. ఎందుకంటే డీజిల్, సీఎన్ జీ, ఎల్ఎన్జీ తో నడిచే భారీ వాహనాలంటే ఎలక్ట్రిక్ భారీ వాహనాలు చ్చాలా ఖరీదైనవి. ఈ నేపథ్యంలో ఈ విభాగంలో కూడా తక్కువ ఖరీదుకు వాహనాలు రూపొందించేలా పరిశోధనలు జరగాల్సి ఉంది.

## రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ వైస్ ఎంపీపీ దంపతులు



**ఎలిగేడు,సుల్తానాబాద్, జూన్ 22 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని రే ణుక ఎల్లమ్మ తల్లి నీ ఆదివారం ఎలిగేడు మండల తాజా పూర్వ వైస్ ఎంపీపీ, హైకోర్టు న్యాయవాది బుర్ర వాణి వీరస్వామి గౌడ్ దంపతుల తో పాటు కుటుంబ సభ్యులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూ జలు చేశారు. ఈ సంద ర్భంగా ప్రజలు సుఖ సం తోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని సకా లం లో వర్షాలు కురిసి పాడిపంటలు పండాలని అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం....ఎలిగేడు పోలీస్ స్టేషన్ నూతనంగా ఏర్పడిన త ర్వాత మొదటి ఎస్సై సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి, మెమెం టో అందజేశారు.

## వాకర్స్ అసోసియేషన్ విహారయాత్ర



**మంథని జూన్ 22( నినాదం న్యూస్):** మంథని జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విహార యాత్ర ఆదివారం వైభవంగా జరుపుకున్నారు. స్థానిక గ్రౌండ్ నుంచి ప్రత్యేక వాహనంలో సభ్యులు విహారయాత్రకు తరలి వెళ్లారు. తొలుత కమాన్‌పూర్ ఆదివరహ స్వామి స్వామిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి సమీపంలోని ధర్మాబాద్ లోని పురాతన ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం దేవుని పల్లెలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఫారెస్ట్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. డిజె సౌండ్స్ తో ఆడి పాడి ఎంజాయ్ చేశారు. సామూహిక భోజనాలు చేశారు. ఆత్మీయ సమ్మేళన నిర్వహణపై అభిప్రాయాలు తెలియజేశారు. వాకర్స్ అసోసియేషన్ లో మరింత బలోపేతం చేసి భవిష్యత్తులో ఇలాంటి ఉత్తేజ నిచ్చే సామూహిక కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, చంద్రుపట్ల సుధాకర్ రెడ్డి, ఎక్కేటి అనంతరెడ్డి, కొమురోజు శ్రీనివాస్, వీకే రవి, పోతరాజు సమ్మయ్య, అంకరి ప్రకాష్,తగరం రాజు, రావుల తిరుమల్, వేల్పుల గట్టయ్య, గంధం అజిబాబు, నూకల శంకర్, జంజర్ల శంకర్, చిట్టిమెల్ల సంతోష్, విష్ణుభక్తుల రఘు, కమ్మగోని రవి, పొన్నం చంద్రయ్య, రాజిరెడ్డి హరీష్, బండి శ్రీనివాస్, నారాయణ, వాసు లు పాల్గొన్నారు.

## పశువుల వ్యాన్ పట్టివేత



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 22(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తుమ్మిడి హెట్టి గ్రామం నుంచి అక్రమంగా తరలిస్తున్న పశువుల వ్యాన్ ను కౌటాల ఎస్సై విజయ్ పట్టుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం పశు వులను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు హెట్టి గ్రామం వద్ద తనిఖీ లు చేపట్టినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో జగిత్యాల, భైంసాకు తరలించేందుకు 3 బొలెరో వాహనాల్లో 18 ఆవులు, 10దూడలు, 4 ఎడ్లు సిద్ధంగా ఉండగా పట్టుకున్నట్టు తెలిపారు. 3 బొలెరో వాహనాలు, 2 కార్లను సీజ్ చేసి పది మందిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. జగిత్యాలకు చెందిన షేక్ షాదుద్దీన్, ఆయుబ్ ఖాన్, హాలిద్పాషా, భైంసాకు చెందిన రఫియుల్లా ఖాన్, అబ్దుల్లా, ఫసిఉల్లా ఖాన్, వాంకిడికి చెందిన షేక్ షాదుద్దీన్, కౌటాల మండలం హేటి గ్రామానికి చెందిన జమీ ర్, అహమ్మద్ పై కేసు నమో చేసినట్లు ఎస్సై విజ య్ తెలిపారు. పశువుల అక్రమ రవాణా చేస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# తపాలా ఉద్యోగుల సంఘం గుర్తింపును పునరుద్ధరించాలి

- సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతి పత్రం అందజేత
- అఖిల భారత తపాలా ఉద్యోగుల కేంద్ర సంఘం



**జమ్మికుంట, జూన్ 22 ( నినాదం న్యూస్) :** ప్రజా స్వామ్య భారత దేశంలో అత్యున్నత న్యాయ స్థానాలు ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయక ఉద్యోగ సంఘాలను అణచి వేసే ధోరణి అత్యంత శోచ నీయమని తపాలా ఉద్యోగుల సంక్షేమం, చట్ట బద్ధ మైన హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తున్న అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్" సి " కి, ఎన్ ఎఫ్ పి ఈ కి వెంటనే గుర్తింపును పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఉకంటి మహేందర్, అద్దెట్ల శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతంగా నల్ల చట్టాల ను వ్యతిరేకిస్తూ వెంటనే ఉపసంహరణ కోసం దేశ వ్యాప్తంగా రైతులు చేపట్టిన రైతాంగా పోరాటానికి ఆర్థిక మద్దతును, సంఘీభావాన్ని ఇచ్చిందన్న కల్పిత, నిరాధార ఆరోపణలతో కూడిన ఫిర్యాదును స్వీకరించిన తపాలా శాఖ సీసీఎస్ -ఆర్ ఎస్ ఏ -1993 రూల్స్ ప్రకారం ఎన్ ఎఫ్ పి ఈ, దాని అనుబంధ సంఘం ఏ ఐ పి ఈ యు -గ్రూప్ " సి " కి పోస్టల్ డైరెక్టరేట్ 26-04-2023 న గుర్తింపును ఉపసంహరించింది. దీనివల్ల తపాలా ఉద్యోగ సంఘానికి అధికారులతో ఉన్న సంప్రదింపుల హక్కులకు విఘాతం కలిగింది. వీటితో పాటు చట్ట బద్ధ మైన, సంస్థా గత విధులల్లో పాల్గొనకూడదని డైరెక్టరేట్ ఆదేశాలలో అక్షేపింపబడినవి. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ ఉద్యోగ సంఘం దేశంలోని ప్రధాన హై కోర్ట్ లలో పోస్టల్ డైరెక్టరేట్ ఆదేశాలు ఉపసంహరించు చుకోవాలని తపాలా ఉద్యోగ సంఘం రిట్ పిటిషన్లను సమర్పించగా రాంచి -జార?ండ్ హై కోర్ట్ 12-4-2024 న అక్షేపింపబడిన డైరెక్టరేట్ ఆదేశాలపైన స్టే ఆర్డర్ విధించి మునుపు ఉన్న అన్ని హక్కులు ఉద్యోగ సంఘానికి తుది తీర్పు వెలువడే వరకు కొనసాగించాలని తీర్పు ఇవ్వడం జరిగినిది. అయినా ఉద్దేశపూర్వకంగా కోర్ట్ తీర్పును అమలు చేయక పోవడం శోచనీయమని,సుప్రీం కోర్ట్ సైతం 24.9.24 న తుది తీర్పు వెలువడేవరకు హై కోర్టులు ఇచ్చిన స్టే ఆర్డర్లు కొనసాగించాలని కేసును హై కోర్టుకు తిరిగి బదిలీ చేసే క్రమంలో ప్రకటించడం జరిగినదని, నిరాధార, కల్పిత లేదా ఒక వ్యక్తి చేసిన తప్పుకు పూర్తి సభ్యులు ఆధారపడిన సంఘాన్ని ప్రమాదంలో నెట్ట కూడదని అందుకే తుది తీర్పు వరకు రాంచి హై కోర్ట్ స్టే ఆర్డర్ కొనసాగించి అన్ని హక్కులు కల్పించి సభ్యత్వ రుసుము చెల్లించే సభ్యుల సంక్షేమం చూడాలని పేర్కొన్నది. 18 ఫిబ్రవరి 25 న రాంచి హై కోర్ట్ తన తుది తీర్పును వెలువడిస్తూ తపాలా ఉద్యోగ సంఘాలకు సంబందించిన 5సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే గుర్తింపు 18 జూలై2024 తో ముగిసిందని, 18జూలై2025 వరకు అన్ని సంఘాలకు ఒక సంవత్సరం గుర్తింపు గడువు పొడ గించినందున ఎన్ ఫ్ పి ఇ మరియు దాని అనుబంధ సంఘం ఏ ఐ పి ఈ యూ గ్రూప్ సి సంఘాలకు సభ్యత్వ ధ్రువీకరణ ప్రక్రియ ముగిసేంతవరకు అన్ని గుర్తింపు సంఘాల మాదిరి గానే మునుపటి అన్ని హక్కులు మూడు నెలల గడువు లోగ కల్పించాలని తీర్పునిచ్చిందని, మూడు నెలలు దాటినా ఉద్దేశ పూర్వకంగా ఈ ప్రభుత్వం తపాలా శాఖకు ఉద్యోగ సంఘానికి గుర్తింపును పునరుద్ధరణ చేస్తూ సంస్థాగత హక్కులు కల్పించాలనే ఆదేశాలు ఇవ్వడం లేదని తెలుపుతూ సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తిగారైన గౌరవ జస్టిస్ బి ఆర్ గవాయి గారికి తమ హక్కుల కోసం, సంక్షేమం కోసం సంఘం లో కొన సాగుతున్న 65%సభ్యులు ఆధార పడ్డ మెజారిటీ సంఘానికి అన్ని హక్కులు కల్పించేలా తక్షణమే జోక్యం చేసుకొని సంఘానికి గుర్తింపు పునరుద్ధరణ చేసేలా ప్రభుత్వానికి, పోస్టల్ డైరెక్టరేట్ కి ఆదేశాలు జారీ చేయాలనీ అఖిల భారత తపాలా ఉద్యోగుల గ్రూప్ "సి "కేంద్ర సంఘం కార్యదర్శి కామ్రేడ్ నరేష్ గుప్తా వినతి పత్రం సమర్పించినరాని , భారత దేశ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న మొదటి తపాలా ఉద్యోగుల సంఘం ఎన్ ఎఫ్ పి ఈ మాత్రమే అని, ఇది దేశాన్ని ప్రేమించే దేశ భక్తుల సంఘమని, సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న, తపాలా శాఖకు అనుక్షణం వెన్నముఖగా నిలుస్తు తపాలా శాఖ అభివృద్ధికి పాటుపడుతూ, 160 సంవత్సరాల నిర్వీరమా ప్రజాసేవకలిగిన తపాల శాఖ ప్రైవేటీకరణను పలుమార్లు అడ్డుకుంటూ నిరంతర ప్రజా శ్రేయస్సును కోరే నిస్వార్థ పూరిత సంఘమని, ఎంతో మంది త్యాగ ధనుల, నాయకుల ఆశయాల పునాదుల మీద నిర్మించ బడ్డ సంఘమని ,అలాంటి సంఘాన్ని అణచివేయాలనుకోవడం సరికాదని, వేంటేనే రాజ్యాంగానికి లోబడి న్యాయ స్థానాలు జారీ చేసిన ఆదేశాలను అమలు చేయాలనీ ,ఉద్యోగ సంఘానికి గుర్తింపును పునరుద్ధరణ చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ఏ ఐ పి ఈ యూ గ్రూప్ సి అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ యూ మహేందర్, కామ్రేడ్ ఏ శ్రవణ్ కుమార్ డిమాండ్ చేసారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు



**ఓదెల, జూన్ 22(నినాదం న్యూస్):** కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చినటు వంటి ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయకుండా, ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్త లపై నమోదు చేస్తున్న అక్రమ కేసులకు భయపడే దే లేదని పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష డిమాండ్ చేశారు.పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష,ఆపార్టీ నాయకు లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహ నం చేశారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లా డుతూ.. ఫార్ములా ఈ - రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావుకు ఏసీబీ నోటీసులు జారీచేసి విచారణకు పిలవడాన్ని నిర సిస్తూ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ నెల 16న ఓదెల మండల కేంద్రంలో ఆందోళనకు దిగి, ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చే సినందుకు,కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి మేరకు పెద్ద పల్లి జిల్లా పోత్కపల్లి పోలీసులు బీఆర్ఎస్ నా యకులపై అక్రమ కేసులు నమోదు చేయడం స రికాదని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులపైనే అనేక సెక్షన్ ల క్రింద అ క్రమంగా కేసులు నమోదు చేస్తున్నారే కానీ, రా ష్ట్రంలో ఎంతోమంది మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై మీ పాలన ఎందుకు దృష్టి సా రించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని, కాం గ్రెస్ పార్టీ నాయకులు ఇష్టానుసారంగా ప్రజలపై వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మం డిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవస్థను మహి ళల రక్షణ కోసం, ప్రజల క్షేమం కోసం వాడండి కా నీ.. మీ రాజకీయ కక్షలు తీర్చుకోవడం సరికాదని కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఎక్కడైతే సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేశారో, మళ్లీ అదే చోట ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశామని,మీ అక్రమ అరెస్టులకు,మీ భయభ్రాంతులకు భయ పడేది లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమ లు చేసేదాకా కాంగ్రెస్ పార్టీ నాయకులను అడు గడుగునా నిలదీస్తామని కాంగ్రెస్ ప్రభుత్వంపై పె ద్దపల్లి బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ఆ గ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎ స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో మోదీ ప్రభుత్వం కీలక పాత్ర






**మేడ్చల్ జూన్ 22 (నినాదం న్యూస్):-** 11 సంవత్సరాల మోదీ పాలన మరియు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యునిగా ఈటల రాజేందర్ ఎడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప సభలో బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని దీని దేశ ప్రజలు లబ్ధి పొందుతున్నారని దేశ ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సంక్షేమ పథకాలు మోడీ తీసుకురావాలని కోరుకుంటున్నాం అన్నారు. మోడీ ప్రభుత్వంలో దేశం సురక్షితంగా ఉందని దేశ ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. భారతదేశ అభివృద్ధిలో మోడీ ప్రభుత్వం కీలకపాత్రని అన్నారు. అలాగే మేడ్చల్ ఎంపీగా ఈటెల రాజేందర్ సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా.ఈటల రాజేందర్ పై నమ్మకంతో ఎంపీగా గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీర్చే నాయకుడిగా పేరుగాంచిన ఈటెల రాజేందర్ మేడ్చల్ జిల్లాకు మరి ఎన్నో సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు కిషన్ రావు, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ్ దాస్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి కార్యదర్శులు దోసడి రామచంద్ర రెడ్డి, బండి విష్ణు గౌడ్, జకట బాబు రాజు, విషు, అవినాష్ చారీ, రాఘవ రెడ్డి, మరిగల ప్రణయ్, కానుకంటి భరత్ వంజరి, సకరబోయిన వెంకటేష్, ధాత్రిక లక్ష్మణ్ వంజరి, సాదామణి నరేందర్, డీ.సాయి, బొజ్జ వంశీ రెడ్డి, హేమలత రెడ్డి, అనిత, దగ్గు రాజు, ఈశ్వర్ కురుమ, జకట బాలకృష్ణ, బొక్క సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతీసుకుంటే కలిగేనష్టాల పై అవగాహన



**చెన్నూర్ జూన్ 22 (నినాదం న్యూస్):** చెన్నూర్ మండలం ఎల్లక్కపేట గ్రామం లోని యువతకు పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ దేవేందర్ రావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ను డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చే కార్యాచణలో భాగంగా యువత కు డ్రగ్స్ నివారణ పై ఎప్పటికప్పుడు పలు సూచనలు, సలహాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.. మాదకద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు.యువత డ్రగ్స్ కి బానిసలుగా మారి తమ భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని సూచించారు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు...

## రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కోట రంగారెడ్డి




**సుల్తానాబాద్, జూన్ 22 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల గ్రా మానికి చెందిన రైస్ మిల్లు వ్యా పారి బి ఆర్ఎస్ సీనియర్ నేత కోట రంగారెడ్డి ఆదివారం ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన సమావేశంలో, సుల్తానాబాద్ రె డ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కోట రంగారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమసంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.తన నియా మకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కోట రంగారె డ్డి కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి నియామకం పట్ల పూసాల గ్రామానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో పూలుగు తిరుపతిరెడ్డి, పారు పల్లి సంపత్ రెడ్డి, కాసర్ల మధుసూదన్ రెడ్డి, తోపా టు కోట సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 22(నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ఆదివారం హాజీపూర్ మండల ర్యాలీ గ్రామంలో 60మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూ స్తున్న స్వంత ఇంటి కల సాకారం కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ని సమస్యలు ఉన్న వాటన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సిఎం సహాయనిధి పేదలకు వరం



**శామీర్ పేట జూన్ 22 (నినాదం న్యూస్):-** పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, పేద ప్రజలకు అండగా సి ఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఆదివారం అలియ్యాబాద్ మున్సిపాలిటీ తంటం సత్యనారాయణ కు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విడుదలైన 15,000 రూపాయల చెక్కును అందజేసిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రష్ యాదవ్. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇప్పటివరకు దాదాపు 700 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఖర్చు చేశారని, రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. పార్టీలకు అతీతంగా బాధ్యులు ఎవరు వచ్చినా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఖచ్చితంగా అందిస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ముద్దం సంజీవరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంటం రాము, ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగమల్లారెడ్డి, బాలేష్, జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు సమాజంలో నిజానిజాలు వెలికి తీయడానికి కృషి

**మేడిపల్లి, జూన్22 (నినాదం న్యూస్):-** జర్నలిస్టులు సమాజంలో నిజానిజాలు తెలు సుకోవడానికి ఎంతో కృషి చేస్తారని, సమాజంలో వారి పాత్ర ఎంతో కీలకమని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి కొనియాడారు.ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవగా మాజీ అధ్యక్షుడు కల్కూరి ఎల్లయ్య,మాజీ కోశాధికారి ననుబోతు రాము యాదవ్,నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వద్దేమాన్ సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్ లను శాలువాతో సన్మానించి అభినందించారు.

## దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు మోడీ



**మేడ్చల్ జూన్ 22 (నినాదం న్యూస్):-** 11 సంవత్సరాల మోదీ పాలన పండుగను, ఎంపీ ఈటెల రాజేందర్ సంవత్సరం పాలనలో జరిగిన అభివృద్ధిని తెలియజేయడానికి నిర్వహించిన వికసిత్ భారత సంకల్ప సభా కార్యక్రమంలో పాల్గొన సముద్రాల హంస కృష్ణ గౌడ్ మాజీ కౌన్సిలర్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంత్యోదయ స్ఫూర్తితో గడిచిన 11 ఏండ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రతి విధానం పెట్టిన ప్రతి పెట్టుబడి సాధించిన ప్రతి నవీకరణ వెనుక అంత్యోదయ స్ఫూర్తి ఉందని దేశమంతటినీ అనుసంధానించే మౌలిక వసతుల నిర్మాణం సమ్మిళిత అభివృద్ధి సాధన ఉపాధి కల్పనకు పరిశ్రమల ప్రోత్సాహం పౌరులకు సాధికారత కల్పించడానికి వీలుగా శాసనాలను సరళీకృతం చేయడం. గడిచిన 11 నెలలు నరేంద్ర మోడీ ప్రభుత్వం భారీ పెట్టుబడులను పెట్టిందని 59,000 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం చేపట్టింది 38,000 కిలోమీటర్లు రైల్వే రహదారుల నిర్మాణం చేపట్టడం అలాగే డిజిటల్ రంగంలో 60 కోట్ల యూపీ ఐ లావాదేవీలను కొనసాగించి సమ్మిళిత అభివృద్ధి కొరకు హార్కర్ జల్ పథకం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పీఎం కిసాన్ పథకం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. బ్యాంకు మెట్లు ఎప్పుడు ఎక్కలేని ప్రజలకు 53 కోట్ల మందికి జన్ దన్ ఖాతాలను తెరిపించిన ఘనత మోదీ ప్రభుత్వందని అన్నారు. అదే బాటలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఇటల రాజేందర్ కూడా సంవత్సర కాలం పాటు తన పాలను పూర్తిచేసుకుని పిలిస్తే పలికే నాయకుడిగా పేద ప్రజల పక్షాన హైడ్రా విషయంలో తోడుగా ఉండడం అనేక రైల్వే బ్రిడ్జి నిర్మాణాలకు వేగవంతం చేసే విధంగా రైల్వే స్టేషన్లను పునరుద్ధరణకు వేలకోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు పనులు కేటాయించినందుకు కృషి చేసిన నాయకుడు ఈటల రాజేందర్ అని అన్నారు. ఈ రకంగా బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో లేకపోయినా కేంద్ర ప్రభుత్వ పథకాలు పుష్కలంగా తెలంగాణ ప్రజలకు అందుతున్నటువంటి విషయాన్ని చర్చించడానికి బోయిన్ పల్లి లోని పీరియడ్ గార్డెన్ లో నిర్వహించిన విజయసంకల్ప సభలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సముద్రాల కృష్ణ గౌడ్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మాజీ హంస కృష్ణ , రజిత వెంకటేష్, రేఖ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా జర్నలిస్టులు



**మేడిపల్లి, జూన్22 (నినాదం న్యూస్):-** ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారదులుగా జర్నలిస్టులు నిలుస్తారని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలవగా మాజీ అధ్యక్షుడు కల్కూరి ఎల్లయ్య,మాజీ కోశాధికారి ననుబోతు రాము యాదవ్,నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వద్దేమాన్ సుందర్,కోశాధికారి మరాటి మల్లేష్ లను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో విలేకరుల పాత్ర కీలకమన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్ల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎస్ సాగర్ రెడ్డి, చింత రమేష్,గుండ్ల కుమారస్వామి,చిన్నం మధు, నాగిరెడ్డి,శేరి కరుణాకర్ రెడ్డి,మరాటి మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- **ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి**
- **పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు పొంగులేటి**



**ఖమ్మం, జూన్22(నినాదం న్యూస్):** అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రివర్యులు, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపనచేశారు.ఏదులాపురం మున్సిపల్ ప్రాంతం నాయుడుపేట జంక్షన్ వద్ద 4 కోట్ల రూపాయలతో ఖమ్మం - మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండ గ్రామంలో ఖమ్మం - సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ యోగానంద సాయి ఆశ్రమం చల్లపల్లి గార్డెన్ వరకు కోటీ 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గుదిమల్ల వాటర్ ట్యాంక్ నుండి బోడగుట్ట డొంక వరకు కోటి 21 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిమంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి సంవత్సరంన్నర కాలంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామని అన్నారు. అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, ఇఇ వి. యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై మోదీ చెప్పిందే బీజేపీ విధానం

- **కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి సర్కారే రక్షణ కవచం**
- **కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్**
- **కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్) :** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీజేపీపై విష ప్రచారం జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కాళేశ్వరం విషయంలో మా స్టాండ్ వెరీ క్లియర్. ప్రధానమంత్రి మోదీ చెప్పిన మాటలే బీజేపీ విధానం. 12 ఏళ్లు ప్రధానిగా నీతివంతమైన పాలన అందిస్తున్న మోదీగారే కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని చెప్పారు. అదే మా బీజేపీ స్టాండ్. ఆ ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్. ఇందులో మరోదానికి తావులేదు"అని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని, దీనిపై సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.2 లక్ష కోట్ల అంచనాలు పెంచిన కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందన్నారు. కాళేశ్వరంతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కాళేశ్వరంపై బీజేపీ స్టాండ్ మారిందని, బీఆర్ఎస్ తో కుమ్మక్కైందని కొంత మంది విష ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. ఆయనతోపాటు అమిత్ షా, జేపీ నడ్డా కూడా మాట్లాడారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరపాలన్నదే బీజేపీ విధానం. అంతేతప్ప ఊసరవెల్లి మాదిరిగా విధానాలు మార్చుకునే పార్టీ బీజేపీ కానే కాదు. 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతూ, నీతివంతమైన పాలన అందిస్తున్న మహానాయకుడు మోదీ ఏ ఆధారాల్లేకుండా కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని చెబుతారా? చెప్పరు కదా. మీరే ఆలోచించండి. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులే వందల కోట్లు సంపాదించారంటే, ఇగ కేసీఆర్ కుటుంబం ఏ స్థాయిలో అవినీతికి పాల్పడిందో అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గం. నేనడు గుతున్నా కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా ఇంకా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. గత ఎన్నికల్లో కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పారు కదా? కాంగ్రెస్సే ఇప్పుడు అధికారంలో ఉంది కదా? మరి సీబీఐ విచారణ ఎందుకు జరపడం లేదు? సమాధానం చెప్పాలి. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచారణపై మాకు నమ్మకం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా ప్రధాన డిమాండ్. అందుకే కాళేశ్వరం పేరుతో డిజైన్ ను మార్చి 38 వేల కోట్ల ప్రాజెక్టును 1 లక్షా 20 వేల కోట్లకు పెంచి ఏటీఎంలా వాడుకున్నరు.నేషనల్ సేఫ్టీ అథారిటీ డ్యాం ఎన్డీఎస్ఏ అంటే ఏమనుకుంటున్నరు. కేసీఆర్ లెక్క తాగి ఏది పడితే అది రాసే సంస్థ కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం... పార్లమెంట్ ఆమోదించి ఏర్పాటు చేసిన అథారిటీ ఇది. ఎన్డీఎస్ స్వతంత్ర్యపైనే బురద చల్లుతారా,కేబినెట్ ఆమోదం, సబ్ కమిటీ సిఫారుసులతో కాళేశ్వరం కట్టారని బీఆర్ఎస్ చెబుతుంటే... ఆ ఆధారాలు ఎందుకు బయటపెట్డడం లేదు?. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారు కదా వాస్తవాలు ఆధారాలతోసహా ప్రజల ముందుంచాలని కోరుతున్నా.న్నారు. కరీంనగర్ లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే. ముఖ్యంగా జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలకు సంబంధించిన ఫైలు విషయంపై కలెక్టర్ తో మాట్లాడిన. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కమార్ రెడ్డితోనూ మాట్లాడి తప్పకుండా స్థలాలిచ్చేలా క్రుషి చేస్తా. అట్లాగే మిగిలిన అర్హులైన జర్నలిస్టులందరికీ కూడా స్థలాలు ఇప్పించేందుకు యత్నిస్తా. బీజేపీ అధికారంలోకి వస్తే తప్పకుండా స్థలాలిచ్చే బాధ్యత తీసుకుంటాన్నారు.



# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- **జూలై నాటికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి**
- **ఆయిల్ పామ్ పంట విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు**
- **వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కరీంనగర్, జూన్22 (నినాదం న్యూస్) :** ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలనీ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్ తదితర శాఖల పని తీరు పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ పబ్లిక్ రిలేషన్స్ హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు పమేలా సత్పతి, కోయ శ్రీ హర్ష, సందీప్ కుమార్ ఝ, సత్య ప్రసాద్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెందర్ రెడ్డి, ఎమ్మెల్యే లు కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డాక్టర్ సంజయ్ కుమార్, కవ్వంపల్లి సత్య నారాయణ, గంగుల కమలాకర్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల ను ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వారీగా సంబంధిత జిల్లా కలెక్టర్ లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంగా గత పాలకుల హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామని అన్నారు. హార్టికల్చర్ అధికారులతో పాటు వ్యవసాయ శాఖలోని ఏ.ఈ.ఓ, ఏ.ఓ లు కూడా లక్ష్యాలు నిర్దేశించుకోని పని చేయాలని మంత్రి ఆదేశించారు.నగరం పరిసర ప్రాంతాల్లో కూరగాయల సాగు పెద్ద ఎత్తున చేయాలని మంత్రి తెలిపారు. విద్యా శాఖ పట్ల జిల్లా కలెక్టర్ లు శ్రద్ధ వహించాలని, ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య అందాలని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు పెంచాలని, మన ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మార్పులను ప్రజలకు వివరించాలని మంత్రి ఆదేశించారు. పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పూర్తిస్థాయిలో కాకపోయినా తమకు ఉన్న పొలంలో కొంతమేర వరి నుంచి ఆయిల్ పామ్ వంటి పంటలకు విస్తరించాలని అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, భారత దేశం అవసరాల కోసం పెద్ద ఎత్తున ఎడిబుల్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నామని, దీనిని తగ్గించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ ప్రోత్సహించడం చాలా మంచి పరిణామమని అన్నారు. కరీంనగర్లో గతంలో సీఎం స్పెషల్ ఫండ్ క్రింద 350 కోట్ల నిధులతో 120 రోడ్ల నిర్మాణ పనులు ఉమ్మడి కరీంనగర్ ఇంచార్జి మంత్రి వర్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ రోడ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నాణ్యతతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలలలో అందేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# ఎన్టీఆర్ చేతిలోకి భారీ సినిమా..

**- ఇక ఇండస్ట్రీ షేక్ కావాల్సిందే**



జూనియర్ ఎన్టీఆర్ ఈ పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో మార్మోగుతోంది. అన్నగారు సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని అందిపుచ్చుకొని.. టాలీవుడ్ ఇండస్ట్రీలో అగ్రశ్రేణి హీరోగా జూనియర్ ఎన్టీఆర్ కొనసాగుతున్నారు. దాదాపు 15 సంవత్సరాలకు పైగా... ఇండస్ట్రీలో స్టార్ హీరోగా కొనసాగుతున్నారు జూనియర్ ఎన్టీఆర్. తన కెరీర్ లో.. యమదొంగ, స్టూడెంట్ నెంబర్ వన్, లాంటి పెద్ద సినిమాలు చేసి సక్సెస్ అయ్యారు. ముఖ్యంగా రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన సినిమాతో ఆయన క్రేజ్ ప్రపంచ స్థాయికి పెరిగింది. అయితే.. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ వార్ 2 సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ప్రత్యేక పాత్రలో కనిపించబోతున్నారు. అలాగే ఇటు తెలుగులో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ సినిమా చేస్తున్నారు జూనియర్ ఎన్టీఆర్. అదే సమయంలో కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన దేవర 2 సినిమా కూడా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులు మొత్తం పూర్తయిన తర్వాత జైలర్ ఫేమ్ నెల్సన్ తో సినిమా చేసేందుకు జూనియర్ ఎన్టీఆర్ సిద్ధమవుతున్నారట. ఈ మేరకు చర్చలు కూడా జరుగుతున్నట్లు చెబుతున్నారు. గతంలో బీస్ట్, జైలర్ లాంటి భారీ బడ్జెట్ సినిమాలను నెల్సన్ తీసి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కోసం కూడా జైలర్ తరహాలోనే కొత్త కథను సిద్ధం చేస్తున్నారట నెల్సన్. ఈ మేరకు ఇప్పటికే చర్చలు జరిగాయని.. త్వరలో అధికారిక ప్రకటన రానుందని చెబుతున్నారు.

# బంపర్ ఆఫర్ అందుకున్న స్టార్ కిడ్..


ముదస్సర్ అజీజ్ దర్శకత్వంలో వచ్చిన బాలీవుడ్ మూవీ 'పతీ పత్నీ ఔర్ వో' ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. కార్తీక్ ఆర్యన్, భూమి పడ్నేకర్, అనన్య పాండే ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీని టి-సిరీస్ బ్యానర్‌పై భూషన్ కుమార్, రేణు రవి చోప్రా, కృష్ణన్ కుమార్ నిర్మించారు. ఫుల్ ఫన్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కిన ఈ చిత్రం 2019లో విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ సక్సెస్ అందుకుంది. ఇప్పుడు దీనికి సీక్వెల్ తెరకెక్కించే పనిలో ఉన్నారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా ఈ మూవీ సీక్వెల్‌కు సంబంధించిన లేటెస్ట్ అప్డేట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తిన 'పతి పత్నీ ఔర్ వో' సీక్వెల్‌లో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ సారా అలీఖాన్‌ను ఫిక్స్ చేశారట మేకర్స్. ఆయుష్మాన్ సారా ప్రధాన పాత్రల్లో ఈ సీక్వెల్ తెకెక్కుతుందని తెలుస్తుండగా.. ధర్మా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు టాక్. అయితే.. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. కాగా.. సారా త్వరలో 'మెట్రో ఇన్ దినో'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఇంకా ఈ సినిమా విడుదల కాకముందే.. హిట్ సీక్వెల్‌లో సారా నటించబోతున్నట్లు వార్తలు వైరల్ అవుతుండగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# 'కుబేర' టికెట్ రేట్లు పెంపు..

## నిర్మాత షాకింగ్ కామెంట్స్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, టాలీవుడ్ కింగ్ నాగార్జున, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా నటిస్తున్న తాజా చిత్రం 'కుబేర'. ఈ మూవీని అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి శ్రీవేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్ పై సునీల్ నారంగ్, పుస్కుర రామ్ మోహన్ రావు భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. కుబేర చిత్రం ఈ నెల(జూన్) 20వ తేదీన గ్రాండ్‌గా విడుదలై బ్లాక్ బస్టర్ టాక్‌తో దూసుకుపోతుంది. ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు భారీ కలెక్షన్లు సాధిస్తూ బాక్సాఫీస్ వద్ద రాణిస్తుంది. అయితే, ఇటీవల కుబేర సినిమా టికెట్ల రేట్లను పెంచుతూ ఏపీలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మల్టిప్లెక్స్, సింగిల్ స్క్రీన్స్‌లో రూ.75 వరకు పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పది రోజుల పాటు టికెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తాజాగా ఏపీలో కుబేర సినిమా టికెట్ల ధరలపై నిర్మాత సునీల్ నారంగ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుబేర మూవీ సమయంలో పని విషయంలో కాస్త ఒత్తిడికి గురయ్యానని తెలిపారు. సెన్సార్ విషయంలో టెన్షన్ పడ్డాను. దీనికి మించి వేరే టెన్షన్ ఏమీ లేదు అని చెప్పారు. తాను సాధారణంగా టెన్షన్ ఇచ్చే టైపు కానీ ఈసారి తీసుకోవాల్సి వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఈ సమయంలో నాగార్జున సాయం చేశారని సునీల్ నారంగ్ చెప్పుకొచ్చారు. ఏపీలో కుబేర సినిమాకు టికెట్‌పై రూ.75 పెంచలేదని నిర్మాత సునీల్ నారంగ్ పేర్కొన్నారు. కొన్ని చోట్ల టికెట్ రేట్లు మరీ తక్కువగా ఉన్నాయి. అందుకే రూ.25, రూ.50 మేర పెంచామని తెలిపారు. రూ.75 వరకు పెంచుకోవచ్చని ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకున్నాం.. కానీ అంత మొత్తంలో పెంచలేదు.




# ఆ నటుడితో ప్రేమలో పడిన మమిత బైజు..



మలయాళ బ్యూటీ మమిత బైజు 'ప్రేమలు' చిత్రంతో ఫుల్ ఫేమ్ తెచ్చుకుంది. ఈ సినిమాతో అమ్మడు రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. తన నటన, అందానికి ఫుల్ మార్కులు పడ్డాయి. దీంతో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో మమితకు వరుస అవకాశాలు అందుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉంది. ప్రస్తుతం ఈ భామ ప్రేమలు- జన నాయగన్ డ్యూడ్, ఇరందు వనం వంటి చిత్రాల్లో నటిస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఇవన్నీ భారీ ప్రాజెక్ట్స్ అయినప్పటికీ అమ్మడు డేట్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇదిలా ఉంటే.. నేడు మమిత పుట్టిన రోజు కావడంతో మరో సినిమాలో నటిస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదలైంది. సంగీత్ ప్రతాప్ కీలక పాత్రలో నటిస్తున్న చిత్రంలో మమిత హీరోయిన్‌గా అవకాశం అందుకుంది. ప్రొడక్షన్ -20 పేరుతో రాబోతున్న ఈ మూవీకి గోవింద్ వసంత్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని దినోయ్ పాలోస్ తెరకెక్కిస్తుండగా.. దీనిని ఆషిక్ ఉస్మాన్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేయగా.. ఇందులో నవ్వుతూ కనిపించి కుర్రాళ్ల గుండెలను కొల్లగొడుతోంది. ఇక ఈ పోస్ట్‌కు సంగీత్ "ప్రేమ ఎప్పుడూ మెనూలో లేదు.. అనుకోకుండా ఒకరినొకరు ఆర్డర్ చేసుకునే వరకు వచ్చింది" అనే క్యాప్షన్‌ను జత చేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ ప్రేక్షకుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇక ఇదే పోస్ట్‌ను మమిత కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. అయితే ఇది ఒక హోటల్ కాన్సెప్ట్‌తో రాబోతున్నట్లు చెప్పకనే చెప్పారు. కాగా, మమిత బైజు, సంగీత్ ప్రేమలో ఉన్నట్లు గత కొద్ది కాలంగా పలు పుకార్లు షికారు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు ఆమె పక్కనే హీరోగా చేసే చాన్స్ కొట్టేశాడు. దీంతో ఈ పోస్టర్‌న్ చూసిన నెటిజన్లు వీరిద్దరు నిజంగా ప్రేమించుకున్నారని చర్చించుకుంటున్నారు. అందుకే ఈ పోస్ట్‌కు స్కిల్స్ వాడి ఇండైరెక్ట్‌గా తన ప్రేమను ఇలా వ్యక్త పరిచాడని కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741